Postail Licence No. L/KNL/3-19(D). 2016 - 2018

# ఉత్తేజిత దినపత్రిక

ఎడిటర్ : చంద్ర శేఖర్ యం

Published from Kurnool ---- Circulated by Andhrapradesh, Telangana & New Delhi

సంపుటి :03 | సంచిక : 273 | పేజీలు 8 | వెల : 5 | మార్చి 07 శుక్రవారం 2025




## 10 నుంచి 'బీసీ' స్వయం ఉపాధి యూనిట్లకు దరఖాస్తుల స్వీకరణ

**రాష్ట్ర బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవిత**



అమరావతి: ఎమ్మెల్సీ ఎన్నికల కోడ్ ముగిసినందున రాష్ట్రంలో అమలవుతున్న బీసీ సంక్షేమ పథకాల యూనిట్ల ఏర్పాటుకు లబ్దిదారులు దరఖాస్తు చేసుకోవాలని రాష్ట్ర బీసీ, ఈడబ్ల్యూఎస్ సంక్షేమ, చేనేత ,జౌళి శాఖ మంత్రి సవిత తెలిపారు. ఈ నెల పదో తేదీ నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నట్లు వెల్లడించారు. ఈ మేరకు గురువారం ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. ఉమ్మడి గుంటూరు-కృష్ణా, ఉభయ గోదావరి పట్టభద్రులు, ఉత్తరాంధ్ర ఉపాధ్యాయ ఎమ్మెల్సీ ఎన్నికల నేపథ్యంలో గత నెల మూడో తేదీ నుంచి ఎన్నికల కోడ్ అమల్లోకి వచ్చిన విషయం తెలిసిందేనన్నారు. ఎమ్మెల్సీ ఎన్నికలు ముగియడం, ఫలితాలు కూడా వెలువడడంతో ఎన్నికల కోడ్ ముగిసినట్లు రాష్ట్ర ఎన్నికల సంఘం వెల్లడించినట్లు మంత్రి సవిత తెలిపారు. ఎన్నికల కోడ్ ఫలితంగా ఉత్తరాంధ్ర, ఉభయ గోదావరి, ఉమ్మడి గుంటూరు, కృష్ణా జిల్లాలోనూ బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో స్వయం ఉపాధి యూనిట్ల ఏర్పాట్లకు దరఖాస్తుల స్వీకరణ నిలిపేశామన్నారు. తాజాగా ఎన్నికల కోడ్ ముగియడంతో గుంటూరు, పల్నాడు, బాపట్ల, కృష్ణా, ఎన్టీఆర్, కృష్ణా, శ్రీకాకుళం, పార్వతీపురం మన్యం, విజయనగరం, విశాఖ, అనకాపల్లి జిల్లాలకు చెందిన లబ్దిదారులంతా ఈ నెల పదో తేదీ నుంచి ఓబీఎంఎంఎస్ పోర్టల్ ద్వారా రుణాల మంజూరుకు దరఖాస్తులు చేసుకోవాలన్నారు. దరఖాస్తులను పరిశీలించి, త్వరితగతిన యూనిట్ల ఏర్పాటుకు చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి సవిత ఆ ప్రకటనలో కోరారు.

# సమయాన్ని సద్వినియోగం చేసుకోవడమే కీలకం

**చేయగలిగే పనులపైనే దృష్టి పెట్టాలి**

**అప్పుడే రాష్ట్రం మరింత వృద్ధిలోకి..**

**సీఎం చంద్రబాబుకు మాజీ ఉప రాష్ట్రపతి వెంకయ్యనాయుడి సూచన**

**ఏపీ భవిష్యత్ మార్చాలన్నదే నా కల**

**అందుకే భారీ లక్ష్యాలన్న చంద్రబాబు**

**మాజీ మంత్రి దగ్గుబాటి రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకావిష్కరణ**




**'చంద్రబాబునాయుడు పరిపాలనాదక్షుడు అనడంలో సందేహం లేదు. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆలోచనలు కూడా మంచివి. ఐతే అవి చాలా ఎక్కువగా ఉంటాయి. అదే సమస్య. మనం ఉన్న సమయాన్ని, మనకిచ్చిన అవకాశాన్ని గుర్తు పెట్టుకుని.. ఆ పరిధిలో చేయదగిన వాటిపై ఎక్కువగా దృష్టిపెడితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నా' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచించారు.**

**విశాఖపట్నం:** 'చంద్రబాబునాయుడు పరిపాలనాదక్షుడు అనడంలో సందేహం లేదు. ఆయన అభివృద్ధి కాముకుడు. ఆలోచనలు కూడా మంచివి. ఐతే అవి చాలా ఎక్కువగా ఉంటాయి. అదే సమస్య. మనం ఉన్న సమయాన్ని, మనకిచ్చిన అవకాశాన్ని గుర్తు పెట్టుకుని.. ఆ పరిధిలో చేయదగిన వాటిపై ఎక్కువగా దృష్టిపెడితే రాష్ట్రం మరింతగా అభివృద్ధి చెందుతుందని భావిస్తున్నా' అని మాజీ ఉపరాష్ట్రపతి వెంకయ్య నాయుడు ముఖ్యమంత్రి చంద్రబాబుకు సూచించారు. రాష్ట్రాన్ని బాగుచేసుకోవాల్సిన అవసరం ఎంతో ఉందని.. పార్టీలకు అతీతంగా అందరూ ప్రభుత్వానికి సహకరించాలని కోరారు. 'సభలో వ్యాఖ్యాత మన రాష్ట్రానికి వస్తున్న పెట్టుబడులన్నీ చెబుతున్నారు. ఆ లెక్కలు చెప్పకండి. పక్కనే నిర్మలా సీతారామన్ వింటారు. వీళ్లకు అన్నీ బాగున్నాయి.. ఇంక మన నిధులతో పని లేదనుకుంటారు' అని చమత్కరించారు. కేంద్ర సాయం తీసుకుని మన తక్షణ అవసరాలకు ప్రాధాన్యమిచ్చి, రాష్ట్రాన్ని ప్రగతిపథంలో తీసుకెళ్లాలని కోరారు. మాజీ మంత్రి దగ్గుబాటి వెంకటేశ్వరరావు రచించిన 'ప్రపంచ చరిత్ర' పుస్తకం తెలుగు ప్రతిని ముఖ్యమంత్రి చంద్రబాబుతో కలిసి వెంకయ్యనాయుడు ఆవిష్కరించారు. ఆంగ్లప్రతిని కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఆవిష్కరించారు. గురువారం విశాఖలోని గీతం వర్సిటీలో జరిగిన ఈ కార్యక్రమంలో వెంకయ్య నాయుడు మాట్లాడుతూ 'చంద్రబాబు మాతృభాషలో విద్యాబోధన జరగాలని సూచించడం చాలా సంతోషం. పదో తరగతి వరకు మాతృభాషలోనే బోధన సాగాలి. ప్రభుత్వ ఉత్తరప్రత్యుత్తరాలన్నీ తప్పనిసరిగా తెలుగులోనే ఉండాలి. ఇది అమలయ్యేలా చంద్రబాబు చొరవ తీసుకుంటారని భావిస్తున్నా' అని పేర్కొన్నారు. తమ అనుభవాల్ని తర్వాత తరానికి అందించాలన్న స్ఫూర్తిని అందిపుచ్చుకుని దగ్గుబాటి ఈ పుస్తకం రాయడం, ప్రపంచచరిత్ర పరిణామక్రమాన్ని సరళమైన భాషలో సామాన్యులకు అర్థమయ్యేలా తీసుకురావడం అభినందనీయమని కొనియాడారు. వేదికపై ముఖ్యమంత్రి చంద్రబాబు, దగ్గుబాటి వెంకటేశ్వంరావుల ఆత్మీయ ఆలింగనం సోషల్ మీడియా పరిణామాలు ఇప్పుడు అనుభవిస్తున్నారు'సోషల్ మీడియాను అదుపులో పెట్టకపోతే వచ్చే పరిణామాలేంటో ఆంధ్రప్రదేశ్‌లో చూశారు. ఏపీలో సోషల్ మీడియాను ఎలా వాడుకున్నారు? ఏం చేశారో చూశారు. దాని పరిణామాలు ఇప్పుడు కొంత మంది అనుభవిస్తున్నారు



## గోదాముల వద్ద సిసి కెమెరాల ఏర్పాటు

**రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ప్రత్యేక దర్యాప్తు ఆరా**

**ఎపి పౌరసరఫరా శాఖ నాదెండ్ల మనోహర్**

అమరావతి,: స్టాక్ పాయింట్లుగా ఉన్న బఫర్ గోదాముల్లో ఎఐ సిసి కెమెరాల ఏర్పాటు చేశామని ఎపి పౌరసరఫరా శాఖ నాదెండ్ల మనోహర్ తెలిపారు. రేషన్ బియ్యం స్మగ్లింగ్ పై ప్రత్యేక దర్యాప్తు బృందం పని చేస్తోందని అన్నారు. నాదెండ్ల మీడియాతో మాట్లాడుతూ.. 18 లక్షల మెట్రిక్ టన్నులు నిల్వ చేసేలా గోదాములు ఉన్నాయని, ప్రైవేటు గోదాముల్లో జరుగుతున్న అవకతవకలు బయటపడ్డాయని చెప్పారు. మచిలీ పట్నంలోని జెఎస్ గోదాముల్లో స్టాక్ తగ్గిందని గుర్తించి, రూ. 1. 70 కోట్లు జరిమానా కూడా వేశామని తెలియజేశారు. మరో రూ. 1.67 కోట్లు జరిమానా కట్టాలని నోటీసులు కూడా జారీ చేశామన్నారు. బేతంచర్లలోని గోదాములో 637 మెట్రిక్ టన్నుల సరకు తగ్గినట్టు గుర్తించామని వివరించారు. వీరందరిపైనా క్రిమినల్ కేసులతో పాటు బ్లాక్ లిస్టులోనూ పెట్టామని, పిడిఎస్ గోదాములపై పౌరసరఫరా శాఖ చాలా సంస్కరణలు చేపట్టిందని పేర్కొన్నారు. ప్రతినెలా

గోదాములను తనిఖీ చేయాల్సిందిగా ఆదేశాలు ఇచ్చామన్నారు. గతంలో పెద్ద ఎత్తున పిడిఎస్ బియ్యం అక్రమాలు జరిగాయని, వీటన్నిటిపైనా ప్రక్షాళన చేసేందుకు ప్రయత్నం చేస్తున్నామని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు.

## కమిషన్ల కక్కుర్తితోనే ఎస్ఎల్‌బిసి ప్రమాదం

**ప్రమాదానికి ప్రభుత్వానిదే బాధ్యత: కెటిఆర్**




**హైదరాబాద్:**ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డితో పాటు ఇంకొంతమంది మంత్రులు కమిషన్ల కోసం కక్కుర్తి పడడంతోనే ఎస్.ఎల్.బి. సి టన్నెల్ ప్రమాదం జరిగిందని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కె.టి.రామారావు ఆరోపించారు. పనులు జరుగుతున్న ప్రాంతాన్ని రెడ్ జోన్‌గా ప్రకటించిన రెండు నివేదికలు ప్రభుత్వం దగ్గర ఉన్నప్పటికీ తమ సొంతలాభం కోసం టన్నెల్ పనులు కొనసాగించి ఎనిమిది మందిని బలిచేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. వేల కోట్ల ప్రజాధనం వృథా చేయడంతో పాటు ఎనిమిది కుటుంబాల్లో ఎడతెగని శోకానికి కారణమైన ప్రమాదానికి రాష్ట్ర కేబినెట్ బాధ్యత వహిచాలని ఒక ప్రకటనలో డిమాండ్ చేశారు. టన్నెల్ పనులు చేస్తున్న జైప్రకాష్ అసోసియేట్స్ లిమిటెడ్ 2020లో అంబర్గ్ టెక్ ఏజి అనే సంస్థతో టన్నెల్ ప్రాంతంలో ఓ సర్వే నిర్వహించారని చెప్పారు. టన్నెల్ సిస్మిక్ ప్రెడిక్షన్ (టిఎస్‌పి) సర్వే చేసి మొన్నటి ప్రమాదాన్ని 2022లోనే అంబర్గ్ టెక్ ఏజి ఊహించి హెచ్చరించిందని అన్నారు. టన్నెల్‌లోని 13.88 కి.మీ నుండి 13.91 కి.మీ మధ్య ఫాల్ట్ జోన్ ఉందని స్పష్టంగా చెప్పారని, ఆ ప్రాంతంలోని రాళ్లు ధృడంగా లేకపోవడంతో పాటు నీటి లీకేజీలు భారీగా ఉన్న సంగతిని హైలెట్ చేశారని తెలిపారు. ఆ రిపోర్ట్‌లో ఉన్నట్టుగానే మొన్నటి ప్రమాదం ఫాల్ట్ జోన్‌లోనే జరిగిందని అన్నారు. 2022లోనే జియాలాజికల్ సర్వే ఆఫ్ ఇండియా మాజీ డైరెక్టర్ జనరల్ మండపల్లి రాజుతో పాటు జైప్రకాష్ అసోసియేట్స్ భూగర్భ శాస్త్రవేత్త రితురాజ్ దేశ్ముఖ్‌లు చేసిన మరో సర్వే రిపోర్ట్ కూడా ప్రభుత్వం దగ్గర ఉందని పేర్కొన్నారు. ఆ నివేదిక ప్రకారం టన్నెల్ ఉపరితలాన్ని సరిగా అంచనా వేయకుండానే నిర్మాణాన్ని మొదలుపెట్టారని చెప్పారు.

## హకీంపేట, లగచర్లలో భూసేకరణకు బ్రేక్

**వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది.**

**నిలిపివేయాలంటూ హైకోర్టు మధ్యంతర ఉత్తర్వులుతదుపరి విచారణ ఏప్రిల్ 7కు వాయిదా**



హైదరాబాద్: వికారాబాద్ జిల్లాలో మల్టీపర్పస్ ఇండస్ట్రియల్ పార్కు ఏర్పాటుకు ప్రభుత్వం చేపట్టిన భూసేకరణ ప్రక్రియను నిలిపివేస్తూ హైకోర్టు గురువారం మధ్యంతర ఉత్తర్వులు జారీచేసింది. వికారాబాద్ జిల్లా దుద్యాల మండలం హకీంపేటలో 351.10 ఎకరాలు, లగచర్లలో 110.32 ఎకరాల భూసేకరణకు గతేడాది నవంబరులో జారీచేసిన భూసేకరణ నోటిఫికేషన్‌ల అమలును నిలిపివేస్తూ ఆదేశాలు జారీచేసింది. పూర్తివివరాలతో కౌంటర్లు దాఖలు చేయాలని రెవెన్యూశాఖ ముఖ్య కార్యదర్శి, జిల్లా కలెక్టర్, లగచర్ల డివిజన్ ఆర్డీవో, దుద్యాల తహసీల్దార్, టీఎస్‌ఐఐసీలకు నోటీసులు జారీచేస్తూ, తదుపరి విచారణను ఏప్రిల్ 7వ తేదీకి వాయిదా వేసింది. అప్పటివరకు భూసేకరణ ప్రక్రియలో ముందుకెళ్లరాదని స్పష్టం చేసింది. భూసేకరణ నోటిఫికేషన్లను సవాలు చేస్తూ కుమ్మరి శివకుమార్, పి.గోపాల్‌నాయక్, మరో 14 మంది హైకోర్టులో పిటిషన్లు దాఖలుచేశారు. దీనిపై జస్టిస్ జె.శ్రీనివాసరావు గురువారం విచారణ చేపట్టి ఈ ఆదేశాలు జారీచేశారు. అంతకుముందు పిటిషనర్ల తరఫున సీనియర్ న్యాయవాదులు బి.ఎస్.ప్రసాద్, వి.రఘునాథ్‌లు వాదనలు వినిపించారు. "భూసేకరణ ఎందుకు చేపడుతున్నారు? ఎంత భూమి అవసరం? అనే వివరాలేవీ నోటిఫికేషన్‌లో లేవు. సామాజిక ప్రభావ అధ్యయనం, ప్రజాభిప్రాయ సేకరణ, మార్కెట్ విలువ తదితరాలను నిర్ధారించకుండానే ప్రక్రియ చేపట్టారు. సహజ న్యాయసూత్రాలకు విరుద్ధంగా చేపట్టిన ఈ ప్రక్రియను నిలిపివేయాలి" అని కోరారు.

## ముఖ్యమంత్రికి ఓటర్లు కర్రు కాల్చి వాతపెట్టారు



హైదరాబాద్, బేగంపేట-న్యూస్‌టుడే: ఎమ్మెల్సీ ఎన్నికల్లో సీఎంకు ఓటర్లు కర్రు కాల్చి వాతపెట్టారని కేంద్ర మంత్రి, భాజపా రాష్ట్ర అధ్యక్షుడు కిషన్‌రెడ్డి ఎద్దేవా చేశారు. ఎమ్మెల్సీలుగా గెలుపొందిన మల్క కొమరయ్య, చిన్నమైల్ అంజిరెడ్డిలతోపాటు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలతో కలిసి గురువారం పార్టీ రాష్ట్ర కార్యాలయంలో విజయోత్సవ సంబరాల్లో కిషన్‌రెడ్డి పాల్గొన్నారు. ఆయనను పార్టీ నేతలు శాలువాలతో సన్మానించారు. ఈ సందర్భంగానూ, బేగంపేటలోని ఓ హోటల్‌లోనూ మీడియాతో కిషన్‌రెడ్డి మాట్లాడారు. ఇటీవల ఎన్నికల ప్రచారంలో ముఖ్యమంత్రి చేసిన విమర్శలపై స్పందిస్తూ.. సీఎం గాలి మాటలకు సమాధానం, సంజాయిషీ చెప్పుకోవాల్సిన అవసరం తనకు లేదని చెప్పారు. "నా గురించి రేవంత్‌రెడ్డి ఇష్టారాజ్యంగా మాట్లాడారు. దానికి ప్రజలే సరైన జవాబు ఇచ్చారు. వారి తీర్పు కాంగ్రెస్ పార్టీకి, పాలనకు చెంపపెట్టు లాంటిది. దేశ చరిత్రలో ఇంతవరకు శాసనమండలి ఎన్నికల్లో ముఖ్యమంత్రులు ఎవరూ ప్రచారం చేయలేదు. ఇందుకు భిన్నంగా రేవంత్‌రెడ్డి మూడు బహిరంగ సభల్లో పాల్గొన్నారు. మంత్రులు, ఎమ్మెల్యేలు, కార్పొరేషన్ ఛైర్మన్లు ముమ్మరంగా ప్రచారంలో పాల్గొన్నారు. అధికార పార్టీ రూ.కోట్లు ఖర్చు పెట్టినా విద్యావంతులు, మేధావులు, ఉపాధ్యాయులు భాజపాకు మద్దతు పలికారు. ప్రజలు మార్పు కోరుకుంటున్నారని ఎన్నికల్లో స్పష్టమైంది. వారి ఆకాంక్షల మేరకు భాజపా పనిచేస్తుంది. ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, రైతుల సమస్యలపై కాంగ్రెస్ ప్రభుత్వాన్ని అడుగడుగునా నిలదీస్తాం. భవిష్యత్తులో ఏ ఎన్నికలు జరిగినా భాజపా విజయం సాధిస్తుంది. కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 14 నెలలైనా హామీలు నెరవేర్చలేదు. రైతులకు ఎకరాకు రూ.15 వేలు, నిరుద్యోగులకు భృతి, ఆడబిడ్డలకు నెలకు రూ.2,500, దళితులకు రూ.12 లక్షలు, అమ్మాయిలకు స్కూటీలిస్తామన్న హామీలను ప్రభుత్వం వెంటనే అమలు చేయాలి. జీవో 317 కారణంగా ఇబ్బందులు పడుతున్న ఉద్యోగుల సమస్యలను తక్షణం పరిష్కరించాలి. సేవ్ తెలంగాణ.. సపోర్ట్ బీజేపీ నినాదంతో పోరాటాలు చేస్తాం

రాష్ట్రంలో ప్రధాని మోదీ నేతృత్వంలో డబుల్ ఇంజిన్ సర్కారు వస్తేనే ఉద్యమకారుల ఆకాంక్షలు నెరవేరుతాయి. అందుకే 'సేవ్ తెలంగాణ.. సపోర్ట్ బీజేపీ' నినాదంతో ముందుకెళ్తాం.

ఎమ్మెల్సీ ఎన్నికల్లో భాజపా అభ్యర్థులను ఆశీర్వదించి, అఖండ విజయాన్ని కట్టబెట్టిన ఉపాధ్యాయులు, ఉద్యోగులు, పట్టభద్రులు, మేధావులకు భాజపా తరఫున హృదయపూర్వక ధన్యవాదాలు. రానున్న రోజుల్లో రాష్ట్రంలో బలమైన శక్తిగా ప్రజల సమస్యలపై పోరాడతాం.

## అక్రమంగా షేర్లను బదిలీ చేసుకున్నారు

**బదిలీ షేర్లపై స్టే విధించండి**

**కంపెనీ లా ట్రిబ్యునల్‌లో జగన్ పిటిషన్**

**విచారణ ఏప్రిల్ 3కు వాయిదా**

2వ



# ఒకే కారణంతో 5 రోజుల్లో 50 శాతం పెరిగిన షేరు..



కొత్త సంవత్సరంలో దేశీయ స్టాక్ మార్కెట్లు ఒడుదొడుకులకు లోనవుతున్నాయి. సెన్సెక్స్, నిఫ్టీ ఇవాళ కూడా ప్రస్తుతం నష్టాల్లో ఉన్నాయి. ఇక అనిశ్చితి ఉన్నప్పటికీ కొన్ని పెన్నీ స్టాక్స్ మాత్రం అదరగొడుతున్నాయి. ఊహించని రీతిలో పెరుగుతున్నాయి. ఇప్పుడు అలాంటి ఒక స్టాక్ వరుసగా అప్పర్‌సర్క్యూట్ కొడుతుండటం విశేషం. దిగ్గజ టెక్స్‌టైల్ మానుఫ్యాక్చరర్ అలోక్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ షేరు వరుసగా పుంజుకుంటోంది. ఇన్వెస్టర్లకు అదిరిపోయే రిటర్న్స్ అందిస్తుంది. శుక్రవారం రోజు సెషన్‌లో కూడా ప్రస్తుతం 16 శాతం లాభంతో ట్రేడవుతో ంది. ఇంట్రాడేలో 20 శాతం పుంజుకొని రూ. 32.55 వద్ద జీవన కాల గరిష్టాన్ని కూడా నమోదు చేసింది. తర్వాత ప్రాఫిట్ బుకింగ్ నేపథ్యంలో కాస్త వెనక్కి తగ్గింది. ఈ కంపెనీ షేరు ఒకే ఒక్క కారణంతో దూసుకెళ్తోంది. దీంతో ఇన్వెస్టర్లు పండగ చేసుకుంటున్నారు. ఈ ఏడాది జనవరిలో 5 సెషన్లు ట్రేడింగ్ జరగ్గా.. ఏకంగా 50 శాతం వరకు పెరిగింది. ముకేశ్ అంబానీ నేతృత్వంలోని రిలయన్స్ ఇండస్ట్రీస్ లిమిటెడ్ ఈ కంపెనీలో ప్రిఫరెన్షియల్ షేర్ల సబ్‌స్క్రిప్షన్ పేరిట ఏకంగా రూ. 3300 కోట్ల పెట్టుబడులు పెట్టింది. దీంతో ఇన్వెస్టర్లలో ఆత్మవిశ్వాసం నెలకొంది. ఈ కారణంతో స్టాక్ ముందుకు దూసుకెళ్తూనే ఉంది. కొనుగోళ్లు ఊపందుకున్నాయి. ఈ స్టాక్ రిలయన్స్ పెట్టుబడి ప్రకటన వచ్చిన జనవరి 2న 20 శాతం అప్పర్‌సర్క్యూట్ కొట్టింది. జనవరి 3న 7 శాతం పెరిగింది. జనవరి 4న రెండు శాతం తగ్గింది. మళ్లీ ఇవాళ దాదాపు 20 శాతం పెరిగి తర్వాత తగ్గింది.

ట్రెండింగ్‌లో ఇదే..

రిలయన్స్ కంపెనీ పెట్టుబ డుల నేపథ్యంలో ఈ స్టాక్ ఈ నెలలో 5 రోజుల వ్యవధిలోనే 50 శాతం వరకు పెరిగింది. 3 రోజులు లాభాలు నమోదు చేసింది. 2023 డిసెంబర్ నెలలో 8.6 శాతం పెరిగింది. నవంబర్ నెలలో 13 శాతం పుంజుకుంది. గత ఏడాది కాలంలో చూస్తే ఈ షేరు 74 శాతం పెరగ్గా.. 52 వారాల కనిష్ట ధర రూ. 10.07 నుంచి 212 శాతం పెరిగింది. 2023, ఫిబ్రవరి 22న కనిష్ట విలువను తాకింది. అలోక్ ఇండస్ట్రీస్ కంపెనీ విషయానికి వస్తే.. ముంబయి ప్రధాన కేంద్రంగా టెక్స్‌టైల్ కార్యకలాపాలు నిర్వహిస్తోంది. కాటన్, పాలిస్టర్ సెగ్మెంట్లో బలమైన పోటీదారుగా ఉంది. స్పిన్నింగ్ నుంచి వేవింగ్ వరకు, ప్రాసెసింగ్, ఫినిష్డ్ ఫాబ్రిక్స్, బెడ్‌షీట్స్, టవల్స్, గార్మెంట్స్ తయారు చేస్తుంది. ఈ కంపెనీ మార్కెట్ విలువ రూ. 15.22 వేల కోట్లుగా ఉంది.

# లక్షను రూ. 5 లక్షలు చేసింది!

స్టాక్ మార్కెట్లలో ఐపీఓలు అద్భుతమైన రిటర్న్స్ ఇస్తాయని చెప్పొచ్చు. మినిమం గ్యారెంటీ రిటర్న్స్ ఇందులో వస్తాయి. గతేడాది ఆఖర్లో డిసెంబర్ సమయంలో చాలా ఐపీఓలు 100 శాతానిక పైగా లాభాలు అందించాయి. ఇప్పుడు కొత్త సంవత్సరంలో ఒక ఐపీఓ లిస్టింగ్‌రోజే 400 శాతానికిపైగా రిటర్న్స్ ఇవ్వడం విశేషం. దీని గురించి తెలుసుకుందాం. స్టాక్ మార్కెట్లలో మీరు పెట్టుబడులు పెడుతున్నారా? సరైన స్టాక్స్ ఎంచుకొని ఒక క్రమపద్ధతిలో పెట్టుబడులు పెడితే దీర్ఘకాలంలో మంచి రిటర్న్స్ ఆశించ వచ్చు. అదే సమయంలో చాలా మంది ఐపీఓలను (ఇనిషియల్ పబ్లిక్ ఆఫరింగ్) నమ్ముకొని పెట్టుబడులు పెడుతుంటారు. వీటిల్లో నిర్దిష్ట మొత్తం పెట్టుబడి పెడితే.. లాట్స్ వస్తాయి. షేరు ధర ముందే నిర్ణయించిన ప్రకారం ఉంటుంది. సబ్‌స్క్రిప్షన్‌ను బట్టి షేరు ధర లిస్టింగ్ రోజే భారీ లాభంతో లిస్టవుతుంటు ంది. 2023 చివర్లో చాలా వరకు ఐపీఓలు ఇన్వెస్టర్లకు డబుల్ రిటర్న్స్ ఇచ్చాయి. వీటిల్లో ఐఆర్‌ఈడీఏ, టాటా టెక్నాలజీస్ వంటి షేర్లను ఉదాహరణలుగా చెప్పొచ్చు.



ఇప్పుడు అలాంటి ఒక ఐపీఓ మార్కెట్లలో లిస్ట్ కాగా.. ఊహించని రీతిలో లాభాల్ని అందించింది. అదే కే సీ ఎనర్జీ ఐపీఓ కొత్త ఏడాదిలో పెట్టుబడిదారుల తలరాతనే మార్చేసింది. లిస్టింగ్‌తోనే పెట్టుబడిదారుల సొమ్ము ఏకంగా నాలుగింతలు కావడం విశేషం. ఈ ఐపీఓ కోసం కంపెనీ ఇష్యూ చేసిన షేరు ధర రూ. 54. ఇక ఇవాళ మార్కెట్లో లిస్టయిన ధర రూ. 252. ఏకంగా 367 శాతం పెరిగి లిస్టయింది. ఆ తర్వాత కూడా ఆగలేదు. 400 శాతానికిపైగా పెరిగి రూ. 264.60 వద్ద గరిష్టాన్ని తాకింది. దీంతో ఈ ఐపీఓ వచ్చిన ఇన్వెస్టర్లు లిస్టింగ్‌తోనే ఒక్కో షేరుపై రూ. 198 లాభం పొందగా.. గరిష్ట విలువ వద్ద చూస్తే రూ. 210 చొప్పున లాభం వచ్చింది. ప్రస్తుతం ఈ షేరు ధర రూ. 239.40 వద్ద ఉంది. కే సీ ఎనర్జీ అండ్ ఇన్‌ఫ్రా లిమిటెడ్ ఐపీఓ డిసెంబర్ 28 (గురువారం) రోజు ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ కోసం వచ్చింది. ఇది %చీూజు ూవీజు% ఎక్స్ఛేంజీలో లిస్టయింది. జనవరి 2 (మంగళవారం) రోజున సబ్‌స్క్రిప్షన్ ముగిసింది. ధరల శ్రేణిని రూ. 51-54 వద్ద పేర్కొంది. ఈ ఐపీఓ పరిమాణం మొత్తం 2000 షేర్లు. దీంతో ఇన్వెస్టర్ పెట్టుబడి రూ. 1,08,000 గా ఉంది. లిస్టింగ్ రోజు లాభాల్ని చూస్తే దాదాపు రూ. 4 లక్షలపైనే ఉండటం విశేషం. ఈ ఐపీఓ సబ్‌స్క్రిప్షన్ విషయానికి వస్తే చివరిదైన నాలుగో రోజు ఏకంగా 1052.45 రెట్లు సబ్‌స్క్రైబ్ అయింది. రిటైల్ ఇన్వెస్టర్ల నుంచి స్టెల్లార్ రెస్పాన్స్ వచ్చింది. ఈ పోర్షన్ 1311.10 రెట్లు కోటా పూర్తయింది. నాన్ ఇన్‌స్టిట్యూషనల్ బయ్యర్స్ నుంచి 1668 రెట్లు, క్వాలిఫైడ్ ఇన్‌స్టిట్యూషన్స్ బయ్యర్స్ నుంచి 127 రెట్లు సబ్‌స్క్రిప్షన్ జరిగింది. మొత్తం 19,60,000 షేర్లు అందుబాటులో ఉంచగా.. 2,06,28,08,000 షేర్లకు బిడ్స్ వచ్చాయి.

# ఉద్యోగులకు శుభవార్త.. త్వరలోనే డీఏ పెంపు..



కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు అదిరే శుభవార్త. 7వ వేతన సంఘం సిఫార్సుల మేరకు డియర్ నెస్ అలవెన్స్ (డీఏ) పెంచేందుకు కేంద్రం కసరత్తు చేస్తోంది. జనవరి 1 నుంచి మొదలయ్యే ఆరు నెలల కాలానికి డీఏ పెంచనుంది. దీనిపై అధికారిక ప్రకటన వచ్చేది అప్పుడేనని పలు వార్తా కథనాలు వెలువడుతున్నాయి. మరి ఈసారి ఎంత పెరగనుందనేది తెలుసుకునే ప్రయత్నం చేద్దాం. కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు అతి త్వరలో శుభవార్త అందనుంది. ఈ కొత్త ఏడాదికి తొలి ఆరు నెలలు అంటే జనవరి నుంచి ఆరు నెలలకు సంబంధించిన డియర్‌నెస్ అలవెన్స్ (డీఏ), డియర్‌నెస్ రిలీఫ్ (డీఆర్) పెంచేందుకు కసరత్తు మొదలెట్టింది ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ నేతృత్వంలోని కేంద్ర సర్కార్. దీంతో కేంద్ర ప్రభుత్వం ఉద్యోగులకు జీతాలు భారీగా పెరగనున్నాయి. మీడియా నివేదికల ప్రకారం.. వచ్చే ఆరు నెలల కాలానికి గానూ 4 శాతం మేర డీఏ పెంపు ఉంటుందని తెలుస్తోంది. అయితే, డీఏ పెంపునకు సంబంధించిన అధికారిక ప్రకటన 2024, మార్చి నెలలో ఉండనుందని సమాచారం. మార్చిలో డీఏ పెంపు 4 శాతం మేర ప్రకటించినట్లయితే కేంద్ర ప్రభుత్వ ఉద్యోగుల డియర్‌నెస్ అలవెన్స్ 50 శాతానికి చేరుకుంటుంది. అంతకు ముందు 2023, అక్టోబర్ నెలలో డీఏ 4 శాతం మే పెంచుతూ కేంద్ర సర్కార్ నిర్ణయం తీసుకుంది. జులై 1, 2023 నుంచి అమలులోకి డీఏ 46 శాతానికి చేరుకుంది. ఇప్పుడు మరో 4 శాతం పెంచినట్లయితే 50 శాతం మార్క్ క్రాస్ కానుంది. దేశంలో ద్రవ్యోల్బణం రేటును బట్టి డీఏ, డీఆర్ పెంపును నిర్ణయిస్తుంది కేంద్రం. ఏడాదిలో రెండు సార్లు పర్సంటేజి ఆధారంగా ఈ పెంపు అనేది ఉంటుంది. సాధారణంగా ప్రతి ఏటా మార్చి, సెప్టెంబర్ నెలల్లో ఈ ప్రకటనలు ఉంటాయి. కరువు భత్యంపై సమీక్ష అనేది జనవరి 1, జులై 1 నుంచి మొదలవుతుంది. డియర్‌నెస్ అలెన్స్ కి సైతం ఇదే నియమం వర్తిస్తుంది. డీఏ లెక్కించే ఫార్ములను 2006లో సవరించింది కేంద్రం. గత ఏడాది జూన్ తో ముగిసే సమయానికి ఆల్ ఇండియా కన్స్యూమర్ ప్రైస్ ఇండెక్స్ ప్రకారం 12 నెలల సగటు ఆధారంగా డీఏ పెంపును నిర్ణయిస్తారు. ప్రస్తుతం ఏఐసీపీఐ అనేది 139.1 శాతానికి చేరుకుంది. ఇది ధరల పెరుగుదలను సూచిస్తోంది. అంటే ఈసారి డీఏ పెంపు గణనీయంగానే ఉండనుందనే వాదనలు వినిపిస్తున్నాయి. డియర్‌నెస్ అలవెన్స్ అంటే దేశంలో ద్రవ్యోల్బణానికి అనుగుణంగా ఉద్యోగులకు జీతంతో పాటు అందించే కరువు భత్యం. ద్రవ్యోల్బణం పెరిగిన సందర్భంలో కరెన్సీ విలువ తగ్గి ఉద్యోగుల కొనుగోలు శక్తిని దెబ్బ తీస్తుంది. వారి వాస్తవ ఆదాయంపై ప్రతికూల ప్రభావం చూపిస్తుంది. దానిని భర్తీ చేసేందుకే కేంద్ర ప్రభుత్వం కరువు భత్యం అందిస్తుంది. ఉద్యోగులకు డీఏ పెంచినట్లుగానే పెన్షనర్లకు డీఆర్ పెంపు ఉంటుంది. డీఏ పెంపుతో కేంద్రంలోని సుమారు 48 లక్షల మంది ఉద్యోగులకు లబ్ధి చేకూరనుంది. అలాగే 67 లక్షల మంది పెన్షనర్లు ప్రయోజనం పొందుతారు.

# ఆ పెన్షనర్లకు మరో ఛాన్స్..

కేంద్ర ప్రభుత్వం ఆ రంగానికి చెందిన పెన్షనర్లకు మరో అవకాశం కల్పించింది. నవంబర్‌లో తమ జీవన ప్రమాణ పత్రం (లైఫ్ సర్టిఫికెట్) సమర్పించేందుకు విధించిన గడువు ముగిసిన క్రమంలో మరోసారి పొడిగించింది. ఈనెలాఖరు వరకు లైఫ్ సర్టిఫికెట్ సమర్పించవచ్చని తెలిపింది. ఈ సందర్భంగా గడువు ఎప్పటి వరకు ఉంది, ఎలా సబ్మిట్ చేయాలి అనేది తెలుసుకుందాం. కేంద్ర ప్రభుత్వం పెన్షనర్లు తమకు ప్రతి నెలా సజావుగా పెన్షన్ కొనసాగాలంటే నిర్దేశిత సమయంలోపు జీవన ప్రమాణ పత్రం సమర్పించాల్సి ఉంటుంది. అందుకు కొంత సమయం ఇస్తుంటారు. తాజాగా రక్షణ రంగానికి సంబంధించిన పెన్షనర్లకు కేంద్రం శుభవార్త అందించి ంది. 2023, నవంబర్ నెలలో లైఫ్ సర్టిఫికెట్ సమర్పిం చాల్సి ఉన్న డిఫెన్స్ పెన్షనర్లకు మరో అవకాశం కల్పిస్తూ ఆ గడువును జనవరి 31, 2024 వరకు పొడిగించింది. అంటే ఈ నెలాఖరు వరకు ఇంకా ఎవరైనా ఉంటే సమర్పించవచ్చు. ప్రిన్సిపల్ కంట్రోలర్ ఆఫ్ డిఫెన్స్ అకౌంట్స్ పెన్షన్స్ వెబ్‌సైట్ ప్రకారం.. పెన్షనర్లు నవంబర్ , 2023లో వార్షిక ధ్రువీకరణ పత్రం సమర్పించాల్సి ఉండగా ఆ గడువును జనవరి 2024 వరకు పొడిగిస్తున్నట్లు తెలిపింది. జనవరి 2024 తర్వాత



ఎలాంటి ఆటంకం లేకుండా పెన్షన్ కొనసాగాలంటే లైఫ్ సర్టిఫికెట్ సమర్పించాలని కోరింది రక్షణ శాఖ. డిఫెన్స్ రంగానికి చెందిన పెన్షనర్లు తప్పనిసరిగా తమ వార్షిక గుర్తింపు ను ఆధార్ ద్వారా లేదా గుర్తింపు పొందిన అధికార సంస్థలు జారీ చేసిన లైఫ్ సర్టిఫికెట్ ను సమర్పించాల్సి ఉంటుంది. ఇలా చేస్తేనే వారి బ్యాంకు ఖాతాలో పెన్షన్ అనేది ప్రతి నెలా జమవుతుంది. డిఫెన్స్ పెన్షనర్లు తమ లైఫ్ సర్టిఫికెట్ సమర్పించేందుకు ఇప్పుడు జనవరి 31, 2024 వరకు గడువు ఉంటుంది. జీవన్ ప్రమాణ్ పోర్టల్ ద్వారా డిజిటల్ లైఫ్ సర్టిఫికెట్ ఎలా సమర్పించాలి..ముందుగా జీవన్ ప్రమాణ సాఫ్ట్‌వేర్ డౌన్ లోడ్ చేసుకుని ఓపెన్ చేయాలి. ఆ తర్వాత పెన్షనర్ ఆధార్ నంబర్, మొబైల్ నంబర్ ఎంటర్ చేయాలి. ఓటీపీ జనరేట్ బటన్ పై క్లిక్ చేయాలి. మీ రిజిస్టర్డ్ మొబైల్ నంబర్ కు ఓటీపీ వస్తుంది. ఓటీపీ ఎంటర్ చేసి ఓకే బటన్ పై క్లిక్ చేయాలి.న్యూ విండో ఓపెన్ అయిన తర్వాత పెన్షనర్ వివరాలు సమర్పించాలి. రిజిస్టర్డ్ పీపీఓ నంబర్ ఎంపిక చేసుకోవాలి.

# లైంగిక కోరికలు అణుచుకోవాలన్న హైకోర్టు..



టీనేజీలో ఉన్న బాలికలు లైంగిక కోరికలు అణుచుకోవాలని కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. తీర్పులోని వ్యాఖ్యలు అభ్యంతరకరంగా ఉన్నాయని వ్యాఖ్యానించింది. ఇలాంటి తీర్పులు రాయడం తీవ్రమైన తప్పిదంగా సుప్రీంకోర్టు అభిప్రాయపడింది. అయితే గతంలో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై సుమోటోగా విచారణ జరిపిన సుప్రీంకోర్టు ఈ మేరకు వ్యాఖ్యలు చేసింది. బాలికను కిడ్నాప్ చేసి.. ఓ యువకుడు లైంగిక దాడి చేసిన ఘటనకు సంబంధించి కోల్‌కతా హైకోర్టు గతంలో ఇచ్చిన సంచలనమైన తీర్పుపై తాజాగా సుప్రీంకోర్టు కీలక వ్యాఖ్యలు చేసింది. ఈ కేసు విచారణలో భాగంగా కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పుపై తీవ్ర స్థాయిలో అభ్యంతరం వ్యక్తం చేసిన సుప్రీం కోర్టు.. తీర్పును కొట్టివేసింది. ఈ తీర్పు రాసి వెలువరించిన జడ్జిలు.. అతి ముఖ్యమైన న్యాయ సూత్రాలను పరిగణలోకి తీసుకోలేదని తీవ్ర స్థాయిలో విమర్శలు చేసింది. ఉన్నతమైన హోదాల్లో ఉన్న న్యాయమూర్తులు ఇలాంటి సున్నితమైన అంశాలకు సంబంధించిన కేసు తీర్పుల్లో వారి సొంత అభిప్రాయాలను చొప్పించడం సరైంది కాదని తెలిపింది. టీనేజీ దశలో ఉన్న అమ్మాయిలు తమ లైంగిక వాంఛలను అణచుకోవాలంటూ కొన్ని నెలల క్రితం కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన సంచలన తీర్పుపై సుప్రీం కోర్టు తీవ్ర అభ్యంతరం తెలిపింది. అయితే ఈ కేసులో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పులోని ప్రతి వ్యాక్యం అభ్యంతరకరంగా ఉన్నాయని పేర్కొంది. ఇలాంటి తీర్పులు రాయడం తీవ్రమైన తప్పిదంగా సుప్రీంకోర్టు అసహనం వ్యక్తం చేసింది. కీలకమైన న్యాయ సూత్రాలను పరిగణనలోకి తీసుకోకుండానే న్యాయమూర్తులు ఈ కేసు తీర్పు రాశారని విమర్శించింది. న్యాయం అందించాల్సిన హోదాలో ఉన్న న్యాయమూర్తులు తీర్పులకు సొంత అభిప్రాయాలను జోడించడం సబబు కాదని సూచించింది. పశ్చిమ బెంగాల్‌లో 14 ఏళ్ల బాలికను ఓ యువకుడు కిడ్నాప్ చేసి అత్యాచారానికి పాల్పడిన ఘటనపై కేసు నమోదైంది. ఈ కేసులో విచారణ జరిపిన ట్రయల్ కోర్టు నిందితుడికి 20 ఏళ్ల జైలు శిక్ష విధించింది. ఈ ట్రయల్ కోర్టు తీర్పును నిందితుడు కోల్‌కతా హైకోర్టులో అప్పీల్ చేశాడు. దీనిపై విచారణ జరిపిన కోల్‌కతా హైకోర్టు 2023 అక్టోబర్‌లో సంచలన తీర్పును చదివి వినిపించింది. టీనేజీ దశలో ఉన్న బాలికలు తమ లైంగిక వాంఛలను అదుపులో పెట్టుకోవాలని.. జస్టిస్ చిత్తరంజన్ దాస్, జస్టిస్ పార్థసారథి సేన్‌ల నేతృత్వంలోని హైకోర్టు డివిజన్ బెంచ్ విస్మయపరిచే తీర్పు చెప్పింది. ఆ 2 నిమిషాల సుఖం కోసం బాలికలు పరాజితులుగా మిగిలిపోకూడదని ఉచిత సలహా కూడా ఇచ్చింది. అంతటితో ఆగకుండా ట్రయల్ కోర్టు నిందితుడికి విధించిన 20 ఏళ్ల జైలు శిక్షను రద్దు చేస్తూ తీర్పు వెలువరించింది. అయితే కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పు తమ దృష్టికి రావడంతో గతేడాది డిసెంబర్ 8 వ తేదీన సుప్రీం కోర్టు సుమోటోగా స్వీకరించింది. హైకోర్టు తీర్పును సవాల్ చేసే ఉద్దేశం పశ్చిమ బెంగాల్ రాష్ట్ర ప్రభుత్వానికి ఉందా.. లేదా..? తెలియజేయాలని ఆ రాష్ట్ర ప్రభుత్వానికి నోటీసులు జారీ చేసింది. దీంతో కోల్‌కతా హైకోర్టు ఇచ్చిన తీర్పును పశ్చిమ బెంగాల్ సర్కారు సుప్రీం కోర్టులో సవాల్ చేసింది. ఆ పిటిషన్‌పై విచారణను స్వీకరించిన జస్టిస్ ఉజ్జల్ భూయాన్, జస్టిస్ అభయ్ ఎస్ ఓకా నేతృత్వంలోని ద్విసభ్య ధర్మాసనం కోల్‌కతా హైకోర్టు తీర్పును పూర్తిగా తప్పుపట్టింది. ఆ తీర్పుపై తమ అభ్యంతరాన్ని వెల్లడిస్తూనే తదుపరి విచారణ జనవరి 12 వ తేదీకి వాయిదా వేసింది.

# ఈడీ అధికారులను చుట్టుముట్టి దాడి చేసిన వందల మంది స్థానికులు

పశ్చిమ్ బెంగాల్‌లో కేంద్ర దర్యాప్తు అధికారులకు భయ్యానక అనుభవం ఎదురయ్యింది. ఓ కేసులో అధికార టీఎంసీ నేతను విచారణకు తమ కార్యాలయానికి తీసుకెళ్లే ప్రయత్నం చేశారు. దీంతో ఆయన అనుచరులు ఆగ్రహం వ్యక్తం చేస్తూ అధికారులపై దాడికి ప్రయత్నించారు. ఒక్కసారిగా వందల మంది ఎదురొచ్చి.. కార్లను ధ్వంసం చేశారు. దీంతో బతుకుజీవుడా అంటూ అక్కడ నుంచి పారిపోయి ప్రాణాలను కాపాడుకున్నారు. ప్రస్తుతం ఈ ఘటనపై బీజేపీ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించింది. ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులపై స్థానికులు దాడికి పాల్పడిన ఘటన పశ్చిమ్ బెంగాల్‌లో చోటుచేసుకుంది. బెంగాల్‌లో జరిగిన రేషన్ కుంభకోణంపై విచారణ సందర్భంగా ఈడీ అధికారులకు ఈ అనుభవం ఎదురయ్యింది. ఉత్తర 24 పరగణాల జిల్లాకు చెందిన టీఎంసీ నేత షాజహాన్ షేక్‌ను విచారణ తీసుకెళ్తుండగా.. తమ నేతను తీసుకెళ్తున్నారన్న కోపంతో గ్రామస్థులు అడ్డుకున్నారు. పోలీసుల కథనం ప్రకారం.. రేషన్ కుంభకోణంపై సర్బేరియా గ్రామం సహా పశ్చిమ్ బెంగాల్ వ్యాప్తంగా 18 చోట్ల ఈడీ అధికారులు సోదాలు నిర్వహించారు.

ఈ క్రమంలో టీఎంసీ నాయకుడు షాజహాన్ షేక్‌ను విచారణ నిమిత్తం ఈడీ అధికారులు సర్బేరియా గ్రామానికి చేరుకుని, అనంతరం ఆయనను ఈడీ కార్యాలయానికి తమ వాహనం తీసుకెళ్లారు. దీంతో తమ నేతను ఎలా తీసుకెళ్తారంటూ 200 మందికిపైగా స్థానికులు ఈడీ అధికారుల కార్లను చుట్టిముట్టారు. వారిలో కొందరు కర్రలు, రాళ్లతో దాడిచేసి కార్లను ధ్వంసం చేశారు. ఆ సమయంలో ఈడీ అధికారులకు భద్రతగా సీఆర్పీఎఫ్ జవాన్లు కూడా ఉన్నారు. అయినాసరే వెనక్కి తగ్గకుండా వాహనాల డోర్లను తెరిచి, అధికారులను లాగడానికి ప్రయత్నించారు. తుపాకులు, ఇతర ఆయుధాలతో దాడికి ప్రయత్నించారు. దర్యాప్తు బృందం వాహనాలు ధ్వంసం చేయగా.. ఒక అధికారి తలకు గాయమైంది.

అధికారులు, జవాన్లు చెల్లాచెదురైన బైక్‌లు, ఆటోల సాయంతో సంఘటనా స్థలం నుంచి పారిపోయి తమ ప్రాణాలను కాపాడుకున్నారు. కాగా, ఈ ఘటనపై ప్రతిపక్ష బీజేపీ తీవ్రంగా మండిపడింది. రాష్ట్రంలో శాంతిభద్రతలు అధ్వానంగా ఉన్నాయనడానికి ఈ ఘటన నిదర్శనమని ప్రతిపక్ష బీజేపీ నేత సువేందు అధికారి విమర్శించారు. శాంతి భద్రతలను పరిరక్షించాలని, ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలన్నియన డిమాండ్ చేశారు. జాతీయ దర్యాప్తు బృందంతో విచారణ జరిపించాలని అన్నారు. లబ్ధిదారుల కోసం ఉద్దేశించిన ప్రజా పంపిణీ వ్యవస్థ రేషన్‌లో దాదాపు 30 శాతం బహిరంగ మార్కెట్‌కు



అక్రమంగా మళ్లించారని ఈడీ గతంలో ఆరోపిం చింది. ఈ కుంభకోణానికి సంబంధించి బెంగాల్‌లో నెలల తరబడి ఈడీ దాడులు కొనసాగు తున్నాయి.ాష్ట్రంలో రైతుల పేరుతో నకిలీ ఖాతాలు సృష్టించి పలువురు రైస్ మిల్లర్లు, కోఆపరేటివ్ సొసైటీలు మద్దతు ధరను స్వాహా చేస్తున్నారనేది ఈడీ ప్రధాన ఆరోపణ. ఇదే కేసులో గతేడాది అక్టోబర్ 14న రైస్ మిల్లు యజమాని రహ్మాన్‌ను దర్యాప్తు సంస్థ అరెస్టు చేసింది. తాజాగా, ఈ కుంభకోణంతో ప్రమేయం ఉన్నట్టు అనుమానిస్తున్న టీఎంసీ నేతను విచారించడానికి ఈడీ ఆయన గ్రామానికి వెళ్లగా ఈ ఘటన చోటు చేసుకుంది.

# ఆర్థిక వృద్ధి, విదేశీ వ్యవహారాలు భేష్ అని కితాబు

ప్రధానమంత్రి నరేంద్ర మోదీపై చైనా మీడియా ప్రశంసల జల్లు కురిపించింది. 10 ఏళ్ల నరేంద్ర మోదీ పాలనలో భారత్ అన్ని విధాలుగా అభివృద్ధి చెందిందని పేర్కొంది. ఆర్థికంగా, సామాజికంగా, విదేశాంగ విధానాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని చైనీస్ స్టేట్ మీడియా కొనియాడింది. భారత్ అన్నా, భారత ప్రధాని అన్నా ఎప్పుడూ అక్కసు వెళ్లగక్కే చైనా తాజాగా ప్రధాని నరేంద్ర మోదీని ప్రశంసలతో ముంచెత్తింది. నరేంద్ర మోదీ ప్రధాని అయిన తర్వాత ఆయన హయాంలో భారత్ గణనీయమైన ప్రగతిని సాధించిందని పేర్కొంది. షాంఘై ప్రావిన్స్‌లోని ఫుడాన్ యూనివర్శిటీలో ఉన్న సౌత్ ఏషియన్ స్టడీస్ సెంటర్ డైరెక్టర్ జాంగ్ జియాడాంగ్ రాసిన ఓ స్టోరీని చైనీస్ ప్రభుత్వ మీడియా సంస్థ గ్లోబల్ టైమ్స్ తాజాగా ప్రచురించింది. ముఖ్యంగా గడిచిన 4 ఏళ్లలో భారత్ సాధించిన అద్భుత విజయాలను అందులో ప్రస్తావించింది. ఆర్థిక, సామాజిక పాలన, విదేశాంగ విధానాల్లో భారత్ గణనీయమైన ప్రగతిని సాధిస్తోందని.. అది ప్రధానమంత్రిగా నరేంద్ర మోదీ ఉన్నందునే సాధ్యమైందని చైనీస్ స్టేట్ మీడియా ఏజెన్సీ గ్లోబల్ టైమ్స్ ప్రశంసించింది. అభివృద్ధి చెందడంలో భారత్ వ్యూహాత్మకంగా, నమ్మకంగా, క్రియాశీలకంగా వ్యవహరిస్తోందని అందులో వ్యాఖ్యానించింది. భారత బలమైన ఆర్థిక వృద్ధి, అర్బన్ గవర్నెన్స్ మరింత ఉన్నతంగా తీర్చిదిద్దినట్లు కొనియాడింది. అంతర్జాతీయ సంబంధాలు మరీ ముఖ్యంగా చైనాతో భారత్ తన వైఖరి మార్పును ప్రస్తావించింది. వాణిజ్యం పరంగా చైనా, భారత్ మధ్య ఉన్న అసమానతలను తగ్గించేందుకు భారత్ ఎన్నో చర్యలు తీసుకోవడంపై దృష్టి సారించిందని పేర్కొంది. ఇక ప్రస్తుతం భారత్ తన ఎగుమతుల సామర్థ్యాలను పెంచుకునేందుకు ఎక్కువ దృష్టి పెడుతోందని వెల్లడించింది. అత్యంత వేగవంతమైన ఆర్థిక, సామాజిక అభివృద్ధితో భారత్ వ్యూహాత్మకంగా.. నమ్మకంగా రూపొందించి అభివృద్ధి చేయడంలో భారత్ మరింత క్రియాశీలకంగా మారిందని కథనం పేర్కొంది. మరోవైపు.. రాజకీయ, సాంస్కృతిక



రంగాల్లో.. పాశ్చాత్య దేశాలతో తన ప్రజాస్వామ్య ఏకాభిప్రాయాన్ని నొక్కి చెప్పడానికి ప్రజాస్వామ్య రాజకీయాల్లో భారతీయ లక్షణాన్ని హైలైట్ చేసే స్థాయికి చేరుకుందని ప్రశంసించింది. ఇక ప్రస్తుతం ప్రజాస్వామ్య రాజకీయాల భారతీయ మూలాలపై మరింత ఎక్కువ ప్రాధాన్యత ఉందని చెప్పింది. చారిత్రక వలస రాజ్యాల నీడ నుంచి తప్పించుకోవడాని కి.. రాజకీయంగా, సాంస్కృతికంగా ప్రపంచంలోనే విశ్వ గురుగా వ్యవహరించాలనే ఆశయాన్ని భారత్ ప్రతిబింబిస్తోందని జాంగ్ జియాడాంగ్ కథనం రాశారు.

అంతర్జాతీయంగా తీవ్ర ప్రభావం చూపిన రష్యా-ఉక్రెయిన్ వివాదంలో తటస్థ వైఖరిని అవలంభిస్తూనే అమెరికా, జపాన్, రష్యా వంటి అగ్ర దేశాలతో సంబంధాలను పెంపొందించడానికి ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని భారత విదేశాంగ విధాన వ్యూహంపై ప్రశంసలు గుప్పించింది. విదేశాంగ విధానంలో భారత్ వ్యూహాత్మక ఆలోచన మార్పుకు గురైందని.. గొప్ప శక్తి వ్యూహం వైపు కదులుతుందని చైనా మీడియా కొనియాడింది. ప్రధాని నరేంద్ర మోదీ అధికారం చేపట్టినప్పటి నుంచి అమెరికా, జపాన్, రష్యాలతో సంబంధాలను మరింతగా ప్రోత్సహిస్తున్నరని.. భారత్ ఎల్లప్పుడూ తనను తాను ప్రపంచ శక్తిగా పరిగణిస్తోందని చెప్పింది.

# వారంతా కొత్త ఫాస్ట్‌ట్యాగ్ తీసుకోవాలి..




వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం ఫాస్‌ట్యాగ్ వినియోగిస్తున్నారో వారికి కీలక సూచనలు చేసింది జాతీయ రహదారుల ప్రాధికార సంస్థ ఎన్‌హెచ్ఏఐ. ఈనెల 15వ తేదీ లోపు అంటే రేపటి లోపు మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ కొనుగోలు చేయాలని కోరింది. ఫాస్ట్‌ట్యాగ్ వినియోగిస్తున్న వాహనదారులకు బిగ్ అలర్ట్. ఎవరైతే పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ ఫాస్ట్ ట్యాగ్ వినియోగిస్తున్నారో వారంతే ఈనెల 15వ తేదీలోగా మరో బ్యాంక్ నుంచి కొత్త ఫాస్ట్ ట్యాగ్ తీసుకోవాలని సూచించింది నేషనల్ హైవేస్ అథారిటీ ఆఫ్ ఇండియా (%చీనాూ×%). దీంతో టోల్ ప్లాజాల వద్ద పెనాల్టీలు, రెట్టింపు ఫీ చెల్లించాల్సిన పరిస్థితుల నుంచి తప్పించుకోవచ్చని పేర్కొంది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ పై రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా ఆర్‌బీఐ విధించిన ఆంక్షలు మార్చి 15వ తేదీ తర్వాత అమలులోకి రానున్నాయి. దీంతో పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ సేవలన్నీ నిలిచిపోతాయి. ఈ క్రమంలోనే ఎన్‌హెచ్ఏఐ పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదారులకు కీలక సూచనలు చేసింది.

ఆర్‌బీఐ ఆంక్షల నేపథ్యంలో పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు ఈ నెల 15 తర్వాత తమ బ్యాలెన్స్ టాపప్ లేదా రీఛార్జ్ చేసుకోలేరు. అయితే, పేటీఎం ఫాస్ట్ ట్యాగ్ లో బ్యాలెన్స్ ఉంటే దానిని మార్చి 15 తర్వాత కూడా ఉపయోగించుకునే వీలుంటుంది. కానీ, సరిపడా బ్యాలెన్స్ లేని సందర్భంలో పెనాల్టీలు లేదా రెట్టింపు ఫీజులు కట్టాల్సి వస్తుందని గుర్తుంచుకోవాలి. ఏవైనా సందేహాలు ఉంటే పేటీఎం పాస్ట్ ట్యాగ్ వినియోగదార్లు తమ బ్యాంకులను సంప్రదించాలని లేదంటే ఇండియన్ హైవేస్ మేనేజ్‌మెంట్ కంపెనీ వెబ్ సైట్లోని ప్రశ్నలు- సమాధానాలను పరిశీలించొచ్చని ఎన్‌హెచ్ఏఐ సూచించింది. పేటీఎం పేమెంట్స్ బ్యాంక్ (పీపీబీఎల్) వినియోగదార్లతో పాటు వ్యాపారులు తమ బ్యాంక్ అకౌంట్లను మార్చి 15వ తేదీ లోపు ఇతర బ్యాంకులకు మార్చుకోవాలని రిజర్వ్ బ్యాంక్ ఆఫ్ ఇండియా గత ఫిబ్రవరి నెలలోనే సూచించిన సంగతి తెలిసింది. ఆర్‌బీఐ ఆంక్షలు తొలుత మార్చి 1 నుంచే అమలులోకి రావాల్సి ఉంది. అయితే, మరి కాస్త సమయం ఇస్తూ గడువును మార్చి 15కు పొడిగించారు. ఇప్పుడు ఈ గడువు సైతం మరో రోజులోనే ముగియనుంది. ఇప్పుడు మరోసారి పొడిగింటే అవకాశాలు లేనట్లే కనిపిస్తోంది. ఇప్పటి వరకు దీనిపై ఎలాంటి అప్డేట్ లేదు. దేశ వ్యాప్తంగా మొత్తం 8 కోట్లకుపైగా పాస్ట్ ట్యాగ్ లు వినియోగంలో ఉన్నాయి.



# మరో కంపెనీ వాటా మొత్తం కొనుగోలు..

భారత అత్యంత సంపన్నుడు ముకేశ్ అంబానీ తన వ్యాపారాల్ని విస్తరించడంలో దూసుకెళుతున్నారు. తాజాగా మరో డీల్ చేసుకున్నారు. ఇప్పటికే వాల్ట్ డిస్నీతో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేయనున్నట్లు రిలయన్స్ ఇండస్ట్రీస్ ప్రకటించగా.. ఇప్పుడు మరో కీలక ప్రకటన చేసింది.

వయాకామ్18లో మరో సంస్థకు ఉన్న13 శాతం వాటాల్ని కొనుగోలు చేయనున్నట్లు పేర్కొంది. ఇండియా టెలివిజన్ రంగం వ్యాపారంలో తమకు ఉన్న వాటాల్ని రిలయన్స్ ఇండస్ట్రీస్‌కు విక్రయిస్తున్నట్లు అమెరికాకు చెందిన పారామౌంట్ గ్లోబల్ గురువారం రోజు ప్రకటన చేసింది. ఈ మేరకు ఇప్పటికే రెండు సంస్థల మధ్య నిశ్చయాత్మక ఒప్పందం కుదిరిందని వెల్లడించింది. అయితే నియంత్రణ సంస్థల నుంచి వచ్చే అనుమతులు మాత్రమే మిగిలి ఉన్నట్లు తెలిపింది. ఈ డీల్‌లో భాగంగా కొన్ని షరతులు విధించుకున్నామని.. వాటికి రెండు సంస్థలు కట్టుబడి ఉంటే మాత్రమే డీల్ ప్రాసెస్ పూర్తవుతుందని స్పష్టం చేసింది.

వయాకామ్18 మీడియా ప్రైవేట్ లిమిటెడ్‌లో పారామౌంట్ గ్లోబల్ కు ఉన్న 13.1 శాతం వాటాల్ని రూ. 4286 కోట్లతో కొనుగోలు చేసేందుకు ఒప్పందం కుదుర్చుకున్నట్లు మరోవైపు రిలయన్స్ ఇండస్ట్రీస్ కూడా స్టాక్ ఎక్స్ఛేంజీ ఫైలింగ్‌లో వెల్లడించింది.

ఇంకోవైపు రిలయన్స్, వయాకామ్18, స్టార్ డిస్నీ మధ్య ఏర్పాటు చేయాలని నిర్ణయించిన జాయింట్ వెంచర్ పూర్తయిన తర్వాత మాత్రమే ఈ తాజా కొనుగోలు ఒప్పందం అమల్లోకి వస్తుందని ఎక్స్ఛేంజీలకు పారామౌంట్ తెలియజేసింది. కొనుగోలు ప్రక్రియ పూర్తయ్యాక కూడా పారామౌంట్ తన కంటెంట్‌ను వయాకామ్18కు అందిస్తున్నట్లు వెల్లడించింది. ఇక ఈ కొనుగోలు ప్రక్రియ పూర్తయితే.. వయాకామ్ కంపెనీలో రిలయన్స్ వాటా 70.49 శాతానికి చేరుతుంది.

భారత్‌లో తమ మీడియా వ్యాపార కార్యకలాపాల్ని విలీనం చేస్తామని రిలయన్స్ ఇండస్ట్రస్, అమెరికా సంస్థ వాల్ట్ డిస్నీ ఇప్పటికే ప్రకటించాయి. విభిన్న భాషల్లో మొత్తం 120 టీవీ ఛానెల్స్ (స్టార్ ప్లస్, కలర్స్, స్టార్ గోల్డ్ వంటి ఎంటర్‌టైన్మెంట్ ఛానెళ్లు, స్టార్ స్పోర్ట్స్, స్పోర్ట్18 వంటి క్రీడా ఛానెళ్లు), రెండు ప్రముఖ ఓటీటీ ప్లాట్‌ఫామ్స్ (హాట్‌స్టార్, జియో సినిమా) కలిగి ఉండటం సహా దేశవ్యాప్తంగా చూస్తే 75 కోట్ల మంది వీక్షకుల సంఖ్యతో భారత మీడియా, వినోద రంగంలోనే అతిపెద్ద సంస్థగా ఇది అవతరిస్తుంది. డీల్‌లో భాగంగా.. స్టార్ ఇండియాలో వయాకామ్ 18 మీడియా వ్యాపారం విలీనం అవుతుందని రెండు సంస్థలు తెలిపాయి. విలీనం అనంతరం.. సంస్థ విలువ రూ. 70,352 కోట్లుగా ఉండొచ్చని అంచనా. ఇంకా సోనీ, నెట్‌ఫ్లిక్స్ వంటి సంస్థలతో పోటీపడేందుకు విలీన అనంతర సంస్థలో రూ. 11,500 కోట్లు పెట్టుబడిగా పెట్టేందుకు అంగీకరించింది రిలయన్స్ ఇండస్ట్రీస్.

# శాలరీ, అద్దె, క్యాష్ విత్ డ్రా, డిపాజిట్లు..

ఆదాయపు పన్ను గురించి ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అయితే, కొన్ని లావాదేవీలపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ కట్ అవుతుంది. అందులో జీతం, ఇంటి అద్దె, వడ్డీ ఆదాయాలు, నగదు ఉపసంహరణ, ఫిక్స్‌డ్ డిపాజిట్ల వంటివి ఉన్నాయి. మరి ఆయా ట్రాన్సాక్షన్లపై దేనికి ఎంత టీడీఎస్ రేటు ఉంది? అనే లిస్ట్ ఓసారి పరిశీలిద్దాం. జీతం, బ్యాంకు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం, కమీషన్, ఇంటి రెంటు, డివిడెండ్లు వంటి ఆదాయాలపై నిర్దేశిత పరిమితి దాటి రాబడి ఉంటే ఆయా ట్రాన్సాక్షన్లపై ట్యాక్స్ డిడక్టెడ్ ఎట్ సోర్స్ (టీడీఎస్) కట్ అవుతుంది. అయితే, టీడీఎస్ అనేది నిబంధనల ప్రకారం.. ఒక్కో ట్రాన్సాక్షన్‌కు ఒక్కో విధంగా ఉంది. ఉదాహరణకు ఒక వ్యక్తి నెలకు రూ.50 వేలు ఆ పైన ఇంటి రెంటు చెల్లిస్తున్నాడు అనుకుందాం. ఇంటి యజమానికి రెంటు చెల్లించే ముందే దానిపై 5 శాతం టీడీఎస్ కట్టాల్సి ఉంటుంది. టీడీఎస్ డిడక్షన్‌కి సంబంధించిన రూల్స్ కచ్చితంగా అనుసరించాల్సి ఉంటుంది. అలాగే టీడీఎస్ రిటర్న్ ఫైల్ చేయాలి. లేదంటే పెనాల్టీలు పడే అవకాశం ఉంది. కొన్ని సార్లు చట్టపరమైన చర్యలూ ఎదుర్కోవలసి వస్తుంది.

**194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి.సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.**

టీడీఎస్ రేట్లు అనేవి ఆదాయ స్థాయి, ఎక్కడి నుంచి వస్తుంది?, ఆదాయం పొందుతున్న వ్యక్తి రెసిడెంటా, నాన్ రెసిడెంటా అనే అంశాలపై ఆధారపడి ఉంటుంది. కొన్ని కేసుల్లో టీడీఎస్ డిడక్ట్ చేయకపోతే 7 ఏళ్ల వరకు జైలు శిక్ష సైతం పడే అవకాశం ఉంది. ఆదాయపు పన్ను చట్టం 1961లోని సెక్షన్ 276బీ ప్రకారం జైలు శిక్ష సైతం ఉంటుంది. డబ్బులు చెల్లిస్తున్నప్పుడు సంబంధిత రేటులో టీడీఎస్ చెల్లించాల్సి ఉంటుంది. నిర్దేశిత సమయంలోపూ టీడీఎస్ సర్టిఫికేట్ తీసుకోవాలి. ఇంటి రెంటు విషయానికి వస్తే రూ.50 వేలు, ఆపైన రెంటు చెల్లిస్తే అద్దెకు ఉండే వ్యక్తి ఫామ్ 26క్యూసీ దాఖలు చేసిన తర్వాత యజమానికి 15 రోజుల్లోగా ఫామ్ 16సీ అందించాల్సి ఉంటుంది.

ఏ ట్రాన్సాక్షన్లకు ఎంత టీడీఎస్ రేటు?

సెక్షన్ 192 ప్రకారం నెలవారీ జీతంపై బేసిక్ ఎగ్జెంప్షన్ ఉంటుంది. బేసిక్ శాలరీని బట్టి టీడీఎస్ కట్ చేస్తాయి కంపెనీలు

సెక్షన్ 192ఏ ప్రకారం.. ఎంప్లాయీస్ ప్రావిడెంట్ ఫండ్ ప్రీమెచ్యూర్ విత్ డ్రా చేస్తే రూ.50 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన విత్ డ్రా చేస్తే పాన్ కార్డు ఇచ్చిన వారికి 10 శాతం, పాన్ కార్డు ఇవ్వకుంటే 20 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 193 ప్రకారం.. సెక్యూరిటీలపై వడ్డీ రూ.5000 వరకు మినహాయింపు ఉంటుంది. ఈ లిమిట్ దాటితే 10 శాతం టీడీఎస్ పడుతుంది. సెక్షన్ 194 ప్రకారం.. డివిడెండ్ ఆదాయంపై రూ.5000 వరకు మినహాయింపు లభిస్తుంది. ఈ పరిమితి దాటితే 10 శాతం టీడీఎస్ ఉంటుంది. సెక్షన్ 194ఏ ప్రకారం.. బ్యాంకులు, పోస్టాఫీసు డిపాజిట్లపై వడ్డీ ఆదాయం సీనియర్ సిటిజన్లకు అయితే రూ.50 వేల వరకు మినహాయింపు లభిస్తుంది. జనరల్ కస్టమర్లకు రూ.40 వేల వరకు ఎలాంటి టీడీఎస్ ఉండదు. లిమిట్ దాటితే 10 శాతం చొప్పున టీడీఎస్ కట్ అవుతుంది. సెక్షన్ 194బీ ప్రకారం.. లాటరీ, పజిల్స్, కార్డు ఆటల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194బీఏ ప్రకారం.. ఆన్‌లైన్ గేమ్స్ ద్వారా ఆదాయం వస్తే ఎలాంటి మినహాయింపులు లేవు. 30 శాతం టీడీఎస్ కట్టాల్సిందే. సెక్షన్ 194బీబీ ప్రకారం.. గుర్రపు పందేల ద్వారా ఆదాయం వస్తే రూ.10 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే 30 శాతం టీడీఎస్ పడుతుంది.



సెక్షన్ 194డీ ప్రకారం.. వ్యక్తులు, కంపెనీలకు ఇన్సూరెన్స్ కమీషన్ వస్తే రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. లిమిట్ దాటితే వ్యక్తులకు అయితే 5 శాతం, కంపెనీలకు అయితే 10 శాతం టీడీఎస్ పడుతుంది.

సెక్షన్ 194డీఏ ప్రకారం.. లైఫ్ ఇన్సూరెన్స్ పాలసీల ప్రీమియం రూ.1 లక్ష వరకు మినహాయింపు ఉంటుంది. దాటితే 5 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఈఈ సెక్షన్ ప్రకారం.. నేషనల్ సేవింగ్స్ స్కీమ్ లో ఇన్వెస్ట్ చేస్తే రూ.2,500 వరకు మినహాయింపు ఉంటుంది. ఆ తర్వాత 10 శాతం టీడీఎస్ కట్టాలి. సెక్షన్ 194ఎఫ్ ప్రకారం.. మ్యూచువల్ ఫండ్స్ యూనిట్ల కొనుగోలు చేస్తే ఎలాంటి మినహాయింపు లేదు 20 శాతం టీడీఎస్ పడుతుంది. 194హెచ్ ప్రకారం.. కమీషన్, బ్రోకరేజీ రూ.15 వేల వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 5 శాతం టీడీఎస్ పడుతుంది.

194ఐ ప్రకారం.. ఇంటి అద్దె విషయంలో ప్లాంట్, మెషనరీ కోసం రూ.2,40,000 వరకు మినహాయింపు ఉంటుంది ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే ల్యాండ్, బిల్డింగ్, ఫర్నీచర్ దాని కోసం రూ.2.40 లక్షల మినహాయింపు ఉంటుంది. ఆపైన 10 శాతం టీడీఎస్ కట్టాలి. 194 ఐఏ ప్రకారం.. వ్యవసాయ భూమి మినహా స్థిరాస్తి లావాదేవీలకు రూ.50 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 1 శాతం టీడీఎస్ కట్టాలి. 194ఎన్ ప్రకారం.. క్యాష్ విత్ డ్రా చేసినప్పుడు కోఆపరేటివ్ సొసైటీల్లో రూ.3 కోట్లు, ఇతరులకు రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆ పైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. వివిధ బ్యాంకు ఖాతాల నుంచి నగదు విత్ డ్రా చేస్తే రూ.1 కోటి వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ పడుతుంది. యాప్ ల ద్వారా విత్ డ్రా చేస్తే రూ.20 లక్షల వరకు మినహాయింపు ఉంటుంది. ఆపైన 2 శాతం టీడీఎస్ కట్టాలి. అదే రూ.1 కోటి దాటితే 5 శాతం టీడీఎస్ పడుతుంది.

# క్రిస్టియన్లకు, పార్శీలకు సీఏఏ వర్తింపు.. కానీ ముస్లింలకు మాత్రం నో..

ప్రస్తుతం దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమల్లోకి వచ్చింది. ఈ సీఏఏ ద్వారా 3 దేశాల్లో ఉన్న మైనారిటీలు అక్కడ హింసకు గురై.. శరణార్థులుగా సరిహద్దులు దాటి భారత్‌లోకి చేరుకుని నివసిస్తున్న 6 మతాలకు చెందిన వారికి భారత పౌరసత్వం అందించనున్నారు. అయితే ఇందులో ముస్లింలకు పౌరసత్వం ఇవ్వకపోవడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం అందించి.. ముస్లింలను మినహాయించడం ఏంటనే ప్రశ్నలు వెల్లువెత్తుతున్నాయి. ఈ ప్రశ్నలకు తాజాగా కేంద్రమంత్రి అమిత్ షా సమాధానాలు ఇచ్చారు. లోక్‌సభ ఎన్నికలకు ముందు దేశంలో పౌరసత్వ సవరణ చట్టం అమలు చేయడం తీవ్ర చర్చనీయాంశంగా మారింది. 2019 లోనే ఈ సీఏఏ పార్లమెంటు ఆమోదం పొందినా.. అమలు చేయడానికి మాత్రం దాదాపు 5 ఏళ్లు పట్టింది. ఇందుకు ప్రధాన కారణం.. సీఏఏ ద్వారా ముస్లింలకు భారత పౌరసత్వం ఇవ్వడానికి కేంద్రం నిరాకరించడం. దీని వల్లే ప్రస్తుతం దేశంలోని కొన్ని వర్గాలు, ప్రతిపక్షాలు తీవ్ర ఆందోళన, నిరసనలు వ్యక్తం చేస్తున్నాయి. అయితే పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి భారత దేశంలోని వలస వచ్చిన హిందువులు, క్రిస్టియన్లు, సిక్కులు, జైనులు, పార్శీలు, బౌద్ధులకు భారత పౌరసత్వం కల్పించేందుకు ఈ సీఏఏను తీసుకువచ్చారు. అయితే ఇందులో ముస్లింలకు అవకాశం కల్పించకపోవడమే వివాదానికి కారణం అయింది. ముస్లింలకు ఎందుకు అవకాశం ఇవ్వలేదు అనే విషయాన్ని కేంద్ర హోం శాఖ మంత్రి అమిత్ షా తాజాగా స్పష్టం చేశారు. దేశంలోని ప్రతిపక్షాలు, కొన్ని వర్గాలు.. సీఏఏ అమలుపై చేస్తున్న విమర్శలను అమిత్ షా సమర్థవంతంగా తిప్పికొట్టారు. పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ వంటి దేశాల్లో మతపరమైన హింసకు గురై.. 2014 డిసెంబర్ 31 వ తేదీకి ముందు భారత్‌లోకి శరణార్థులుగా వచ్చిన వారికి పౌరసత్వం కల్పించేందుకే ఈ సీఏఏను తీసుకువచ్చినట్లు అమిత్ షా స్పష్టం చేశారు. భారత్‌లో పుట్టని మతాలు అయిన పార్శీలు, క్రిస్టియన్లకు కూడా భారత పౌరసత్వం



కల్పించి.. ముస్లింలను ఎందుకు వదిలేశారు అన్న ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. ముస్లిం జనాభా కారణంగా ప్రస్తుతం ఆ ప్రాంతం భారతదేశంలో భాగం కాదని.. వారికోసం కొంత భూభాగం ఇచ్చేశారని తెలిపారు. ఈ సందర్భంగానే అఖండ భారత్‌లో భాగమై మతపరమైన హింసకు గురైన వారికి ఆశ్రయం కల్పించడం భారత దేశానికి నైతికంగా, రాజ్యాంగ పరంగా బాధ్యత అని తాను నమ్ముతానని అమిత్ షా స్పష్టం చేశారు. అఖండ భారత్ అంటే ప్రస్తుతం ఉన్న భారత్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్, భూటాన్, మాల్దీవులు, నేపాల్, మయన్మార్, పాకిస్తాన్, శ్రీలంక, టిబెట్‌లలో విస్తరించి ఉంది. దేశ విభజన సమయంలో పాకిస్థాన్‌లో 23 శాతం మంది హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం ఆ సంఖ్య 3.7 శాతానికి పడిపోయిందని తెలిపారు. వారంతా ఎక్కడికి వెళ్లారని ప్రశ్నించారు. వారంతా భారత్‌కు రాలేదని.. బలవంతంగా మతమార్పిడికి గురయ్యారని.. తీవ్ర అవమానాలకు గురయ్యారని పేర్కొన్నారు. ద్వితీయ శ్రేణి పౌరులుగా గుర్తించబడ్డారని వెల్లడించారు. వారంతా ఎక్కడికి వెళ్తారని ప్రశ్నించారు. మన భారత పార్లమెంటు, రాజకీయ పార్టీలు నిర్ణయం తీసుకోకూడదా అని అన్నారు. 1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు.

ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు. ముస్లింలు కూడా పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని.. అయితే జాతీయ భద్రత, ఇతర అంశాలను దృష్టిలో ఉంచుకుని ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటుందని తెలిపారు.

ఎలాంటి పత్రాలు లేకుండా పాకిస్థాన్, బంగ్లాదేశ్, ఆఫ్ఘనిస్థాన్ దేశాల నుంచి సరిహద్దులు దాటి భారత్‌లోకి వచ్చిన మైనారిటీలకు పౌరసత్వం అందించేందుకే ఈ సీఏఏ చట్టమని స్పష్టం చేశారు. ఇక ఎలాంటి పత్రాలు లేకుండా శరణార్థులుగా వచ్చిన వారికి సంబంధించి ప్రభుత్వం ఒక పరిష్కారాన్ని కనుక్కుంటుందని అమిత్ షా తెలిపారు. తనకు తెలిసి 85 శాతం మందికిపైగా శరణార్థులకు పత్రాలు ఉన్నాయని వెల్లడించారు.

**1951 లో బంగ్లాదేశ్ జనాభాలో 22 శాతం హిందువులు ఉండగా.. 2011 లో అది 10 శాతానికి తగ్గిపోయిందని తెలిపారు. 1992 లో ఆఫ్ఘనిస్థాన్‌లో 2 లక్షల మంది సిక్కులు, హిందువులు ఉండేవారని.. ప్రస్తుతం అక్కడ 500 మంది మాత్రమే మిగిలిపోయారని వెల్లడించారు. అలాంటి వారు తమ మత విశ్వాసాల ప్రకారం జీవించే హక్కు లేదా అని ప్రశ్నించారు. అఖండ భారత్‌గా ఉన్నప్పుడు వాళ్లు కూడా మన సోదరులు, సోదరీమణులు, తల్లులు అని అమిత్ షా తెలిపారు. ఇక ముస్లింలలో షియా, బలూచ్, అహ్మదీయులు తీవ్రంగా పీడించబడుతున్నారని.. వారి గురించి అడిగిన ప్రశ్నకు అమిత్ షా సమాధానం ఇచ్చారు. ప్రపంచవ్యాప్తంగా ఇలాంటి అన్ని వర్గాలను కలిపి ముస్లిం కూటమిగానే పరిగణిస్తారని వెల్లడించారు. అయితే ముస్లింలు కూడా భారత పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపిన అమిత్ షా.. దాని కోసం రాజ్యాంగంలో ఒక నిబంధన కూడా ఉందని తెలిపారు.**

# కేంద్ర ఎన్నికల కమిషనర్లుగా జ్ఞానేశ్ కుమార్, సుఖ్‌బీర్ సింగ్ సంధూ

ఎన్నికల కమిషనర్లుగా అనూప్ చంద్ర పాండే పదవీ విరమణ, అరుణ్ గోయల్ అనుహ్య రాజీనామాతో కేంద్ర ఎన్నికల సంఘంలో ఏర్పడిన ఖాళీల భర్తీకి కసరత్తు కొలిక్కి వచ్చింది. ప్రధాని నేతృత్వంలో సెలక్షన్ కమిటీ గురువారం భేటీ అయ్యింది. మొత్తం 212 మంది పేర్లలో ఆరుగుర్ని వడపోసి .. చివరకు ఇద్దర్ని ఎంపిక చేశారు. అయితే, దీనిపై ఇంకా అధికారిక ప్రకటన వెలువడాల్సి ఉంది. కానీ, ఇంతలోనే కాంగ్రెస్ ఎంపీ లీక్‌లు ఇవ్వడం గమనార్హం.




కేంద్ర ఎన్నికల సంఘం కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించినట్టు లోక్‌సభలో ప్రధాన ప్రతిపక్ష నేత అధీర్ రంజన్ చౌధరీ గురువారం వెల్లడించారు. ప్రధాని నరేంద్ర మోదీ నేతృత్వంలోని ఎన్నికల కమిషనర్ల నియమాక కమిటీలో అధీర్ రంజన్ చౌధురి సభ్యుడిగా ఉన్నారు. ప్రస్తుతం ప్రధాని ఎన్నికల కమిషనర్‌గా రాజీవ్ కుమార్ కొనసాగుతుండగా.. సహాయ కమిషనర్లుగా సుఖ్‌బీర్ సింగ్ సంధు, జ్ఞానేశ్ కుమార్‌లను నియమించారు. అనూప్ చంద్ర పాండే గత ఫిబ్రవరిలో పదవీ విరమణ చేయగా.. గతవారం మరో కమిషనర్ అరుణ్ గోయెల్ తన పదవికి రాజీనామా చేశారు. కొద్ది రోజుల్లో సార్వత్రిక ఎన్నికలు జరగనుండగా.. అందుకు సంబంధించిన ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. దీంతో ఇద్దరు కమిషనర్ల నియామకం అనివార్యమైంది. కానీ, కొత్త ఎన్నికల కమిషనర్ల ఎంపికపై ప్రభుత్వం నుంచి అధికారిక ప్రకటన రాకముందే.. అధిర్ రంజన్ ఛౌదరీ పేర్లను వెల్లడించడంతో ప్రాధాన్యత సంతరించుకుంది. కొత్త ఎన్నికల కమిషనర్ల నియామకం కోసం న్యాయశాఖ మంత్రి అర్జున్ రామ్ మేఘ్‌వాల్, హోంశాఖ కార్యదర్శి, సిబ్బంది, శిక్షణ వ్యవహారాలశాఖ కార్యదర్శి సభ్యులుగా ఉన్న సెర్చ్ కమిటీ ప్రతిపాదిత పేర్లతో జాబితాను రూపొందించింది.

అనంతరం మోదీ నేతృత్వంలోని ఎంపిక కమిటీ సమావేశమై దీనిపై చర్చించింది. ఇందులో అధీర్‌తో పాటు కేంద్ర హోం మంత్రి అమిత్ షా సభ్యులుగా ఉన్నారు. ఈ భేటీ అనంతరం అధిర్ మీడియాతో మాట్లాడుతూ.. 'కమిటీలో ప్రభుత్వానికే మెజార్టీ ఉంది.. తొలుత నాకు 212 పేర్లను పంపించారు.. సమావేశానికి 10 నిమిషాల ముందు ఆరుగురు పేర్లను వెల్లడించారు. చివరకు పంజాబ్‌కు చెందిన సుఖ్‌బీర్ సింగ్ సంధు, కేరళకు చెందిన జ్ఞానేశ్ కుమార్‌లను ఎంపిక చేశారు. ఇది ఏకపక్షమని నేను చెప్పను. కాకపోతే ఈసీల ఎంపికకు అనుసరిస్తున్న ప్రక్రియలో లోపాలున్నాయి' అని ఆయన వ్యాఖ్యానించారు.

# జమిలీ ఎన్నికలకు జై కొట్టిన కోవింద్ కమిటీ..

ప్రస్తుతం దేశవ్యాప్తంగా జమిలీ ఎన్నికలు అంశంపై తీవ్ర చర్చ జరుగుతోంది. ఒకే దేశం.. ఒకే ఎన్నిక అంటూ ప్రధాని మోదీ గత కొన్నాళ్లుగా తన వాణిని వినిపిస్తూ ఉన్నారు. అయితే, జమిలీ ఎన్నికలు నిర్వహించడం సాధ్యమా అనే చర్చ రాజకీయ వర్గాల్లో ఉంది. ఈ క్రమంలోనే ఒకే దేశం ఒకే ఎన్నికపై కసరత్తు చేసేందుకు కేంద్ర ప్రభుత్వం మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ అధ్యక్షతన కమిటీని నియమించింది. తాజాగా ఈ కమిటీ నివేదిక అందజేసింది. నిర్వహణపై మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని ఏర్పాటైన ఉన్నత స్థాయి కమిటీ కీలక ప్రతిపాదనలు చేసింది. దీనికి సంబంధించిన నివేదికను రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు అందజేసిన కమిటీ.. జమిలీ ఎన్నికలకు జైకొట్టింది. మొదటగా లోక్‌సభ, శాసనసభలకు ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, ఆ తర్వాత వంద రోజుల వ్యవధిలో స్థానిక సంస్థలకు ఎన్నికలు నిర్వహించాలని కోవింద్ కమిటీ సిఫార్సు చేసింది. ఒకవేళ హంగ్ ఏర్పడితే అవిశ్వాస తీర్మానాన్ని ప్రవేశపెట్టాల్సి ఉంటుందని తెలిపింది. అనంతరం మరో ఐదేళ్లకు ఎన్నికలను మళ్లీ నిర్వహించాల్సి ఉంటుందని సూచించింది. తొలిసారి జరిగే జమిలీ ఎన్నికలకు అన్ని రాష్ట్రాల శాసనసభల కాలపరిమితి లోక్‌సభ ఎన్నికల తేదీ నాటికే ముగుస్తుందని స్పష్టం చేసింది. జమిలీ ఎన్నికలు నిర్వహించాలని కమిటీలో ఏకాభిప్రాయం వ్యక్తమైనట్టు పేర్కొంది. జమిలీ ఎన్నికల నిర్వహణ కోసం ముందస్తు ప్రణాళిక ఉండాలని, అందుకు అవసరమైన సామాగ్రి, సిబ్బంది, భద్రతా బలగాలను సిద్ధం చేసుకోవాల్సి ఉంటుందని తెలిపింది. జమిలీ ఎన్నికల ఉమ్మడి ఓటర్ల జాబితా, ఆయా రాష్ట్రాల అధికారులతో కలిసి లోక్‌సభ, అసెంబ్లీ, స్థానిక సంస్థల ఎన్నికలకు ఓటరు ఐడీ కార్డులను రూపొందించాల్సి ఉంటుంది. 'ఒకే దేశం.. ఒకే ఎన్నిక'ల నిర్వహణ ద్వారా పారదర్శకత పెరుగుతుందని కోవింద్ కమిటీ అభిప్రాయపడింది. జమిలీ ఎన్నికల ద్వారా భారతీయుల ఆకాంక్షలు సాకారమవుతాయని, అలాగే, పరిపాలనా వ్యవస్థ వృద్ధి చెందుతుందని నివేదిక పేర్కొంది. దేశంలో ప్రస్తుత ప్రభుత్వ పదవీకాలం ముగిసినప్పుడు లేదా కొన్ని కారణాల వల్ల రద్దైనప్పుడు పార్లమెంటు సభ్యులను ఎన్నుకునే సాధారణ ఎన్నికలు, రాష్ట్ర అసెంబ్లీ ఎన్నికలు వేర్వేరుగా జరుగుతాయి. అయితే, ఒకే దేశం.. ఒకే ఎన్నిక గురించి ప్రదాని నరేంద్ర మోదీ పలు సందర్భాల్లో ప్రస్తావించారు. బీజేపీ ఎన్నికల మేనిఫెస్టో 2024లో జమిలీ ఎన్నికలను చేర్చనున్నట్లు తెలిపారు. ఇక, రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలోని కమిటీలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, రాజ్యసభలో మాజీ ప్రతిపక్ష నేత గులాం నబీ ఆజాద్, ఆర్థిక కమిషన్ మాజీ ఛైర్మన్ ఎన్కే సింగ్, లోక్‌సభ మాజీ సెక్రెటరీ జనరల్ సుభాశ్ కశ్యప్, సీనియర్ న్యాయవాది హరీశ్ సాల్వేలు సభ్యులుగా ఉన్నారు. కాగా, దేశంలో 1967 వరకూ లోక్‌సభ, రాష్ట్రాల అసెంబ్లీలకు ఒకేసారి ఎన్నికలు జరిగాయి. కొన్ని రాష్ట్రాల్లో గడువుకంటే ముందుగానే అసెంబ్లీలు రద్దయ్యాయి. అలాగే, లోక్‌సభ కూడా మొదటిసారి గడువుకు ముందే 1970లో రద్దుకాగా.. 1971లో మధ్యంతర ఎన్నికలు నిర్వహించారు.

ఉత్తేజిత దినపత్రిక

# నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు

**నందవరం మండలంలోని ఇబ్రహీంపురం గ్రామంలో వైయస్ఆర్ సిపి నాయకులు బోయ నరసింహులు గారి కుమారుడు బోయ నాగేష్ వివాహ వేడుకలలో పాల్గొని నూతన వధూవరులను ఆశీర్వదించి,శుభాకాంక్షలు తెలియజేసిన వైయస్ఆర్ సిపి**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మార్చి 6 గురువారం నందవరం మండల కన్వీనర్ శివారెడ్డి గౌడ్, మాజీ బిసి సెల్ నియోజకవర్గ అధ్యక్షులు విరుపాక్షి రెడ్డి,పురుషోత్తం రెడ్డి,ప్రకాష్ రెడ్డి,డీలర్ రాముడు,సక్కరప్ప,శివారెడ్డి,బోయ బందేశ్,బోయ తిక్కన్న,చిన నరసింహులు ,హనుమంతు ,ఓంకార్,నాయకులు,కార్యకర్తలు తదితరులు.

# మార్చి 8 నుండి తుడా టవర్స్ కి వేలంకు అన్ని ఏర్పాట్లు పూర్తి .

**తుడా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య**

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 06.**



తిరుపతి నగరంలోని అన్నమయ్య కూడలి వద్ద తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ నిర్మిస్తున్న తుడా టవర్స్ కి మార్చి 8 వ తేదీ నుండి వేలం నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు పూర్తి చేశామని ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య తెలిపారు. గురువారం ఉదయం నిర్మాణంలో ఉన్న తుడా టవర్స్ ని ఇంజినీరింగ్ అధికారులతో పరిశీలించి, వేలం నిర్వహణపై తుడా కార్యాలయంలో అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉపాధ్యక్షులు ఎన్.మౌర్య మాట్లాడుతూ తిరుపతి నగరంలోని రాయలచెరువు రోడ్డులో తిరుపతి పట్టణాభివృద్ధి సంస్థ తుడా టవర్స్ ప్రజలందరికీ అందుబాటులో ఉండేలా 3.6 ఎకరాల స్థలంలో నిర్మిస్తున్నామని అన్నారు. ఇందులో గ్రౌండ్ ఫ్లోర్ తో పాటు 13 అంతస్థులలో తుడా టవర్స్ నిర్మాణం జరుగుతోందని అన్నారు. గ్రౌండ్, ఒకటవ అంతస్థుల్లో 27 దుకాణాలతో వాణిజ్య సముదాయాలు, రెండు, మూడు, నాలుగు అంతస్థులలో ఆఫీస్ ల వినియోగానికి, మిగిలిన అంతస్థుల్లో నివాస యోగ్యంగా 2,3,4 బెడ్ రూమ్ ఫ్లాట్స్ నిర్మిస్తున్నామని తెలిపారు. నివసించేందుకు 230 ఫ్లాట్లు ఉంటాయని, అందులో 46 డబుల్ బెడ్ రూమ్స్, 152 ట్రిబుల్ బెడ్ రూమ్స్, 32 నాలుగు బెడ్ రూమ్స్ ఫ్లాట్స్ ఉంటాయని అన్నారు. మార్చి 8 వ తేదీ 2,3 అంతస్తులకు, 9వ తేదీ 4,5, అంతస్తులకు, 10 వ తేదీ 6, 7 అంతస్తులకు, 11 వ తేదీ 8,9 అంతస్తులకు, 12 వ తేదీ 10, 11 అంతస్తులకు ఉదయం 10 నుండి 1 గంటల వరకు, మధ్యాహ్నం 2 నుండి సాయంత్రం 6 గంటల వరకు వేలం నిర్వహిస్తామని అన్నారు. తుడా టవర్స్ నందు మోడల్ ఫ్లాట్, గ్యాలరీ ఏర్పాటు చేశామని చూడొచ్చని అన్నారు. ప్రైవేట్ నిర్మాణాలకు దీటుగా నాణ్యమైన మెటీరియల్ ఇందులో వినియోగించామని అన్నారు. ఈ తుడా నగరంలో మధ్యలో ఉండడం వలన ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని అన్నారు. ఈ పరిశీలన, సమావేశంలో కార్యదర్శి వెంకటనారాయణ, సూపరింటెండెంట్ ఇంజినీర్ కృష్ణారెడ్డి, ఈఈ రవీంద్ర, తదితరులు ఉన్నారు.

# అన్నప్రసాదాలలో అదనంగా 'వడ' ప్రసాదంను పంపిణీ చేసిన టిటిడి ఛైర్మన్

**తిరుమల,ఉత్తేజిత ప్రతినిధి, మార్చ్ 06.**



తిరుమలలోని తరిగొండ వెంగమాంబ అన్న ప్రసాద భవనంలో గురువారం టీటీడీ ఈవో శ్రీ జె.శ్యామలరావు, అదనపు ఈవో శ్రీ సి.హెచ్.వెంకయ్య చౌదరిలతో కలిసి టిటిడి ఛైర్మన్ భక్తులకు వడ వడ్డింపు కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ, తాను బాధ్యతలు స్వీకరించిన తర్వాత అన్న ప్రసాదం మెనూలో భక్తులకు అదనంగా ఒక పదార్థం వడ్డించాలని ఆలోచన కలిగిందన్నారు. ఈ విషయాన్ని సీఎం శ్రీ నారా చంద్రబాబు నాయుడు దృష్టికి తీసుకెళ్లగా ఆయన అంగీకారంతో వడల వడ్డింపు కార్యక్రమాన్ని ఈరోజు నుండి ప్రారంభించామన్నారు.ఇప్పటికే భక్తులకు నాణ్యమైన దినుసులతో భక్తులకు రుచికరమైన అన్న ప్రసాదాలు అందిస్తున్నట్లు టీటీడీ చైర్మన్ శ్రీ బీ.ఆర్.నాయుడు తెలియజేశారు.భక్తులకు పంపిణీ చేసే వడ తయారీలో శెనగపప్పు, పచ్చిమిర్చి, అల్లం, కరివేపాకు, కొత్తిమీర, పొదీన, సోంపును ఉపయోగించనున్నారు. అన్న ప్రసాద కేంద్రంలో ఇకపై ప్రతిరోజూ ఉదయం 10.30 గంటల నుండి సాయంత్రం 04 గంటల వరకు 35 వేల వడలను భక్తులకు వడ్డించనున్నట్లు తెలిపారు. భవిష్యత్తులో ఈ సంఖ్యను మరింతగా పెంచి భక్తులకు రుచికరమైన భోజనం అందిస్తామని తెలియజేశారు.ఈ కార్యక్రమంలో టిటిడి బోర్డు సభ్యులు శ్రీ శాంతా రామ్, డిప్యూటీ ఈవోలు శ్రీ లోకనాథం, శ్రీ రాజేంద్ర, క్యాటరింగ్ ప్రత్యేక అధికారి శ్రీ శాస్త్రి, ఇతర అధికారులు పాల్గొన్నారు.

## ఎస్ డి పి ఐ ఆధ్వర్యంలో నిరుపేద ముస్లింలకు సేహరి కిట్ కానుక ఖురైషీ ఫంక్షన్ హాల్ నందు SDPI PARTYఆధ్వర్యంలో

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిది**



ఎమ్మిగనూరు మార్చి 6 గురువారం పట్టణం నిరుపేద ముస్లింలకు ఒక నెలకు సరిపడ సరుకులు అందించడం జరిగింది కిట్ విలువ 3000 రూపాయలు అదేవిధంగా 30 కిట్ స్ విలువ 90 వేల రూపాయలు విలువ చేసే సామాగ్రి పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మిగనూరు మున్సిపల్ కమిషనర్ గంగిరెడ్డి మరియు సిపిఐ పట్టణ కార్యదర్శి రంగన్న గవర్నమెంట్ ఖాజి హోఫిజ్ అతా ఉల్లాహ్ %ాణూ×% జిల్లా అధ్యక్షులు ఎస్ అబ్దుల్ షూకూర్ మరియు యెమ్మిగనూరు టౌన్ ప్రసిడెంట్ హుస్సేన్ భాష మరియు కార్యకర్తలందరూ పాల్గొన్నారు

# పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన అభివృద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలి : జిల్లా కలెక్టర్ డా ఎస్ వెంకటేశ్వర్

**తిరుపతి, ఉత్తేజిత ప్రతినిధి,మార్చి 6:**



పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా పురోగతిలో ఉన్న పనులను వేగవంతం చేసి త్వరితగతిన పనులు పూర్తి చేసేలా ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని, ఎలాంటి అలసత్వం సహించేది లేదని జూమ్ మీటింగ్ ద్వారా డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్ తో కలిసి జిల్లా కలెక్టర్ డాక్టర్ వెంకటేశ్వర్ ఎస్ సంబంధిత అధికారులను ఆదేశించారు.గురువారం ఉదయం స్థానిక కలెక్టరేట్ నుండి పంచాయతీ రాజ్, డ్వామా, ఎంపిడిఒలు, సంబందిత అధికారులతో పల్లె పండుగలో భాగంగా మంజూరైన సిసి రోడ్లు పనుల పురోగతి పై వర్చువల్ విధానంలో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం అత్యంత ప్రతిష్టాత్మకంగా అమలు చేస్తున్న పల్లె పండుగ కార్యక్రమంలో భాగంగా చేపట్టిన గ్రామ అభివృద్ధి పనులు, సీసీ రోడ్లు పనులపై పురోగతి చూపాలని, అలసత్వం వహిస్తే చర్యలు తప్పవని హెచ్చరించారు. లక్ష్యం మేరకు సి సి రోడ్ల నిర్మాణం పనులను త్వరితగతిన వేగవంతం చేసి నిర్దేశించిన సమయంలోపు పనులు పూర్తి చేయాలని అన్నారు. అధిక మండలాలు లక్ష్య సాధనలో వెనుకబడి ఉన్నాయని పురోగతి చూపించాలని ఆదేశించారు. పంచాయతీరాజ్ ఇంజినీరింగ్ అధికారులు, డ్వామా అధికారులు సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు.

ఈ సమావేశంలో డ్వామా పిడి శ్రీనివాస ప్రసాద్, పంచాయితీ రాజ్ ఇంజినీరింగ్ ఈఈ, డిఈ లు, ఏఈ లు, ఎంపిడిఓ లు, ఎ పి ఓ లు పాల్గొన్నారు.

# ప్రమాద బారిన పడిన జర్నలిస్టు కు APUWJ సహాయం

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు,లిమార్చి 6 గురువారంఇటీవల రోడ్ ప్రమాదంలో గాయపడిన మిత్రుడు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా ఉపాధ్యక్షుడు జాలవాడి బాషా ను ఐజేయూ జాతీయ సమితి సభ్యులు నాగరాజు, ఏపీయూడబ్ల్యూజే జిల్లా అధ్యక్షుడు ఈ.ఎన్.రాజు, ఎమ్మిగనూరు తాలూకా అధ్యక్షుడు బీ శ్రీనివాస్ నాయుడు, పత్తికొండ అధ్యక్షుడు బీ సాలు రంగడు, ఎమ్మిగనూరు నాయకులు ఈరన్న, వెంకటేష్, నరసింహులు తదితరులు ఆయన నివాసానికి వెళ్లి పరామర్శించడం జరిగింది. త్వరగా కోలుకొని యూనియన్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొనాలని కోరడం జరిగింది. అనంతరం వైద్య ఖర్చుల కోసం APUWJ ఎమ్మిగనూరు కమిటీ ఆధ్వర్యంలో రూ.5 వేలు ఆర్థిక సహాయం అందజేయడం జరిగింది.

# జనసేనాధినేత, డిప్యూటీ సీఎం ను విమర్శించే నైతిక హక్కు జగన్ మోహన్ రెడ్డి కి లేదు... ఖబడ్దార్ జగన్ మోహన్ రెడ్డి".!

**తాలూకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు**

**ఎమ్మిగనూరు**

**కర్నూలు జిల్లా ఉత్తేజిత ప్రతినిధి**



ఎమ్మిగనూరు మార్చి 6 గురువారం పట్టణంలోని ఎంపిడిఓ కార్యాలయ ఆవరణలో తాలూకా జనసేన పార్టీ నాయకులు బి సి నాగరాజు పత్రికా ముఖంగా మాట్లాడుతూ మాజీ ముఖ్యమంత్రి, వైసిపి అధ్యక్షులు జగన్ మోహన్ రెడ్డి మీరు కోడి కత్తికి ఎక్కువ, గొడ్డలికి తక్కువ, ఖైదీకి ఎక్కువ, చిప్పకూటికి తక్కువ... మీకు మా జనసేనాధినేత, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే నైతిక హక్కు లేదు, ఎందుకంటే మీకు ప్రజలు ఎలా బుద్ధి చెప్పారో ఈ ఎన్నికల్లో చూశారని, ముఖ్యంగా మీ అహంకార పూరిత, అసమర్థ, చేతకాని, అబద్దాలకోరు, అతి చేష్టలు, గూండాగిరి, అరాచకాల, అవినీతి పాలన పై ఓటు అనే ఆయుధంతో ప్రజలు తగిన గుణపాఠం చెప్పినందుకు మీ మతిభ్రమించిన పిచ్చి కుక్క మాటలు మాట్లాడుతున్నారని, మిమ్మల్ని నమ్ముకున్న మీ పార్టీ నాయకులు, కార్యకర్తలు వారిని వారు ఎలా కాపాడుకోవాలో అర్థం కాక పెద్ద ఎత్తున ఆందోళనకు గురవుతున్నారని తెలిపారు, కనీసం అసెంబ్లీ కూడా వెళ్లి ప్రజల గొంతు వినిపించని నిన్ను రాబోయే రోజుల్లో కూడా మిమ్ములను ప్రజలు విశ్వసించరని, కావున కనీసం ప్రతిపక్ష హోదా కూడా దక్కించుకోలేని మీరు మా జనసేనాధినేత, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారిని విమర్శించే నైతిక హక్కు లేదని ముమ్ముందు మీరు మీ వైఖరిని మార్చుకోవాలని లేనిపక్షంలో తగిన గుణపాఠం చవి చూడాల్సి వస్తుందని హెచ్చరించారు,

ఒ పార్టీ అధ్యక్షుడు, మాజీ సీఎం అయి ఉండి ఇలాంటి పిచ్చికూతలు కూయడానికి సిగ్గు ఉండాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పలువురు జనసైనికులు పాల్గొన్నారు.

# రైతు ఇంట డాక్టర్ పట్టా




**బేతంచెర్ల : ఉత్తేజిత ప్రతినిధి**

మండల పరిధిలోని ఎంబాయి గ్రామానికి చెందిన వెంకటేశ్వర్లు గౌడ్,వెంకటేశ్వరమ్మ,దంపతుల వృత్తిరీత్యా వ్యవసాయ కుటుంబం.వీరికి ముగ్గురు కుమారులు.మూడవ కుమారుడు తరుణ్ కుమార్ గౌడ్,ఎంబీబీఎస్ పూర్తి చేసి ఇటీవలే డాక్టరేట్ పట్టాను పొందాడు.ఇతను ఎంబాయి జిల్లాపరిషత్ ఉన్నత పాఠశాలలో పదవ తరగతి వరకు,కర్నూలు శ్రీచైతన్య కాలేజీ ఇంటర్ వరకు చదివి,నీట్ లోమెరుగైన ర్యాంకు రావడం తో అనంతపురం మెడికల్ కాలేజీలోఎంబిబిఎస్ పూర్తి చేశాడు.గ్రాడ్యుయేషన్ డే సందర్భంగా జిల్లా కలెక్టర్ వినోద్ కుమార్,మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ మాణిక్యరావు,ఆస్పత్రి సూపరింటెండెంట్ వెంకటేశ్వరరావు చేతుల మీదుగా డాక్టర్ పట్టాను అందుకున్నారు.ఈ సందర్భంగా గ్రామస్తులు,మిత్రులు డాక్టర్ తరుణ్ కుమార్ గౌడ్ ను అభినందించారు.

# బీమా పాలసీలపై జివస్టీ దందా !

పార్లమెంట్ బడ్జెట్ సమావేశాల తొలిదశ ముగిసింది. మలిదశ సమావేశాలు మార్చి పదినుంచి పక్షం రోజులు జరుగనున్నాయి. ఇవే అత్యంత కీలకమైన రోజులు. విపక్షానికి ఇది నిజంగా పరీక్షాకాలం. వారు అనేకానేక సమస్యలను లేవనెత్తడానికి అవకాశం కొనితెచ్చుకోవాలి. గొడవలతో బాయ్‌కాట్లతో సమస్యలు పరిష్కారం కావు. ఇందులో అత్యంత ప్రధానమైనది జివస్టీ అని గుర్తించాలి. జివస్టీతో పేద, మధ్య తరగతి ప్రజలు ఎదుర్కొంటున్న బాదుళ్లను చర్చించాలి. ఎందుకంటే అధికార పార్టీ కాబూలీవాలాల లాగా వసూళ్లకు తెగిస్తోంది. పదేళ్లుగా పోరాటం చేస్తే..ఆదాయపు పన్నును 12 లక్షలకు చేర్చినా అందులోనూ మెలికలే పెట్టారు. మధ్యతరగతి ప్రపజలపై తీవ్ర ప్రభావం చూపుతున్న ఆర్థిక అంశాలపై పార్లమెంట్‌లో చర్చించడం లేదు. ప్రతిపక్ష కాంగ్రెస్ పార్టీ కూడా కేవలం రాజకీయ ప్రయోజనాలు ఆశించి మాత్రమే తమ వాదనలు చేస్తోంది. బిజెపి ఎంపిలు కూడా ప్రజలు పడుతున్న ఇబ్బందులను దృష్టి పెట్టుకోవడం లేదు. కుక్కిన పేనుల్లా మోడీ ముందు మోకరిల్లుతున్నారు. ఆహా మోడీ..ఓహో మోడీ అంటూ భజనలు చేయడానికే సమయం కేటాయిస్తున్నారు. ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలపై ఎక్కడా చర్చ చేయడం లేదు. ఎవరైనా చర్చించినా దానిని పట్టించుకోవడం లేదు. అంతెందుకు ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ఎదురుదాడితో విపక్షాల గొంతు నొక్కే ప్రయత్నం చేస్తున్నారు. జివస్టీపై గత పార్లమెంట్ సమావేశాల్లో ఆమె చేసిన ఎదురుదాడి ప్రసంగమే ఇందుకు నిదర్శనం. జీవిత, ఆరోగ్య బీమా పాలసీల ప్రీమియంలపై కేంద్ర ప్రభుత్వ 18 శాతం జిఎస్‌టి విధించడం అత్యంత దుర్మార్గం. ఆపద వచ్చినప్పుడు ప్రజలకు అండగా నిలవాల్సిన ప్రభుత్వం ఆ కష్టాన్ని సైతం ఖజానాను నింపుకోవడానికి మార్గంగా చూడటం అమానుషం! సొంత పార్టీ నుండే వ్యతిరేకత వ్యక్తమవుతున్నా, సీనియర్ నేతలే ఈ నిర్ణయాన్ని తప్పు పడుతున్నా మోడీ ప్రభుత్వం మాత్రం కష్టకాలంలోనూ ప్రజల మూలుగులను పీల్చి పిప్పి చేయాలనే భావిస్తోంది. అందుకే ప్రతిపక్షాలు కేంద్ర ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయాన్ని టాక్స్ టెర్రరిజంగా అభివర్ణిస్తున్నాయి. జిఎస్‌టిలో వివిధ వస్తువులు, సేవలపై సున్నా నుండి గరిష్టంగా 28 శాతం వరకు పన్నులు విధించవచ్చు. ఈ పట్టికలో చివరి నుండి రెండవ స్థానంలో ఉన్న 18 శాతం జిఎస్‌టిని బీమాపై పాలసీలపై విధిస్తున్న కేంద్రం బంగారం పై మూడు శాతం, వజ్రాలపై 0.25 శాతం మాత్రమే పన్ను వసూలు చేస్తుండటం గమనార్హం. కొన్ని సంవత్సరాలుగా బీమా కంపెనీలు రకరకాల కారణాలు చెబుతూ ప్రీమియం మొత్తాలను ఇష్టా రాజ్యంగా పెంచుతున్నాయి. ఈ పెంపును నియంత్రించే ప్రయత్నాన్ని కేంద్ర ప్రభుత్వం ఇప్పటివరకు చేయలేదు. రెండు సంవత్సరాల క్రితం 22 సంవత్సరాలున్న ఒక వ్యక్తి ఐదు లక్షల రూపాయల బీమా మొత్తానికి పది వేల రూపాయలు ప్రీమియంగా చెల్లించే పరిస్థితి ఉంటే, గతేడాది ఆ ప్రీమియం 15 వేల రూపాయలకు చేరింది. ఇదే తలకు మించిన భారంగా మారుతుండటంతో అనేక మంది తమ పాలసీలను రద్దు చేసుకుం టున్నారు. ఇప్పుడు 18 శాతం జిఎస్‌టి విధించడంతో కేంద్ర ప్రభుత్వ నిర్ణయంపై సర్వత్రా ఆగ్రహావేశాలు వ్యక్తం అవుతున్నాయి. గతంలో కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కూడా దీనిని లేవనెత్తినా..ఆయనను ఈగలాగా తీసిపారేశారు. ఆయన సూచనలకు విలువనివ్వలేదు. దీంతో పాలసీలపై పడే భారం మరింత పెరుగుతుం దన్న ఆందోళనలు వ్యక్తమవుతున్నాయి.

# రికార్డు బ్రేక్ చేయనున్న నిర్మలమ్మ

## వరుసగా ఎనిమిదోసారి..

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు.

ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ మరో సరికొత్త రికార్డు సృష్టించబోతున్నారు ప్రస్తుత ఆర్థిక సంవత్సరాని (2025-26)కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను రేపు నిర్మలమ్మ పార్లమెంట్‌లో ప్రవేశపెట్టనున్న విషయం తెలిసిందే. వరుసగా ఎనిమిదో సారి కేంద్ర బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించనున్నారు. తద్వారా వరుసగా ఎనిమిదిసార్లు పార్లమెంటులో కేంద్ర బడ్జెట్ ప్రవేశ పెట్టిన మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పనున్నారు.

నిర్మలమ్మ ఇప్పటికే ఒక తాత్కాలిక బడ్జెట్, ఏడు పూర్తిస్థాయి బడ్జెట్‌లు సమర్పించిన విషయం తెలిసిందే. రేపు అంటే ఫిబ్రవరి ఒకటో తేదీన సమర్పించే బడ్జెట్ ఎనిమిదవది. ఈ బడ్జెట్‌తో వరుసగా ఎనిమిదోసారి బడ్జెట్‌ను సమర్పించిన ఆర్థిక మంత్రిగా నిర్మలమ్మ రికార్డు సృష్టించనున్నారు. ఈ బడ్జెట్‌తో మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 10 బడ్జెట్‌ల రికార్డుకు నిర్మలమ్మ చేరువకాను న్నారు. మాజీ ప్రధాని మొరార్జీ దేశాయ్ 1959-1964 మధ్య ఆర్థిక మంత్రిగా ఉన్న సమయంలో మొత్తం 6 బడ్జెట్‌లు, 1967-69 మధ్య 4 బడ్జెట్‌లు సమర్పించారు. మాజీ ఆర్థిక మంత్రులు పి చిదంబరం 9 బడ్జెట్‌లు, ప్రణబ్ ముఖర్జీ 8 బడ్జెట్‌లను సమర్పించారు. అయితే, ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ హయాంలో వరుసగా ఎనిమిది బడ్జెట్‌లను ప్రవేశ పెట్టిన ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ రికార్డు సృష్టించబోతున్నారు. అంతేకాదు మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారథ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు. గతేడాది సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో తాత్కాలిక బడ్జెట్ పార్లమెంటుకు సమర్పించారు. ఆ తర్వాత లోక్‌సభ ఎన్నికల అనంతరం 2024-25కి సంబంధించిన పూర్తి స్థాయి బడ్జెట్‌ను ప్రవేశపెట్టారు. వరుసగా ఏడవ సారి బడ్జెట్‌ను పార్లమెంట్‌కు సమర్పించారు. ఇప్పుడు ఎనిమిదోసారి బడ్జెట్ ప్రవేశపెట్టి రికార్డు నెలకొల్పనున్నారు. కాగా, మోదీ తొలి విడుత మంత్రి వర్గంలో (2014) పరిశ్రమలు, వాణిజ్యశాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్ బాధ్యతలు చేపట్టారు. 2017లో కీలకమైన రక్షణ శాఖ బాధ్యతలు అప్పగించారు. ఆ తర్వాత 2019లో రెండోసారి ప్రధాని మోదీ ఎన్నికైన తర్వాత ఏర్పాటైన కేంద్ర మంత్రి వర్గంలోనూ చోటు దక్కించుకున్న నిర్మలా సీతారామన్‌కు అత్యంత కీలకమైన ఆర్థికశాఖను అప్పగించారు నరేంద్రమోదీ. నాటి నుంచి దేశీయ ఆర్థిక రంగంలో మలి విడుత ఆర్థిక సంస్కరణలను పరుగులెత్తించారు. కేంద్ర మంత్రివర్గంలో మూడోసారి వరుసగా చోటు దక్కించుకున్న ఏకైక మహిళా నాయకురాలిగా నిర్మలా సీతారామన్ రికార్డు నెలకొల్పారు.



**మోదీ హయాంలో అత్యధిక బడ్జెట్‌లను సమర్పించిన మంత్రిగా కూడా నిలవనున్నారు. 2019లో నరేంద్రమోదీ సారథ్యంలో రెండో దఫా కేంద్ర ప్రభుత్వం ఏర్పాటైనప్పటి నుంచి 2019-20 ఆర్థిక సంవత్సరం నుంచి 2023-24 ఆర్థిక సంవత్సరం వరకూ వరుసగా ఐదు పూర్తి స్థాయి బడ్జెట్లను కేంద్ర ఆర్థిక మంత్రిగా నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టారు.**

# పార్లమెంట్ ముందుకు ఆర్థిక సర్వే..

పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు.

కేంద్ర బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం ప్రారంభమయ్యాయి. కేంద్రంలో ఎన్డీయే సర్కార్ మూడోసారి సంపూర్ణ బడ్జెట్ ప్రవేశపెట్టబోతోంది. శనివారం ప్రస్తుత ఆర్థిక సంవత్సర (2025-26) బడ్జెట్‌ను సమర్పించనుంది. ఈ నేపథ్యంలో పార్లమెంట్‌లో బడ్జెట్ సమర్పించడానికి ముందు 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన ఆర్థిక సర్వేను 2024-25) కేంద్ర మంత్రి నిర్మలా సీతారామన్ ఉభయసభల్లో ప్రవేశపెట్టారు. ఉభయసభలను ఉద్దేశించి రాష్ట్రపతి ప్రసంగం అనంతరం ఆమె ఆర్థిక సర్వేను పార్లమెంట్‌కు సమర్పించారు.

గత సంవత్సర కాలంలో దేశ ఆర్థిక పనితీరును.. రాబోయే సంవత్సరంలో ఆర్థికంగా ఎదురయ్యే సవాళ్లను ముందుగానే అంచనా వేసి చెప్పేదే ఆర్థిక సర్వే. ఏటా దీని ఆధారంగానే కేంద్ర బడ్జెట్ రూపకల్పన ఉంటుంది. ఆర్థిక మంత్రిత్వశాఖ రూపొందించే ఈ సర్వే రానున్న రోజుల్లో దేశం ముందున్న సవాళ్లు, వాటిని ఎదుర్కోవడానికి తీసుకోవాల్సిన చర్యలను ముందుగానే అంచనా వేసి పలు సూచనలను చేస్తుంది.

దేశ ఆర్థిక వ్యవస్థ ఏ విధంగా ఉందనే విషయాన్ని స్పష్టంగా తెలియజేస్తుంది. కేవలం దేశ ఆర్థిక పరిస్థితులను తెలియజేయడమే కాకుండా.. ప్రధాన రంగాలైన వ్యవసాయం, పారిశ్రామికోత్పత్తి, మౌలిక సదుపాయాలు, ఎగుమతి దిగుమతులు, విదేశీ మారక నిల్వలు, నగదు చలామణి, ఉద్యోగాలు, ధరల పెరుగుదల వంటి అంశాలను కూడా వివరిస్తుంది. ప్రభుత్వ విధాన నిర్ణయాలు, వాటివల్ల కలుగుతున్న ఫలితాలను కూడా విశ్లేషిస్తుంది. బడ్జెట్‌కు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడం ఎన్నో ఏళ్లుగా ఆనవాయితీగా వస్తోంది. 1950-51 నుంచి యూనియన్ బడ్జెట్ తోపాటు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెట్టే వారు. అయితే, 1960వ దశకం నుంచి కేంద్ర బడ్జెట్ సమర్పించడానికి ఒక రోజు ముందు ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశ పెడుతున్నారు.

# పద్దుకు వేళాయెరా..



మరికొద్ది గంటల్లో కేంద్ర బడ్జెట్ ఆవిష్కృతం కానున్నది. వచ్చే ఆర్థిక సంవత్సరానికి (2025-26)గాను పార్లమెంట్‌లో శనివారం కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను ప్రవేశపెట్టబోతున్నారు. ఎప్పట్లాగే ఈసారీ సమాజంలోని ఆయా వర్గాలు, ముఖ్యంగా మధ్యతరగతి ప్రజానీకం, సగటు ఉద్యోగులు పద్దుపై బోలెడు ఆశలు, అంచనాలు పెట్టుకున్నారు. ప్రధానంగా వ్యక్తిగత ఆదాయ పన్నుకు సంబంధించి ఊరటనివ్వాలని పెద్ద ఎత్తున కోరుతున్నారు. మరి వాటిని మోదీ సర్కారు ఏ మేరకు నెరవేరుస్తుందో చూడాలి. ఇక రాబో యే బడ్జెట్‌పైనున్న టాప్-10 అంచనాలివే..

### ఐటీ శ్లాబులు-రేట్లు

కొత్త, పాత వ్యక్తిగత ఆదాయ పన్ను (ఐటీ) విధానాల్లో శ్లాబులు, రేట్లను మార్చాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుకుంటున్నారు. అయితే ఐదేండ్ల కిందట కొత్త ఆదాయ పన్ను విధానాన్ని తీసుకొచ్చిన మోదీ సర్కారు.. అప్పట్నుంచి పాత ఆదాయ పన్ను విధానం జోలికే వెళ్లడం లేదు. కొత్త విధానాన్ని మరింత ఆకర్షణీయంగా మార్చడానికే ప్రతీ బడ్జెట్‌లో సవరణలు చేస్తూ వస్తున్నది. దీంతో ఈసారి కొత్తదానిలో వార్షిక ఆదాయం రూ.20 లక్షలు, అంతకుమించి ఉంటేనే 30 శాతం పన్ను వేయాలన్న డిమాండ్లు భారీగా వినిపిస్తున్నాయి. ప్రస్తుతం రూ.15 లక్షలు దాటితే 30 శాతం పన్ను పడుతున్నది. అలాగే రూ.12-15 లక్షల శ్లాబుపై వర్తిస్తున్న 20 శాతం పన్నును 15 శాతానికి కుదించి.. కొత్తగా రూ.10-15 లక్షల శ్లాబును తీసుకురావాలని కోరుతున్నారు.

### స్టాండర్డ్ డిడక్షన్

కొత్త ఆదాయ పన్ను విధానంలో స్టాండర్డ్ డిడక్షన్‌ను లక్ష రూపాయలకు పెంచాలని పన్ను చెల్లింపుదారులు కోరుతున్నారు. పెంచితే మరింత మంది ట్యాక్స్‌పేయర్స్ కొత్త విధానంలోకి వచ్చే వీలుందని నిపుణులూ చెప్తున్నారు. ఇక కిందటి బడ్జెట్‌లో రూ.50వేల నుంచి రూ.75వేలకు పెంచిన విషయం తెలిసిందే. మరోవైపు పాత పన్ను విధానంలోనూ స్టాండర్డ్ డిడక్షన్‌ను రూ.75వేలకు పెంచాలన్న డిమాండ్లు వస్తున్నాయి.

### పన్ను మినహాయింపు

కొత్త ఆదాయ పన్ను విధానంలో ఇప్పుడు వార్షిక ఆదాయం రూ.3 లక్షలదాకా ఉంటే ఎలాంటి పన్ను లేదు. అయితే దీన్ని రూ.5 లక్షలకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇక పాత ఆదాయ పన్ను విధానంలోనూ ఈ పన్ను మినహాయింపు పరిమితిని ప్రస్తుతమున్న రూ.2.5 లక్షల నుంచి 3 లక్షలకు పెంచాలన్న డిమాండ్లు వినిపిస్తున్నాయి.

### ఆదాయ పన్ను రిబేటు

ప్రస్తుతం వ్యక్తిగతంగా పన్ను సహిత ఆదాయం ఏటా రూ.7 లక్షలదాకానే ఉంటే పూర్తిగా ట్యాక్స్ రిబేటుకు వీలుంటున్నది. అయితే దీన్ని ఈసారి బడ్జెట్‌లో రూ.10 లక్షలకు పెంచాలని ట్యాక్స్‌పేయర్స్ కోరుతున్నారు. కొత్త ఆదాయ పన్ను విధానంలో రావాలని కోరుతున్న ఈ మార్పుతో మధ్యతరగతి వర్గాలకు పెద్ద ఊరట లభిస్తుందని చెప్తున్నారు. వినిమయ శక్తి కూడా పెరిగి మార్కెట్‌కు కొత్త ఉత్సాహం వస్తుందనీ నిపుణులు పేర్కొంటున్నారు.

### సెక్షన్ 80సీ

కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ పొదుపు, పెట్టుబడులను ప్రోత్సహించేందుకు ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80సీ ప్రయోజనాలను తేవాలని పలువురు ఎక్స్‌పర్ట్స్ సూచిస్తున్నారు. ప్రస్తుతం పాత ఆదాయ పన్ను విధానంలో సెక్షన్ 80సీ కింద ఏటా గరిష్ఠంగా రూ.1.5 లక్షలదాకా పన్ను మినహాయింపులను ట్యాక్స్‌పేయర్స్ క్లెయిం చేసుకోవచ్చన్న సంగతి విదితమే. ఇదిలావుంటే దీన్ని రూ.2 లక్షలకు పెంచాలని పాత ఆదాయ పన్నును ఎంచుకొంటున్నవారూ డిమాండ్ చేస్తున్నారు.

### ఎన్‌పీఎస్‌కు ప్రోత్సాహకాలు

నేషనల్ పెన్షన్ సిస్టమ్ (ఎన్‌పీఎస్)ను మరింత మంది ఎంచుకొనేలా ఈ బడ్జెట్‌లో పలు నిర్ణయాలు, ప్రోత్సాహకాలు ఉండొచ్చని ఆర్థిక నిపుణులు అంచనా వేస్తున్నారు. దీనికి పూర్తిగా పన్ను మినహాయింపును కల్పించవచ్చని, పాత ఆదాయ పన్ను విధానంలో ఉన్నట్టుగానే.. కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ ఎన్‌పీఎస్‌కు రూ.50వేలదాకా అదనపు పన్ను ప్రయోజనాలను కల్పించవచ్చని చెప్తున్నారు.

### హెచ్‌ఆర్‌ఏ ప్రయోజనాలు

మెట్రోపాలిటన్ ప్రాంతాలకుతోడు ద్వితీయ శ్రేణి నగరాల్లో ఉంటున్నవారికీ హౌజ్ రెంట్ అలవెన్స్ (హెచ్‌ఆర్‌ఏ) ప్రయోజనాలు అందేలా ఈసారి బడ్జెట్‌లో చర్యలుంటాయని అంచనా. బేసిక్ సాలరీలో 40 శాతానికి బదులుగా 50 శాతానికి హెచ్‌ఆర్‌ఏ మినహాయింపుల్ని పెంచవచ్చని చెప్తున్నారు.

### సెక్షన్ 80డీ

పెరిగిన ఖర్చుల దృష్ట్యా ఆరోగ్య బీమా ప్రీమియంలూ పెరిగిపోతున్నాయి. సమగ్ర కవరేజీ కోసం మరింత ఖర్చు చేయాల్సిన పరిస్థితి పాలసీదారులకు వచ్చింది. దీంతో కొత్త ఆదాయ పన్ను విధానంలో ఆరోగ్య బీమా కోసం చేసే ప్రీమియం చెల్లింపులపై ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80డీ కింద ఉండే ప్రయోజనాలను వర్తింపజేయాలని కోరుతున్నారు.

### సెక్షన్ 80జీ/80టీటీఏ

స్వచ్ఛంద సంస్థలకు విరాళాలు పెరిగేలా, బ్యాంకుల్లో పొదుపును ప్రోత్సహించేలా ఆదాయ పన్ను చట్టంలోని సెక్షన్ 80జీ/సెక్షన్ 80టీటీఏ ప్రయోజనాలను కొత్త ఆదాయ పన్ను విధానంలోనూ అమలుపర్చవచ్చని అంచనా.

### గృహ రుణగ్రహీతల కోసం..

నిర్మాణ రంగానికి ఊతమిచ్చేలా స్థిరాస్తి కొనుగోలుదారులకు వివిధ రకాల పన్ను ప్రయోజనాలను బడ్జెట్‌లో ప్రకటిస్తారని అంచనాలున్నాయి. ఇందులో భాగంగానే గృహ రుణగ్రహీతలకు అసలు, వడ్డీ చెల్లింపులపై పన్ను మినహాయింపులను పెంచే అవకాశాలు కనిపిస్తున్నాయి. రూ.2 లక్షలదాకా పన్ను ప్రయోజనాలను ట్యాక్స్‌పే యర్స్ క్లెయిం చేసుకోవచ్చు. అయితే దీన్ని రూ.3 లక్షలకు పెంచవచ్చని అంటున్నారు. అలాగే ఆదాయ పన్ను రిటర్ను (ఐటీఆర్)ల ప్రక్రియను సులభతరం చేయవచ్చని కూడా చెప్తున్నారు.

# ఆలయాల్లో వీఐపీ దర్శనాలు రద్దు చేయాలని సుప్రీంలో పిల్..



దేశవ్యాప్తంగా ఉన్న దేవాలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించడాన్ని రద్దు చేయాలని దేశ అత్యున్నత న్యాయస్థానం అయిన సుప్రీంకోర్టులో తాజాగా ఒక ప్రజా ప్రయోజన వ్యాజ్యం దాఖలైంది. అయితే దీనిపై విచారణ జరిపిన సుప్రీంకోర్టు ప్రధాన న్యాయమూర్తి జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్‌లతో కూడిన ధర్మాసనం కీలక వ్యాఖ్యలు చేసింది. వీఐపీ దర్శనాలు, ఆలయాల నిర్వహణ విషయాల్లో తాము జోక్యం చేసుకోలేమని సుప్రీంకోర్టు తేల్చి చెప్పింది.

దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాల్లో వీఐపీలకు ప్రత్యేక దర్శనాలు కల్పించడం వల్ల.. సామాన్య భక్తులు తీవ్ర అవస్థలు పడుతున్నారు. వీఐపీలకు స్పెషల్ దర్శనాలు కల్పించడం వల్ల.. గంటల తరబడి మహిళలు, చిన్న పిల్లలు, వృద్ధులు, అనారోగ్యంతో ఉన్నవారు క్యూలైన్లలోనే పడిగాపులు కాయాల్సి వస్తోంది. ఇలా రద్దీ ఎక్కువగా ఉన్నపుడు తోపులాటలు, తొక్కిసలాటలు జరిగి దేశవ్యాప్తంగా పలు విషాద ఘటనలు చోటు చేసుకున్నాయి. ఈ క్రమంలోనే సుప్రీంకోర్టులో ఒక పిల్ దాఖలైంది. ఆలయాల్లో వీఐపీ దర్శనాలు కల్పించడం ఆపాలని పిటిషనర్ కోరగా.. అందుకు నిరాకరించింది. ఇప్పుడు ఈ పిటిషన్‌కు సంబంధించి ఎలాంటి ఆదేశాలను కూడా జారీ చేయడానికి కోర్టు ఒప్పుకోలేదు.

ఈ పిల్‌పై సీజేఐ జస్టిస్ సంజీవ్ ఖన్నా, జస్టిస్ సంజయ్ కుమార్ నేతృత్వంలోని ధర్మాసనం ఈ పిల్‌పై విచారణ జరుపుతోంది. అయితే పిటిషనర్ లేవనెత్తిన అంశాలు నిజమేనని ధర్మాసనం ఏకీభవించినప్పటికీ.. కోర్టు స్వంతంగా ఎలాంటి ఉత్తర్వులు లేదా మార్గదర్శకాలను జారీ చేయడం సరైంది కాదని స్పష్టం చేసింది. ఈ విషయంలో రాష్ట్ర సంస్థలు తమ విచక్షణ ప్రకారం.. అందుకు అనుగుణంగా నిర్ణయాలు తీసుకోవచ్చని వెల్లడించింది.

అంతేకాకుండా ఆలయాల్లో వీఐపీ దర్శనానికి అదనపు రుసుములు వసూలు చేయడాన్ని పిటిషనర్ వ్యతిరేకించారు. దేవాలయాల్లో కొంతమందికి ప్రాధాన్యత ఇచ్చి.. వారి కోసం ప్రత్యేక ఏర్పాట్లు చేయడాన్ని వ్యతిరేకిస్తూ ఆకాష్ వశిష్ఠ అనే లాయర్ పిల్ దాఖలు చేశారు. అయితే ఈ పిల్‌ను పరిగణనలోకి తీసుకోవడానికి కోర్టు అంగీకరించలేదు. ఈ అంశంపై సమాజం, ఆలయ నిర్వహణ నిర్ణయం తీసుకోవాల్సిన అవసరం ఉంటుందని ధర్మాసనం స్పష్టం చేసింది. ఈ విషయంలో కోర్టు ఎలాంటి దిశానిర్దేశం చేయదని వెల్లడించింది.

దేశంలో 12 జ్యోతిర్లింగాలు ఉన్నందున కొన్ని నియమ నిబంధనలు అవసరం అని లాయర్ ఆకాష్ వశిష్ఠ పేర్కొన్నారు. ఆలయాల్లో వీఐపీ దర్శనం వ్యవస్థ మొత్తం ఏకపక్షంగా ఉందని తెలిపారు. బృందావనంలోని శ్రీ రాధా మదన్ మోహన్ ఆలయానికి చెందిన విజయ్ కిషోర్ గోస్వామి కూడా ఇదే అంశంపై దాఖలు చేసిన పిటిషన్‌పైనా కోర్టు విచారణ జరుపుతోంది. దేవాలయాల్లో వీఐపీ సంస్కృతి రాజ్యాంగంలోని ఆర్టికల్ 14, ఆర్టికల్ 21లో పొందుపరచబడిన సమానత్వ హక్కును ఉల్లంఘించడమేనని ఆ వ్యాజ్యంలో పిటిషనర్ పేర్కొన్నారు. అయితే వీటన్నింటినీ విన్న కోర్టు.. వీఐపీ దర్శన విధానాలకు సంబంధించి ఆలయ నిర్వహణ నిర్ణయాల్లో తాము జోక్యం చేసుకోలేమని వెల్లడించింది.

# మహా కుంభమేళాలో 100 అడుగుల భారీ సర్పం..

ప్రయాగ్‌రాజ్‌లో జనవరి 13న ప్రారంభమైన కుంభమేళాకు దేశ విదేశాల నుంచి భక్తులు పోటెత్తుతున్నారు. 18 రోజుల్లోనే దాదాపు 28 కోట్ల మంది స్నానాలు చేసినట్టు నివేదికలు చెబుతున్నాయి. అయితే, మౌని అమావాస్య సందర్భంగా తొక్కిసలాటలో దాదాపు 30 మందికి పైగా ప్రాణాలు కోల్పోయారు. కోట్లాది మంది భక్తులు ఒకేసారి తరలిరావడంతో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ఇదే సమయంలో కుంభమేళాకు సంబంధించిన పలు ఫోటోలు, వీడియోలతో తప్పుడు ప్రచారాలు కూడా చేస్తున్నారు.

ఉత్తర్ ప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో జరుగుతున్న మహాకుంభమేళాకు భక్తులు పోటెత్తుతున్నారు. జనవరి 29న మౌని అమావాస్య రోజున పుణ్యస్నానాలు ఆచరించడానికి దాదాపు 8 కోట్ల మంది తరలివచ్చారు. దీనికి అనుగుణంగా గంగా, యమునా, సరస్వతి నదులు కలిసే త్రివేణి సంగమం వద్ద 'అమృత స్నాన్' కోసం ఏర్పాట్లు చేశారు. ఇక, యాత్రికుల రాకపోకలను సజావుగా సాగించేందుకు రైల్వే కూడా అదనంగా 190 ప్రత్యేక రైళ్లు నడపింది. ప్రయాగ్‌రాజ్ నుంచి ప్రతి నాలుగు నిమిషాలకు రైళ్లు అందుబాటులో తీసుకొచ్చింది భారతీయ రైల్వే.

పలువురు రాజకీయ నాయకులు, ప్రముఖులు కూడా కుంభమేళాలో పుణ్య స్నానాలు ఆచరిస్తున్నారు. ఉత్తర్ ప్రదేశ్ ప్రభుత్వం కూడా భద్రతను భారీగా పెంచింది. ఏఐ సాంకేతికతతో పనిచేసే సీసీటీవీ కెమెరాలు, డ్రోన్లను పెద్ద ఎత్తున మోహరించింది. మహాకుంభమేళా ప్రాంతాన్ని నో వెహికల్ జోన్‌గా ప్రకటించారు. స్థానికులు ఫోర్ వీలర్స్ వాడొద్దని, దీనికి బదులుగా ద్విచక్ర వాహనాలను ఉపయోగించాలని అధికారులు సూచించారు. ప్రపంచం నలుమూలల నుంచి వచ్చే యాత్రికుల రాకపోకలను సులభతరం చేయడానికి నడకకు కూడా ప్రాధాన్యం ఇవ్వాలని కోరారు.



కాగా, కొందరు భక్తులు కుంభమేళాలో స్నానం చేస్తూ ఉండగా వెనుక ఓ పెద్ద పాము నీటిలో నుంచి లేచినట్లుగా ఓ వీడియో వైరల్ అవుతోంది. కుంభమేళాలో 100 అడుగుల పొడవైన పాము కనిపించిందంటూ వైరల్ అవుతోన్న ఈ వీడియోను లక్ష మందికి పైగా లైక్ చేశారు. వైరల్ అవుతున్న వీడియోలో నిజం లేదని తెలుగు పోస్ట్ తేల్చింది. 100 అడుగుల భారీ సర్పం కుంభమేళాలో కనిపించిందంటూ జరుగుతున్న ప్రచారం నిజం కాదు.

తెలుగు పోస్ట్ టీమ్ సంబంధిత కీవర్డ్స్‌తో గూగుల్‌లో సెర్చ్ చేయగా భారీ సర్పం కనిపించినట్లు ఎలాంటి వార్తా కథనాలు లభించలేదు. అంత భారీ పాము కుంభమేళాలో కనిపించి ఉంటే తప్పకుండా వార్తల్లో వచ్చి ఉండేది. ఇదే తరహాలో పలు వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి.. భారీ పాము నీళ్లలో కనిపిస్తూ ఉన్నా కూడా అక్కడే ఉన్న ప్రజలు ఏ మాత్రం ఆందోళన చెందకుండా ఉండడం వీడిలో చూడొచ్చు. అక్కడి వ్యక్తుల్లో హావభావాల్లో ఎలాంటి తేడాలు కనిపించలేదని వీడియోను నిశితంగా పరిశీలిస్తే అర్థం అవుతోంది. భారీ సర్పం కనిపించిందనే అంశంపై విశ్వసనీయ నివేదికలు లేకపోవడం వీడియో నకిలీదని నిర్ధారణకు వచ్చాం. వైరల్ వీడియోకు సంబంధించి సరైన ఆధారాలు లభించకపోవడం, వీడియోలో పలు లోపాలు ఉండటం మహాకుంభమేళా వద్ద భారీ పాము కనిపించిందనే వాదనల్లో నిజం లేదు. వీడియో ఖచ్చితంగా ఏఐ సృష్టి అనే అనుమానాలకు బలం చేకూర్చుతుంది.

# రాష్ట్రపతి ప్రసంగం.. పోలవరం ప్రాజెక్ట్‌పై కీలక ప్రకటన



పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు శుక్రవారం ఉదయం 11 గంటలకు ప్రారంభమయ్యాయి. ఉభయ సభలను ఉద్దేశించి రాష్ట్రపతి ద్రౌపతి ముర్ము ప్రసంగిస్తున్నారు. ఈ బడ్జెట్ సమావేశాలు రెండు విడల్లో జనవరి 31 నుంచి ఏప్రిల్ 13 వరకు జరుగుతాయి. తొలి విడతలో మొత్తం 9 రోజులపాటు ఫిబ్రవరి 13 వరకు నిర్వహించాలని నిర్ణయించారు. ఈ సమావేశాల్లోనే పలు కీలక బిల్లులు ముఖ్యంగా వక్ఫ్ చట్ట సవరణ బిల్లును కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టనుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగంతో పార్లమెంట్ బడ్జెట్ సమావేశాలు ప్రారంభమయ్యాయి. ఉదయం 11 గంటలకు ఉభయ సభలనుద్దేశించి రాష్ట్రపతి ద్రౌపది ముర్ము ప్రసంగిస్తున్నారు. తొలుత ఇటీవల మరణించిన మాజీ ప్రధాని మన్మోహన్ సింగ్‌కు నివాళి అర్పించారు. ఈ సందర్భంగా దేశానికి మన్మోహన్ సేవలను కొనియాడారు. అలాగే, మహాకుంభమేళా తొక్కిసలాటలో మృతిచెందిన భక్తులకు నివాళులర్పించారు. మహాకుంభమేళాలో కోట్లాది మంది భక్తులు పుణ్యస్నానాలు ఆచరిస్తున్నారని అన్నారు. విద్యా రంగంపై తమ ప్రభుత్వం ప్రత్యేక శ్రద్ధ చూపుతోందని తెలిపారు.

'డిజిటల్ టెక్నాలజీ రంగంలో ప్రస్తుతం భారత్ అత్యంత కీలక పాత్ర పోషిస్తోంది.. యూపీఐ లావాదేవీల విధానం చూసి అభివృద్ధి చెందిన దేశాలే ముక్కున వేలేసుకుంటున్నాయి.. సామాజిక న్యాయం, సమానత్వానికి మా ప్రభుత్వం డిజిటల్ టెక్నాలజీని ఓ సాధనంగా వినియోగిస్తోంది' అని అన్నారు.

ఆంధ్రప్రదేశ్ జీవనాడి పోలవరం ప్రాజెక్టు పూర్తిచేయడానికి తమ ప్రభుత్వం కట్టుబడి ఉందని, ఈ దిశగా కృషి చేస్తోందని అన్నారు. ఈ ప్రాజెక్ట్ కోసం రూ.12 వేల కోట్లు కేటాయించామని తెలిపారు. వక్ఫ్ బోర్డ్ సంస్కరణపై దృష్టి సారించిందని చెప్పారు. ప్రధానమంత్రి ఆవాస్ యోజన ద్వారా లక్షలాది మంది పేదల సొంతింటి కల నెరవేరబోతోందని అన్నారు. 3 కోట్ల మంది పేదలకు ఇళ్లను నిర్మిస్తున్నామని చెప్పారు. బడ్జెట్‌లో రైతులు, మహిళలు, యువతకు ప్రాధాన్యత ఇస్తున్నాం.. భారతీయుడు అంతరిక్షంలో అడుగుపెట్టే రోజు ఎంతో దూరంలో లేదన్నారు. 'ఇటీవలే ఇస్రో 100వ ప్రయోగం విజయవంతంగా నిర్వహించింది.. అమృత్ భారత్, నమో భారత్ రైళ్లు అందుబాటులోకి వచ్చాయి.. ప్రభుత్వ ఉద్యోగులు కూడా మధ్య తరగతివారే కాబట్టి వారి కోసం 8వ వేతన సంఘాన్ని నియమించినట్టు' తెలిపారు. 'దేశ అభివృద్ధి ఫలాలు ప్రజలందరికీ చేరాలి.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేదలకు లబ్ది చేకూర్చుతున్నాయి.. 70 ఏళ్ల దాటిన 6 కోట్ల మందికి ఆరోగ్య భీమా.. లక్‌పతి దీదీ పథకం ద్వారా 3 లక్షల మంది మహిళలను లక్షాధికారులను చేయాలనేదే ప్రభుత్వం లక్ష్యం.. డ్రోన్ దీదీ స్కీమ్ మహిళలకు ఉపయోగపడుతోంది... నేషనల్ రిసెర్చ్ ఫౌండేషన్ ప్రారంభించాం.. భారత్‌ను ఇన్నోవేషన్ పవర్ హబ్‌గా మార్చాలన్నదే లక్ష్యం.. ఇటీవలే ఇండియా ఏఐ మిషన్ ప్రారంభించాం... త్వరలోనే భారత్ ప్రపంచంలో మూడో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించబోతోంది.. ఖేలో ఇండియా దేశంలో యువతకు ఎంతో ఉపయోగపడు తోంది.. ఒలింపిక్స్, పారా ఒలింపిక్స్‌లో భారత క్రీడాకారులు సత్తాచాటుతున్నారు..వన్ నేషన్ వన్ ఎలక్షన్ దిశగా అడుగులు పడుతున్నాయి.. ' అని రాష్ట్రపతి తెలిపారు.



# డ్రై ఫ్రూట్స్ తింటే..

ఈ రోజుల్లో అధిక బరువు కారణంగా ఇబ్బంది పడేవారి సంఖ్య పెరుగుతోంది. చాలా మంది బరువు తగ్గడానికి.. కఠిన ఆహార నియమాలు పాటిస్తూ ఉంటారు. కొందరు తినడం మానేసి కడుపు కాల్చుకుంటుంటే.. మరికొందరు రుచి లేని ఆహారం తింటూ ఇబ్బంది పడుతుంటారు. కడుపు కాల్చుకోకుండా, టేస్టీ ఫుడ్ తింటూ కూడా బరువును తగ్గించుకోవచ్చని నిపుణులు అంటున్నారు. ఆ కోవకు చెందినవే డ్రై ఫ్రూట్స్. బరువును తగ్గించడానికి, కంట్రోల్‌లో ఉంచడానికి డ్రై ఫూట్స్ తోడ్పడతాయని నిపుణులు చెబుతున్నారు. డ్రై ఫూట్స్‌లోని మినరల్స్, విటమిన్స్, మంచి కొవ్వులు.. బరువును తగ్గించడానికి సహాయపడతాయి.

బరువు ఎలా తగ్గిస్తాయి.. మన డైట్‌లో డ్రై ఫ్రూట్స్ చేర్చుకుంటే.. మెటబాలిక్ రేట్ మెరుగుపడుతుంది. వీటినిలోని మినరల్స్, ఎంజైమ్స్, విటమిన్లు పుష్కలంగా ఉంటాయి.. ఇవన్నీ జీర్ణవ్యవస్థను మెరుగుపరుస్తాయి. ఆరోగ్యకరమైన జీర్ణవ్యవస్థ అధిక జీవక్రియ రేటుకు దారితీస్తుంది, ఫలితంగా శరీరంలో వేడి ఉత్పత్తి పెరిగి.. శక్తి వ్యయం పెరుగుతుంది. డ్రైఫ్రూట్స్ మన ఆహారంలో చేర్చుకుంటే.. ఎక్కువ సేపు కడుపును నిండుగా ఉంచుతాయి. వీటిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది మీ కడుపును ఎక్కువ సేపు నిండుగా ఉంచుతుంది, అతిగా తినకుండా నిరోధిస్తుంది. డ్రై ఫ్రూట్స్ శరీరంలోని కొవ్వుగా నిల్వ ఉన్న కేలరీల సంఖ్యను తగ్గించడానికి తోడ్పడతాయి. మీరు బరువు తగ్గాలనుకుంటే.. ఏ డ్రైఫ్రూట్స్ తీసుకోవాలో ఈ స్టోరీలో చూద్దాం.










ఎండుద్రాక్ష.. ఎండుద్రాక్ష తరచు మీ ఆహారంలో చేర్చుకుంటే.. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. నానబెట్టిన ఎండుద్రాక్షలు తీసుకుంటే.. ఇంకా ప్రభావవంతంగా పని చేస్తాయని అంటున్నారు. ఇవి స్వీట్ క్రేవింగ్స్‌ను తగ్గిస్తాయి, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచుతాయి. ఎండుద్రాక్షలో సోడియం తక్కువగా ఉంటుంది. అయోడిన్, ఫైబర్, ఒమేగా–3 ఫ్యాటీ యాసిడ్స్, ప్రొటీన్లు అధికంగా ఉంటాయి. ఇవి బరువును కంట్రోల్‌లో ఉంచడానికి ఎఫెక్టివ్‌గా పనిచేస్తాయి. డ్రై అంజీర్‌లో ఫైబ్ కంటెంట్ అధికంగా ఉంటుంది. ఇది కడుపును ఎక్కువసేపు నిండుగా ఉంచుతుంది, జీర్ణక్రియకు సహాయపడుతుంది.తద్వారా చిరుతిండ్లు ఎక్కువగా తినకుండా నిరోధిస్తుంది. అంజీర్‌లోని పోషకాలు..జీవక్రియ రేటును ప్రోత్సహిస్తాయి. వీటిలో సమృద్ధిగా ఉండే.. ఒమేగా – 3 ఫ్యాటీ యాసిడ్స్ వ్యాయామం చేసే సమయంలో ఎక్కువ కేలరీలను బర్న్ చేయడానికి తోడ్పడతాయి. వీటిలోని ఫైబర్, పొటాషియం.. హైపర్‌టెన్షన్‌ను కంట్రోల్‌లో ఉంచుతాయి, శరీరంలో నీటి నిలుపుదలను తగ్గిస్తాయి. తాజా పండ్ల కంటే క్యాలరీలు తక్కువగా ఉంటాయి.

బాదం.. చెడు కొలెస్ట్రాల్‌ను తగ్గించి మంచి కొలెస్ట్రాల్‌ను పెంచుతుంది. ఆరోగ్యాన్నిచ్చే మోనో అన్‌శాచురేటెడ్ కొవ్వులు పుష్కలంగా ఉంటాయి. కొలెస్ట్రాల్ ఉండదు. విటమిన్–ఇ శాతం ఎక్కువే. ఇవన్నీ గుండె ఆరోగ్యానికి మేలు చేస్తాయి. బాదంలోని మెగ్నీషియం రక్తంలోని చక్కెరల్ని అదుపు చేస్తుంది. తద్వారా ఆహారం ఎక్కువగా తినాలన్న కోరిక తగ్గుతుంది. ఖర్జూరంలో ఫైబర్ కంటెంట్ ఎక్కువగా ఉంటుంది. ఫైబర్ మిమ్మల్ని ఎక్కువ కాలం నిండుగా ఉంచుతుంది. మీరు అతిగా తినకుండా నిరోధిస్తుంది. ఖర్జూరంలోని విటమిన్ శక్తిని పెంచుతుంది. ప్రొటీన్లు, క్యాల్షియం, ఇనుము, పొటాషియం, మెగ్నీషియం, కాపర్.. ఎ, బి1, బి2.. వంటి విటమిన్లు, ఫ్రక్టోజ్, సెల్యులోజ్, ఫైబర్, ఎలక్ట్రోలైట్స్, ఫాస్ఫరస్, ఐరన్ వంటి పోషకాలు ఉంటాయి.











# మైదా, వరి పిండి బదులు..!

మనం ఇంట్లో ఎక్కువగా వరి పిండి, గోధుమ పిండి, మైదా ఎక్కువగా వాడుతుంటాం. చపాతీ, దోశలు, పిండి వంటలు చేయడానికి ఎక్కువగా పిండ్లే ఎక్కువగా వాడుతుంటారు. ఇక మైదాతో బిస్కెట్లు, బ్రెడ్డు, పఫ్‌లు, రోల్స్, నూడుల్స్, మంచూరియా ఇలా ఏది చూసినా అదే. మైదాలాంటి రిఫైండ్ పిండితో చేసిన పదార్థాలు దీర్ఘకాలిక వ్యాధులకు కారణవుతాయి. దీని వల్ల జీర్ణవ్యవస్థ దెబ్బతినడమే కాక గుండె సంబంధిత జబ్బులు, క్యాన్సర్ తదితర ఆరోగ్య సమస్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతేకాదు.. వరి, గోధుమ పిండిని మితంగానే తీసుకోవాలని నిపుణులు చెబుతున్నారు. పోషకాల కంటెంట్, ఫైబర్ అధికంగా ఉండే.. పిండిని మన ఆహారంలో చేర్చుకోవాలని నిపుణులు చెబుతున్నారు. ఎక్కువ పోషకాలు, గ్లూటెన్ ఫ్రీ , ఫైబర్ ఉండే తృణధాన్యాల పిండ్లు మన ఆహారంలో చేర్చుకోవాలని అంటున్నారు. శనగపిండి... శనగలు ప్రొటీన్ స్టోర్ హౌస్. అంతేకాదు వీటిలో ఎ,సి,బి6,ఫోలేట్,నియాసిన్, థైమీన్,మాంగనీస్, ఫాస్పరస్, ఐరన్, కాపర్ లాంటి విటమిన్లు, మినరల్స్ ఉంటాయి. ఇది గ్లూటెన్ ఫ్రీ, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది. ఇందులో ఉండే ఫైబర్‌తో మలబద్దకం సమస్య రాదు. పొట్టలోని బ్యాక్టీరియాను ఆరోగ్యంగా ఉంచుతుంది. కొలెస్ట్రాల్‌ను తగ్గిస్తుంది. గుండె జబ్బులు రాకుండా చూడటమే కాదు.. బీపీని అదుపులో ఉంచుతుంది. మీరు వరి, మైదాకు బదులుగా శనగపిండిని వాడొచ్చు. క్వినోవా పిండిలో మన శరీరానికి కావాల్సిన తొమ్మిది రకాల అమైనో యాసిడ్స్ ఉంటాయి. వీటితో పాటు ప్రొటీన్ పుష్కలంగా ఉంటుంది. వీటితో పాటు మెగ్నీషియం, కాపర్ వంటి మినరల్స్ ఉంటాయి. ఇవి ఎముక ఆరోగ్యానికి, జీవక్రియల పనితీరును మెరుగుపరచడంలో కీలక పాత్ర పోషిస్తాయి. పైగా ఇందులో గ్లూటెన్ ఉండదు. ఇది రక్తంలో చక్కెర స్థాయిలను కంట్రోల్‌లో ఉంచుతాయి. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. ఓట్స్‌లో ఫైబర్, యాంటీఆక్సిడెంట్లు, కార్బోహైడ్రేట్స్ ఎక్కువ. ఇవి త్వరగా అరగవు. దీంతో ఎక్కువ సమయం ఆకలనిపించదు. దీంతో త్వరగా బరువు తగ్గుతారు. మైదా, వరి పిండికి బదులుగా ఇది మీ ఆహారంలో చేర్చుకుంటే.. జీర్ణక్రియ మెరుగుపడుతుంది. గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది. బ్రౌన్ రైస్ పిండి గ్లూటెన్ ఫ్రీ. దీనిలో మెగ్నీషియం, ఫాస్పరస్ విటమిన్ బి వంటి పోషకాలు మెండుగా ఉంటాయి. ఇది జీర్ణక్రియలో సహాయపడుతుంది. బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. బాదం పిండిలో ఆరోగ్యకరమైన కొవ్వులు, ప్రొటీన్లు, విటమిన్ ఇ పుష్కలంగా ఉంటాయి. ఇందులో కార్బోహైడ్రేట్లు తక్కువగా ఉంటాయి. ఇది గుండె ఆరోగ్యానికి మేలు చేస్తుంది, బరువును కంట్రోల్‌లో ఉంచుతుంది. కొబ్బరి పిండిలో ఫైబర్ అధికంగా ఉంటుంది, ఇది జీర్ణక్రియకు సహాయపడుతుంది, రక్తంలో చక్కెర స్థాయిలను స్థిరంగా ఉంచడానికి సహాయపడుతుంది.



# ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట..











చాలా మందికి ఉదయాన్నే టీ, కాఫీ తాగే అలవాటు ఉంటుంది. అయితే, ఈ టీల కంటే కొన్ని టీలు తాగడం వల్ల హెల్త్ చాలా బావుంటుంది. అదే బ్లాక్ టీ. మరి బ్లాక్ టీ తాగడం వల్ల కలిగే లాభాలు ఏంటో తెలుసుకోండి. రెగ్యులర్ టీ, కాఫీల బదులు ఈ టీ తాగితే షుగర్ కంట్రోల్ అవుతుందట.. టీ లేనిదే చాలా మందికి గడవదు. కానీ, ఉదయాన్నే తాగితే జీర్ణ సమస్యలు వంటివి వస్తాయి. మరి అలా కాకుండా టీ తాగినా ఎలాంటి సమస్యలు రావొద్దంటే హెల్దీ టీలకి షిఫ్ట్ అవ్వాల్సిందే. అందులో డార్క్ టీ కూడా ఒకటి. ఈ టీ తాగితే బ్లడ్ షుగర్, డయాబెటిస్ కంట్రోల్ అవుతుంది. పూర్తి వివరాలు తెలుసుకోండి. బ్లాక్ టీ.. బ్లాక్ టీ అనేది ఆక్సీకరణ చెందిన ఆకులతో తయారైన టీ. ఇది చైనాకి చెందిన ట్రీ. బ్లాక్ టీ ఆక్సీకరణ చేసిన టీ. గ్రీన్ అలా కాదు. దీనిని ఆక్సీకరణ కాని టీ. రెగ్యులర్‌గా ఈ టీ తాగితే ప్రీ డయాబెటిస్ వచ్చే ప్రమాదం 53 శాతం తక్కువగా ఉందని, అదే విధంగా టైప్ 2 డయాబెటిస్ వచ్చే ప్రమాదం 47 శాతం తగ్గిందని పరిశోధకులు చెబుతున్నారు. దీనికి వయస్సు, లింగం, జాతి, బాడీమాస్ ఇండెక్స్ వంటి వాటిని కూడా పరిగణనలోకి తీసుకున్నారు. అయితే, మీరు టీ తాగినప్పుడు అందులో చక్కెర, తేనె వంటి వంటి ఎలాంటి స్వీటెనర్స్ వాడొద్దు. పరిశోధనల్లో.. కొన్ని అధ్యయనాల్లో పాల్గొన్న 1,923 మందికి 436 మందికి డయాబెటిస్ ఉంది. 352 మందికి ప్రీడయాబెటిస్ ఉంది. 1, 135మందికి సాధారణ రక్తంలో గ్లూకోజ్ స్థాయిలు ఉన్నాయి. టీ తాగడం వల్ల రక్తంలో షుగర్ లెవల్స్ తగ్గినట్లుగా గుర్తించారు. షుగర్ తగ్గడం.. అధ్యయనాల ప్రకారం డార్క్ టీ తాగితే డయాబెటిస్ ప్రమాదం తగ్గడం, ఇన్సులిన్ నిరోధకత పెరగడం జరుగుతుంది. కాబట్టి, మీ రక్తంలో చక్కెర కంట్రోల్ అవుతుంది. రెండోది మీ మూత్రంలో గ్లూకోజ్ విసర్జనని పెంచుతుంది. దీంతో షుగర్ కంట్రోల్ అవుతుంది. రోజూ డార్క్ టీ.. రోజూ ఈ టీ తాగితే మాత్రమం సరిపోదు. మీరు మరి కొన్ని జాగ్రత్తలు తీసుకోవాలి. ప్రాసెస్డ్ ఫుడ్స్ తగ్గించుకోవాలి. వీటిలో కొవ్వు, చక్కెర, ఉప్పు ఎక్కువగా ఉంటాయి. అందుకే వాటిని తగ్గించి వాటి బదులు తాజా కూరగాయలు, పండ్లు తీసుకోండి. ఇందులో ఫైబర్, యాంటీ ఆక్సిడెంట్స్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ కాంపౌండ్స్ ఎక్కువగా ఉండడంతో షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది. నీరు ఎక్కువగా తాగాలి. ఈ జాగ్రత్తలు తీసుకుంటే షుగర్ లెవల్స్ కంట్రోల్ అవుతుంది.



# ఈజీగా బరువు తగ్గుతారు..





అధిక బరువు అనేది లైఫ్‌స్టైల్ సరిగ్గా లేకపోవడంతో వస్తుంది. దీని వల్ల ఎన్నో సమస్యలు వస్తాయి. కొలెస్ట్రాల్ పెరగడం, హైబీపి, పక్షవాతం, గుండెపోటు వంటి వ్యాధులు వస్తాయి. చాలా మంది బరువు తగ్గడంపై శ్రద్ధ చూపరు. ఊబకాయాన్ని సీరియస్‌గా తీసుకోరు. కానీ, ఇది అనేక సమస్యలకి కారణం. కాబట్టి, బరువు తగ్గాలి. అది ఈజీగా ఎలానో తెలుసుకోండి.


మూడు వారాల్లోనే.. ఆయుర్వేద నిపుణుడు డా. దీక్షా భావ్‌సర్ ఇటీవల తన ఇన్‌స్టాగ్రామ్‌లో కొన్ని వెయిట్‌లాస్ రెసిపీస్ గురించి చెబుతున్నారు. మీరు ఈ ఆయుర్వేద బరువు తగ్గించే టిప్స్ ఫాలో అయితే, కేవలం 3 వారాల్లో బరువు తగ్గొచ్చు. ఆయుర్వేద నిపుణుల ప్రకారం బరువు తగ్గడాన్ని ఈజీగా చేయడంలో అల్లం నీరు హెల్ప్ చేస్తుంది. ఇందులో యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కొవ్వుని కరిగించి కార్బోహైడ్రేట్స్ జీర్ణం చేయడానికి, ఇన్సులిన్ ఉపయోగించే శరీర సామర్థ్యాన్ని ఎఫెక్ట్ చేస్తుంది. కాబట్టి, వెయిట్ లాస్ మేనేజ్‌మెంట్‌కి హెల్ప్ చేస్తుంది. సూర్యనమస్కారం.. సూర్య నమస్కార్ అనేది 12 విభిన్న యోగా భంగిమల పూర్తి చక్రం. ఇది ఎన్నో లాభాలని అందిస్తుంది. సూర్య నమస్కారం బరువు తగ్గడానికి కూడా హెల్ప్ చేస్తుంది. ఒక్కసారి సూర్య నమస్కారం సరిగ్గా చేస్తే 13.90 కేలరీలు బర్న్ అవుతాయి. కాబట్టి, రెగ్యులర్‌గా 12 సార్ల చేయాలని నిపుణులు చెబుతున్నారు. కపాలభాతి.. ప్రాణాయామం బరువు తగ్గడానికి మంచిది. ఇది నేరగా మన శరీర జీవక్రియ రేటు, ప్రేగు ఆరోగ్యం, జీవక్రియకి సంబంధించిన సమస్యలు దూరం చేసేందుకు రెగ్యులర్‌గా 10 నుంచి 15 నిమిషాల పాటు ఈ ప్రాణాయామాన్ని చేస్తే త్వరగా రిజల్ట్ ఉంటుంది. వాకింగ్.. ఉదయం, సాయంత్రం 40 నుంచి 50 నిమిషాల పాటు నడవడం వల్ల అధికబరువు తగ్గుతారు. ఎందుకంటే ఇది కేలరీలను బర్న్ చేయడానికి హెల్ప్ చేస్తుంది. రెగ్యులర్‌గా నడిస్తే పొట్టలోని కొవ్వు కరిగిపోతుంది. నిపుణులు ప్రకారం.. బరువు తగ్గడంలో డైట్ కూడా కీ రోల్ పోషిస్తుంది. మరీ ముఖ్యంగా సూర్యోదయం తర్వాత, సూర్యాస్తమయానికి ముందే తినడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు. దీనిని ఇంటర్మీటెంట్ ఫాస్టింగ్ అనొచ్చు. అంటే ఉదయం 9 స్టార్ట్ చేస్తే 5 ముగించడం, 10కి తింటే 6కి లాస్ట్ మీల్, 7 అయితే, 11కి లాస్ట్ మీల్ ఉండాలి. ఇలా కొన్ని టిప్స్ పాటించడం వల్ల త్వరగా బరువు తగ్గుతారు.

# చెమట పడుతుందా..




చాలా మందికి ఏ కాలమైనా సరే చేతలు, కాళ్ళల్లో చెమట ఎక్కువగా పడుతుంది. ఇది సమస్యలా కనిపిస్తుంది. దీని వల్ల ఏ వస్తువులు పట్టుకున్నా కూడా ఇబ్బందిగా ఉంటుంది. అందుకే ఈ సమస్యని తగ్గించేందుకు ఎలాంటి టిప్స్ పాటించాలో చూద్దాం. సాధారణంగా ఎక్కువగా పరుగెత్తినా, నడిచినా, కష్టమైన బరువు మోసినా చెమటలు వస్తుంటాయి. కానీ, మరికొంతమందికి ఏం చేయకపోయినా అరచేతులు, పాదాలకు చెమటలు వస్తాయి. అలాంటి వారు బూట్లు, చెప్పులు వేసుకున్నా జారుతుంటాయి. దీని వల్ల చాలా ఇబ్బందిగా ఉంటుంది. దీనికోసం కొన్ని టిప్స్ ఫాలో అయిపోవచ్చు. అవేంటో ఇప్పుడు చూద్దాం. ముందుగా మీరు చేతులు, కాళ్ళని శుభ్రంగా క్లీన్ చేయాలి. ఇందుకోసం ఎక్కువగా హార్డ్ స్మెల్ వచ్చే సోప్స్ కాకుండా మైల్డ్ సోప్స్ వాడొచ్చు. దీని వల్ల చాలా వరకూ సమస్య తగ్గుతుంది. యాంటీ పెర్స్పిరెంట్స్.. ఇవి మెడికల్ షాపుల్లో దొరుకుతాయి. ఇవి పాదాలు, చేతుల కోసమే తయారైన ఓ లిక్విడ్. దీనికి అల్యూమినియం క్లోరైడ్ చేతులు, కాళ్ళలో చెమట ఉత్పత్తిని తగ్గిస్తుంది. ఇక కాళ్ళకి చెమట వచ్చే వారు గట్టిగా ఉండే షూ వేసుకోవడం మంచిది కాదు. వదులుగా ఉండేవాటిని తీసుకోవాలి. తేలికైన పదార్థాలతో తయారైన షూ వేసుకోవాలి. అరికాళ్ళలో చెమట వచ్చే వారు సాక్స్ ఎంచుకునేటప్పుడు జాగ్రత్తలు తీసుకోవాలి. నీటిని పీల్చుకునే మృదువుగా కాటన్ సాక్స్‌లు వాడడం మంచిది. ఇది అదనపు చెమటను గ్రహిస్తుంది. చేతులు, కాళ్ళ నుండి అదనపు చెమటను పీల్చడానికి టాల్కమ్ పౌడర్ వాడొచ్చు. వీటితో పాటు మొక్కజొన్న పిండిని కూడా వాడొచ్చు. దీని వల్ల అదనపు తేమ తగ్గుతుంది. చేతులు, కాళ్ళు ఎక్కువగా చెమట పట్టే సమస్య ఉన్నవారు బ్లాక్ టీ వాడొచ్చు. బ్లాక్ టీ డికాషన్‌లో అరచేతులు, అరికాళ్ళని 20, 30 నిమిషాలు ఉంచండి. ఇందులో అస్ట్రింజెంట్ లక్షణాలు అరచేతులు, పాదాల్లో అధిక చెమటని తగ్గిస్తాయి. యాపిల్ సైడర్ వెనిగర్ నీటిలో మిక్స్ చేసి అందులో చేతులు, కాళ్ళు 15 నిమషాల పాటు ఉంచండి. తర్వాత క్లీన్ చేయండి.

# ఏ బిందీ పెట్టుకుంటే మంచిదంటే..



బొట్టు.. ఇంతకుముందు కాలంలో అయితే కుంకుమ పెట్టుకునే వారు. కాలం మారేకొద్దీ ఇది ఫుల్ ట్రెండీగా మారిపోయింది. ఇందులోనే ముఖాకృతిని బట్టి ఎలాంటి స్టిక్కర్స్ ఎంచుకోవాలో ఇలా తెలుసుకోండి. వీటి వల్ల మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవచ్చు. బొట్టు.. ముఖానికి అందాన్నివ్వడంలో ఈ బొట్టు కీ రోల్ పోషిస్తుంది. నేడు మార్కెట్‌లో ఎన్నో రకాల, రంగుల ఆకారాల బిందీలు దొరుకుతున్నాయి. వీటన్నింటిని మీరు కూడా స్టైల్ చేయాలనుకుంటున్నారా. ఇక్కడ కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. మీ ఫేస్ షేప్‌ని బట్టి చక్కని బిందీని ఎంచుకోవాలి. అప్పుడే మంచి లుక్ వస్తుంది. మరి ఆ టిప్స్ ఏంటో చూద్దాం. మీ ఫేస్ షేప్ గుండ్రంగా ఉంది. కానీ, మీరు అలాంటి గుండ్రంగా ఉండేవాటిని ఎంచుకోవద్దు. మీరు చక్కగా పొడుగ్గా ఉండే కొన్ని బిందీలు ఎంచుకోవచ్చు. దీని వల్ల మీ లుక్ ఎలివేట్ అవుతుంది. చూడ్డానికి నీట్‌గా కనిపిస్తుంది. హార్ట్ షేప్.. ఈ ఫేస్ షేప్ ఉన్నవారి నుదురు, గడ్డం చదునుగా ఉంటుంది. కాబట్టి, వీరు కూడా గుండ్రంగా ఉండే వాటిని ఎంచుకుంటే నుదురు మరీ పెద్దగా అనిపిస్తుంది. కాబట్టి, చిన్న గుండ్రంగా ఉండే బిందీలు పెట్టుకోవాలి. డైమండ్ షేప్.. వీరికి నుదురు చిన్నగా ఉంటుంది. గడ్డం, ముఖాకృతి చక్కగా ఉంటుంది. వీరు మరీ ఎక్కువగా డిజైన్స్ ఉండేవాటి కాకుండా సింపుల్‌గా ఉండే బిందీలు పెట్టుకోవడం మంచిది.. ఓవల్ షేప్.. ఓవల్ షేప్ ఉన్నవారికి నుదురు, గడ్డం ఉండేవారికి పొడుగ్గా ఉండే బిందీల కంటే గుండ్రంగా ఉండే ఎలాంటి బిందీలైనా ఎంచుకోవచ్చు. వీరికి ఇవి సరిగ్గా సరిపోతాయి. చతురస్రాకారంగా.. చతురస్రాకారం ఫేస్ షేప్ ఉన్నవారు కూడా అన్ని డిజైన్స్ కాకుండా మంచి హైలైట్‌గా ఉండే గుండ్రని, చంద్రుని ఆకారంలో ఉన్న బిందీలు పెట్టుకోవచ్చు. దీని వల్ల మీ ముఖం చూడ్డానికి చక్కగా కనిపిస్తుంది. కొన్ని గుర్తుంచుకోవాలి.. అయితే, మ్యాచింగ్ బిందీ పెట్టుకోవడం అనేది ఇంతకు ముందు ఫ్యాషన్. ఇప్పుడు కాంట్రాస్ట్ కూడా పెట్టుకోవచ్చు. మీరు వేసుకునే డ్రెస్‌లో ఏదైనా చిన్న మ్యాచింగ్ ఉన్న కలర్ బిందీ పెట్టుకోండి. దీంతో మీ బిందీ ఎలివేట్ అవుతుంది. కాబట్టి, ఇలాంటి కొన్ని టిప్స్ ఫాలో అవ్వాలి. అదే విధంగా మీరు ఎప్పుడు ఒకేలా కాకుండా కొన్ని ట్రై చేస్తుండాలి. దీంతో మీకే అర్థమవుతుంది. మీకు ఎలాంటి డిజైన్స్ నచ్చుతాయో. అదే విధంగా బిందీలను కొనేటప్పుడు మంచి బ్రాండ్‌వి కొనాలి. దీంతో ఎక్కువసేపు అవి ఉంటాయి. కొన్ని బిందీలు త్వరగా ఊడిపోతుంటాయి. అలా కాకుండా ఉండాలంటే పౌడర్ రాయాలి. టాల్కమ్ పౌడర్, కాంపాక్ట్ పౌడర్ వంటివి రాయాలి. ఆ తర్వాత బిందీ పెట్టాలి. అప్పుడు ఆ బిందీ ఎక్కువసేపు ఉంటుంది.

# కొబ్బరినూనెతో..!



కొబ్బరి నూనెను కేశ సంరక్షణకు ఎక్కువగా వాడుతుంటాం. చాలా ప్రాంతాల్లో దీన్ని వంటకు కూడా వాడుతుంటారు. కొబ్బరినూనె మన డైట్?లో చేర్చుకుంటే.. అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చు. కొబ్బరి నూనె మన నోటి పరిశుభ్రతను కాపాడుకోవడానికీ మీకు తెలుసా..? కొబ్బరి నూనెలో యాంటీమైక్రోబయల్, యాంటీ ఇన్ఫ్లమేటరీ, యాంటీఆక్సిడెంట్ నోటి ఆరోగ్యాన్ని కాపాడటానికి తోడ్పడతాయి. దంత క్షయాన్ని నివారించవచ్చు.. కొబ్బరి నూనె స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ వంటి నోటి బ్యాక్టీరియాను నాశనం చేయడానికి సహాయపడుతుంది. స్ట్రెప్టోకోకస్ మ్యూటాన్స్ దంత క్షయానికి, కావిటీస్‌కు ఇది ప్రధాన కారణం. నోటి దుర్వాసన తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలో లారిక్ యాసిడ్ ఉంటుంది, దీనిలో యాంటీమైక్రోబయల్ గుణాలు ఉంటాయి. ఈ సంతృప్త కొవ్వు హెలికోబాక్టర్ పైలోరీ, హెలిటోసిస్ (దుర్వాసన)కి దోహదపడే బ్యాక్టీరియా వృద్ధిని నిరోధించడానికి తోడ్పడుతుంది.చిగురువాపుకు చికిత్స చేస్తుంది..కొబ్బరి నూనె చిగుళ్ల వ్యాధి, చిగుళ్లలో మంట, చికాకు కలిగించే చిగుళ్ల వ్యాధికి చికిత్స చేస్తుంది. చిగుళ్ల వాపు కారణంగా, దంత నష్టం జరిగే అవకాశం ఉంది. టూత్ సెన్సిటివిటీని తగ్గిస్తుంది.. కొబ్బరి నూనెలోని ఫ్యాటీ యాసిడ్స్‌లో యాంటీమైక్రోబయ ల్, యాంటీ బాక్టీరియల్ లక్షణాలు ఉంటాయి. ఇవి నోటిలోని బ్యాక్టీరియాను తొలగిస్తాయి, ఫలకం ఏర్పడకుండా నిరోధిస్తాయి. కొబ్బరి నూనె.. పళ్ల సెన్సిటివిటీని కూడా తగ్గిస్తుంది. కొబ్బరి నూనెను ఉపయోగించడం వల్ల చిగుళ్లు, దంతాలు ఆరోగ్యంగా ఉంటాయి.

# వడ్డీ రేట్లు మార్చిన దిగ్గజ బ్యాంక్..




బ్యాంకులో ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలను కుంటున్న వారికి అలర్ట్. ప్రముఖ బ్యాంక్ అయిన యాక్సిస్ బ్యాంక్ ఫిక్స్‌డ్ డిపాజిట్ల వడ్డీ రేట్లను సవరించింది. కొత్త వడ్డీ రేట్లు జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి వచ్చినట్లు తెలిపింది. గరిష్ఠంగా 7.75 శాతం మేర వడ్డీ ఆఫర్ చేస్తోంది. మరి లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు, గరిష్ఠ రేట్ల మెచ్యూరిటీ టెన్యూర్ వంటి పూర్తి వివరాలు తెలుసుకుందాం

మీరు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేయాలనుకుంటున్నారా? అయితే మీకో అలర్ట్. ప్రైవేట్ రంగ దిగ్గజ బ్యాంకుల్లో ఒకటైన యాక్సిస్ బ్యాంక్ డిపాజిట్లపై వడ్డీ రేట్లను సవరించింది. సవరించిన కొత్త వడ్డీ రేట్లను జనవరి 27వ తేదీ నుంచే అమలులోకి తీసుకొచ్చినట్లు తమ అధికారిక వెబ్‌సైట్ ద్వారా తెలియజేసింది. వడ్డీ రేట్ల సవరణ ద్వారా జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం వరకు వడ్డీ రేట్లు కల్పిస్తుండగా.. సీనియర్ సిటిజన్లకు అదనంగా 50 బేసిస్ పాయింట్ల వరకు వడ్డీ ఇస్తోంది. అంటే గరిష్ఠ వడ్డీ రేట్లు 7.75 శాతం వడ్డీ లభిస్తోంది. ఆ వివరాలు తెలుసుకుందాం.

గరిష్ఠ వడ్డీ రేట్లు ఈ స్కీమ్ ద్వారానే..

యాక్సిస్ బ్యాంక్ వడ్డీ రేట్ల సవరణ తర్వాత రూ.3 కోట్ల లోపు ఉండే రిటైల్ డిపాజిట్లపై 7 రోజుల నుంచి 10 ఏళ్ల వరకు టెన్యూర్ డిపాజిట్లపై జనరల్ కస్టమర్లకు 3 శాతం నుంచి 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 3.50 శాతం నుంచి 7.75 శాతం వడ్డీ ఇస్తోంది. గరిష్ఠ వడ్డీ రేటు 15 నెలల నుంచి 2 ఏళ్ల మెచ్యూరిటీ పీరియడ్ గల ఎఫ్‌డీ స్కీమ్ పైన ఇస్తోంది. ఇందులో జనరల్ కస్టమర్లకు 7.25 శాతం, సీనియర్ సిటిజన్లకు 7.75 శాతం వడ్డీ ఆఫర్ చేస్తోంది.

యాక్సిస్ బ్యాంక్ లేటెస్ట్ ఎఫ్‌డీ రేట్లు..

- 7 రోజుల నుంచి 29 రోజుల వరకు సీనియర్ సిటిజన్లకు వడ్డీ రేట్లు 3.50 శాతంగా ఉన్నాయి
- 30 రోజుల నుంచి 45 రోజుల వరకు సీనియర్లకు 4 శాతం వడ్డీ ఇస్తోంది.
- 46 రోజుల నుంచి 60 రోజుల టెన్యూర్ డిపాజిట్లపై 4.75 శాతం వడ్డీ లభిస్తోంది.
- 61 రోజుల నుంచి 87 రోజుల వరకు 5 శాతం, 88 రోజుల నుంచి 3 నెలల 24 రోజుల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 3 నెలల 25 రోజుల నుంచి 6 నెలల వరకు 5.25 శాతం వడ్డీ ఇస్తోంది.
- 6 నెలల నుంచి 9 నెలల వరకు 6.25 శాతం, 9 నెలల నుంచి ఏడాది లోపు 6.50 శాతం వడ్డీ ఇస్తోంది.
- ఏడాది నుంచి 15 నెలల వరకు 7.20 శాతం, 15 నెలల నుంచి 2 ఏళ్లలోపు వరకు 7.75 శాతం వడ్డీ ఇస్తోంది.
- 2 సంవత్సరాల నుంచి 5 ఏళ్ల వరకు 7.60 శాతం వడ్డీ ఇస్తోంది.
- 5 సంవత్సరాల నుంచి 10 సంవత్సరాల వరకు 7.75 శాతం ఇస్తోంది.

# మార్పుల నుంచి సెక్షన్ లిమిట్ పెంపు వరకు..



బడ్జెట్ 2025కు ఇంకొద్ది రోజులే ఉంది. ఈ క్రమంలో ఎవరి డిమాండ్లను వారు కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ముందుంచుతున్నారు. అయితే ఎప్పుడూ పన్ను చెల్లింపుదారులు.. బడ్జెట్‌లో ప్రకటనల గురించి ఆసక్తిగా చూస్తుంటారన్న సంగతి తెలిసిందే. ఈసారి కూడా మధ్యతరగతి వర్గం ఆదాయపు పన్నుకు సంబంధించి కొన్ని మార్పుల్ని కోరుకుంటున్నారు. అవేంటో చూద్దాం.

వచ్చే ఆర్థిక సంవత్సరం 2025-26కు సంబంధించి వార్షిక బడ్జెట్‌ను కేంద్ర ప్రభుత్వం.. ఫిబ్రవరి 1న పార్లమెంటులో ప్రవేశపెట్టనుంది. ఫిబ్రవరి 1న, ఉదయం 11 గంటల సమయంలో ఆర్థిక శాఖ మంత్రి నిర్మలా సీతారామన్.. లోక్‌సభలో ప్రవేశపెడతారు. ఈసారి కూడా బడ్జెట్ సమావేశాల్ని రెండు విడతల్లో నిర్వహించనున్నారు. ఫిబ్రవరి 1న బడ్జెట్‌కు ముందుగానే.. జనవరి 31న ఆర్థిక సర్వేను పార్లమెంటులో ప్రవేశపెట్టనున్నారు. దేశ ఆర్థిక పరిస్థితుల్ని తెలియజేసేదే ఆర్థిక సర్వే. మోదీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక ఇదే తొలి పూర్తి స్థాయి బడ్జెట్ కాబట్టి అంచనాలు ఎక్కువే ఉన్నాయి. ముఖ్యంగా మధ్యతరగతి వర్గం.. ఆదాయపు పన్ను విధానంలో కీలక మార్పులు కోరుకుంటోంది. ఆదాయపు పన్నుకు సంబంధించి.. వారేం కోరుకుంటున్నారో ఇక్కడ చూద్దాం.

టాక్స్ శ్లాబుల్లో మార్పులు- మధ్యతరగతి వర్గానికి వ్యక్తిగత ఆదాయపు పన్నుకు సంబంధించి మరింత ఊరట కలిగించేలా నిర్మలమ్మ నిర్ణయం తీసుకోవాలని ప్రధాన డిమాండ్‌గా ఉంది. కనీస పన్ను మినహాయింపు పరిమితి ప్రస్తుతం రూ. 3 లక్షలుగా ఉండగా.. రూ. 4 లక్షలకు పెంచడం తప్పనిసరి అని.. ఇంకా టాక్స్ రిబేట్ లిమిట్ రూ. 7 లక్షల నుంచి రూ. 10 లక్షలకు పెంచాలని టాక్స్2విన్ సీఈఓ అభిషేక్ సోనీ కోరుతున్నారు. రూ. 15 లక్షల్లోపు ఆదాయం ఉన్న వారికి టాక్స్ రేట్లు తగ్గించాలని క్లియర్‌టాక్స్ టాక్స్ ఎక్స్‌పర్ట్ షెఫాలీ ముంద్రా అంటున్నారు.

ఇల్లు కొనుగోలు చేసే వారు లేదా నిర్మించుకోవాలనుకునే వారి కోసం కూడా వారిని ప్రోత్సహించేందుకు కొత్త పన్ను విధానంలో కీలక ప్రకటనలు చేయాలని డిమాండ్ చేస్తున్నారు.

హోం లోన్లకు సంబంధించి పన్ను తగ్గింపు పరిమితి పెంచి ప్రోత్సాహకాల్ని ఇవ్వడం అనేది కూడా ప్రధాన డిమాండ్‌గా ఉంది. మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని ఇంకా.. విత్‌డ్రాయల్స్ కూడా పూర్తిగా టాక్స్ ఫ్రీ చేయాలని సోనీ డిమాండ్ చేస్తున్నారు.

టాక్స్‌పేయర్లకు సమానత్వం కింద.. ఎక్కువ జీవన వ్యయం ఉన్న నగరాలైన హైదరాబాద్, పుణె, బెంగళూరుల్లో కూడా హౌస్ రెంట్ అలవెన్స్ పరిమితిని 50 శాతానికి పెంచాలని కోరుతున్నారు.

సీనియర్ సిటిజెన్లకు పన్ను మినహాయింపు పరిమితిని రూ. 50 వేల నుంచి రూ. లక్షకు పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ఇటీవల బడ్జెట్‌లో పెంచిన షార్ట్ టర్మ్, లాంగ్ టర్మ్ క్యాపిటల్ గెయిన్స్ టాక్స్‌ను తగ్గించాలని కోరుతున్నారు. సీనియర్ సిటిజెన్లకు ఊరట కలిగించేలా వారికి కనీస పన్ను మినహాయింపు పరిమితి తగ్గించాలని డిమాండ్ చేస్తున్నారు. టాక్స్ సేవింగ్స్ ఇన్వెస్ట్‌మెంట్లు పీపీఎఫ్, సుకన్య సమృద్ధి యోజన, ఎల్ఐసీ ప్రీమియం వంటి వాటిపై సెక్షన్ ని కొత్త పన్ను విధానానికి కూడా అమలు చేసి.. ఇంకా లిమిట్ పెంచాలని కోరుతున్నారు.

# ఎయిర్‌టెల్ గుడ్‌న్యూస్.. ఆ ప్లాన్ల ధరల తగ్గింపు..

## రూ. 469తో ఇప్పుడు 84 రోజుల వ్యాలిడిటీ.. అన్‌లిమిటెడ్!

ట్రాయ్ ఆదేశాల నేపథ్యంలో ఇటీవల రిలయన్స్ జియో, ఎయిర్‌టెల్ వాయిస్ ఓన్లీ ప్లాన్స్ తీసుకొచ్చిన సంగతి తెలిసిందే. వీటి కింద తక్కువ ధరల్లోనే ఎక్కువ రోజుల వ్యాలిడిటీతో.. అన్‌లిమిటెడ్ వాయిస్, ఎస్ఎంఎస్ సేవల్ని తీసుకొచ్చాయి. తాజాగా ఎయిర్‌టెల్ మరో గుడ్‌న్యూస్ చెప్పింది. తాజాగా తెచ్చిన ఈ ప్లాన్ ధరల్ని మరోసారి తగ్గించింది. ఇప్పుడు కొత్త ప్యాక్స్ అందుబాటులోకి వచ్చాయి.

దిగ్గజ టెలికాం సంస్థ భారతీ ఎయిర్‌టెల్ శుభవార్త చెప్పింది. ఇటీవల తీసుకొచ్చిన వాయిస్ ఓన్లీ రీఛార్జ్ ప్లాన్ ధరల్ని మరోసారి సవరించింది. కిందటి సారి కంటే తక్కువ ధరలకే కొత్త ప్యాక్స్ ప్రవేశపెట్టింది. ఇప్పుడు ఈ వాయిస్, ఎస్ఎంఎస్ ఓన్లీ ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయో తెలుసుకుందాం. కొద్దిరోజుల కిందట తీసుకొచ్చిన రెండు ప్లాన్ల ప్రయోజనాలు అలాగే ఉంచుతూ.. ఏ మార్పు చేయని ఎయిర్‌టెల్.. అంతకంటే తక్కువ ధరల్లోనే కొత్త ప్లాన్లను ప్రకటించడం విశేషం. ఇప్పటికే ఇవి రీఛార్జ్ ప్లాన్లలో అందుబాటులోకి వచ్చేశాయి. ఈ క్రమంలో పాత ప్యాక్స్‌ను వెబ్‌సైట్ నంచి తీసేసి అప్డేట్ చేసింది. ఇంతకుముందు ప్లాన్ ధరలు ఎలా ఉన్నాయి.. ఇప్పుడు ఎలా ఉన్నాయనేది చూద్దాం.

ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

ఇక మరో ప్లాన్ విషయానికి వస్తే.. రూ. 1849తో ఉంది. ఇది యాన్యువల్ ప్లాన్ అని చెప్పొచ్చు. ఏకంగా 365 రోజుల వ్యాలిడిటీతో వస్తుంది. ఇక్కడ కూడా అన్‌లిమిటెడ్ వాయిస్ కాల్స్, 3600 ఎస్ఎంఎస్‌లు వస్తాయి. ఇదే




ప్రయోజనాలతో ఇటీవల తెచ్చిన ప్లాన్ ధర రూ. 1959 కాగా.. దాని కంటే ప్రస్తుత ప్యాక్ ధర రూ. 110 తక్కువగా ఉంది. దీనిపైనా అపోలో సర్కిల్, హలో ట్యూన్స్ బెనిఫిట్స్ పొందొచ్చు. టెలికాం రెగ్యులేటరీ అథారిటీ ఆఫ్ ఇండియా ఆదేశాల నేపథ్యంలోనే ఎయిర్‌టెల్ కొత్త ప్యాక్స్ ప్రకటించింది. ఇటీవల వాయిస్, ల కోసం ప్రత్యేకంగా రీఛార్జ్ ప్యాకేజీలు తీసుకురావాలని.. టెలికాం కంపెనీల్ని ట్రాయ్ ఆదేశించిన సంగతి తెలిసిందే. దీంతో.. ఎయిర్‌టెల్, జియో, వొడాఫోన్ ఐడియా ఇలా అన్నీ ప్రత్యేకంగా వాయిస్, కోసం డేటా లేకుండా ప్లాన్స్ తీసుకొచ్చాయి. అయితే.. వాటి ధరల్ని మరింత తగ్గించాలని ట్రాయ్ సూచించిన నేపథ్యంలోనే.. ఎయిర్‌టెల్ ఇప్పుడు తన ప్లాన్ ధరల్ని తగ్గించినట్లు గా తెలుస్తోంది. ఇదే సమయంలో రిలయన్స్ జియో, వొడాఫోన్ ఐడియా కూడా తమ ప్లాన్ రేట్లు సవరించొచ్చని పరిశ్రమ వర్గాలు భావిస్తున్నాయి. అయితే.. ట్రాయ్ కొత్త నిర్ణయం ఆయా కంపెనీల ఆదాయంపై ప్రభావం చూపే అవకాశాలు ఉన్నట్లు నిపుణులు విశ్లేషిస్తున్నారు.

> ఎయిర్‌టెల్ కొత్త ప్లాన్ ధర కేవలం రూ. 469 మాత్రమే. దీని కింద రీఛార్జ్ చేసుకుంటే.. ఏకంగా 84 రోజుల వ్యాలిడిటీతో అన్‌లిమిటెడ్ లోకల్ ఎస్టీడీ అండ్ రోమింగ్స్ కాల్స్ చేసుకోవచ్చు. ఇంకా 900 లు లభిస్తాయి. దీంట్లో 3 నెలల పాటు అపోలో 24/7 సర్కిల్ మెంబర్‌షిప్ సహా హలో ట్యూన్స్ ప్రయోజనాల్ని కూడా పొందొచ్చు. దీనికి ముందు ఈ ప్లాన్ ధర రూ. 499 గా ఉండేది. అంటే దీనిపై రూ. 30 తగ్గించి అదే ప్లాన్ తీసుకొచ్చింది.

# అక్రమవలసదారులపై అమెరికా అరాచకం!



అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను నూతన అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తిరిగి స్వదేశాలకు పంపించి వేస్తున్నారు. ఈక్రమంలోనే వారిపై దారుణ చర్యలకు పాల్పడుతున్నారు. తాజాగా యూఎస్‌లో ఉంటున్న పలువురు అక్రమ బ్రెజీలియన్లను కాళ్లూ, చేతులు కట్టేసి తాగేందుకు గుక్కెడు మంచి నీళ్లు కూడా ఇవ్వకుండా విమానంలో వారి దేశానికి పంపారు. కనీసం వారిని బాత్రూమ్‌లు కూడా వాడుకోనివ్వకుండా నరకం చూపించారు. అమెరికా తీరుపై బ్రెజిల్ సర్కారు ఆగ్రహం వ్యక్తం చేస్తోంది.

గతేడాది నవంబర్ నెలలో జరిగిన అమెరికా అధ్యక్ష ఎన్నికల్లో విజయం సాధించి వారం రోజుల క్రితమే 47వ దేశాధ్యక్షుడిగా పదవీ బాధ్యతలు స్వీకరించారు డొనాల్డ్ ట్రంప్. బాధ్యతలు చేపట్టిన తొలి రోజు నుంచే అక్రమ వలసదారులపై చర్యలు తీసుకుంటున్నారు. వారిని తిరిగి స్వదేశాలకు పంపేందుకు అనేక ఏర్పాట్లు చేశారు. ముఖ్యంగా అమెరికానే అక్రమ వలసదారులను గుర్తించి.. 500 సైనిక విమానాల ద్వారా వారిని స్వదేశాలకు పంపుతోంది.

అయితే తాజాగా యూఎస్ సర్కారు.. బ్రెజిల్ నుంచి అక్రమంగా వచ్చి అమెరికాలో జీవిస్తున్న పలువురిని గుర్తించి తిరిగి వెనక్కి పంపింది. ఈక్రమంలోనే వారికి నరకం చూపించింది. జైల్లో ఉన్న ఖైదీల పట్ల చూపించే కనికరం కూడా చూపించకుండా తరలించడంపై బ్రెజిల్ ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేస్తోంది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికాలో అక్రమంగా వలస పొందుతున్న 80 మంది బ్రెజీలియన్లను ఆదివారం రోజు తిరిగి స్వదేశానికి పంపించింది. అయితే బ్రెజిల్ ఉత్తర నగరమైన మనౌస్‌లో ఆ విమానం ల్యాండ్ కాగా.. 80 మంది బ్రెజీలియన్ పౌరులు చేతులకు సంకెళ్లతో ఉన్నట్లు అక్కడి అధికారులు గుర్తించారు. ఈక్రమంలోనే వారందరినీ ప్రశ్నించగా అమెరికా వారికి చూపించిన నరకం గురించి చెప్పి కన్నీటి పర్యంతం అయ్యారు. ముఖ్యంగా తాము విమానంలో ఎక్కడానికి ముందే తమ చేతులకు సంకెళ్లు వేసినట్లు తెలిపారు.

ఆపై విమానంలోకి వచ్చి కూర్చున్నాకా తమ కాళ్లు కూడా కట్టేశారని బ్రెజీలియన్లు వివరించారు. విమానంలో ఉండగా.. దాహం వేస్తుందని అడిగితే కనీసం గుక్కెడు మంచినీళ్లు కూడా అందించకుండా తమను ఇబ్బంది పెట్టారని పేర్కొన్నారు. బాత్రూం వెళ్లాలని చెప్పినా వారు పట్టించుకోకుండా తమను అలాగే ఉంచారంటూ ఆవేదన వ్యక్తం చేశారు. తాగేందుకు నీళ్లు లేక బాత్రూంకు వెళ్లలేక అనేక మంది అస్వస్థతకు గురయ్యారని స్పష్టం చేశారు. ముఖ్యంగా యూఎస్ నుంచి ఇదే విమానంలో వచ్చిన ఎడ్గార్ డా సిల్వా మౌరా అనే 31 ఏళ్ల కంప్యూటర్ టెక్నీషియన్ మాట్లాడాతూ.. బహిష్కరణకు ముందే తాను 7 నెలల పాటు అమెరికా నిర్బంధంలో ఉన్నట్లు తెలిపాడు. విమానంలో పలు సాంకేతిక సమస్యల వల్ల ఏసీలు కూడా పని చేయకపోవడంతో.. అనేక మంది మూర్ఛపోయారని వివరించారు.

అలాగే 21 ఏళ్ల లూయిస్ ఆంటోనియా రోడ్రిగ్స్ శాంటోస్ మాట్లాడుతూ.. ఏసీలు నాలుగు గంటలు పని చేయలేదని దీని వల్ల పలువురు శ్వాస తీసుకోవడానికి కూడా చాలా ఇబ్బంది పడ్డారని చెప్పారు. తాము వచ్చిన విమానం ఆగ్నేయ నగరమైన హారిజోంటేలో ల్యాండ్ కావాల్సిందని కానీ సాంకేతిక సమస్యల కారణంగా మనౌస్‌లో ల్యాండ్ చేశారని స్పష్టం చేశారు. అక్రమ వలసదారుల పట్ల అమెరికా వ్యవహరించిన తీరుపై బ్రెజిల్ ఆగ్రహం వ్యక్తం చేసింది. ఈ చర్యలను తీవ్రంగా పరిగణించింది. బ్రెజిలియన్ పౌరుల ప్రాథమిక హక్కులను ఉల్లంఘించినట్లేనని స్పష్టం చేసింది. ఇకపై పంపించే వారినైనా చేతులకు సంకెళ్లు లేకుండా.. గౌరవంగా తీసుకు రావాలని వెల్లడించింది. చూడాలి మరి అమెరికా ముమ్ముందు మరేం చేయనుందో.

# ట్రంప్ హెచ్చరికలతో వెనక్కి తగ్గిన కొలంబియా..



అమెరికాలో ఉన్న అక్రమ వలస దారులను ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశానికి పంపే విషయంలో.. కొలంబియా తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేసింది. అమెరికా నుంచి వచ్చే విమానాలపై నిషేధం కూడా ప్రకటించింది. కానీ ట్రంప్ సుంకాలు పెంచుతామని హెచ్చరించడంతో కొలంబియా వెనక్కి తగ్గింది. అమెరికా పెట్టిన అన్ని నిబంధనలకు ఓకే చెప్పింది. దీంతో అగ్రరాజ్యం సైతం ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేసింది. ఈ విషయాన్ని నేరుగా యూఎస్ సర్కారే వెల్లడించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.

అమెరికా 47వ అధ్యక్షుడిగా డొనాల్డ్ ట్రంప్ బాధ్యతలు స్వీకరించినప్పటి నుంచి అక్రమ వలదారులపై చర్యలు తీసుకుంటూనే ఉన్నారు. వారందరినీ తిరిగి వారి దేశాలకు పంపించేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తున్నారు. ముఖ్యంగా 500 ప్రత్యేక సైనిక విమానాల ద్వారా అక్రమ వలదారులపను వారి స్వేదేశాలకు చేరుస్తున్నారు. అయితే ఈ చర్యలను కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వ్యతిరేకించి.. యూఎస్ విమానాలపై నిషేధం విధించారు. దీంతో ట్రంప్ సుంకాలు పెంచుతామంటూ హెచ్చరికలు జారీ చేయగా కొలంబియా వెనక్కి తగ్గింది. దీంతో అమెరికా సైతం.. ఆ దేశంపై విధించిన సుంకాలు, ఆంక్షలను ఎత్తివేస్తున్నట్లు వివరించింది. ఆ పూర్తి వివరాలు మీకోసం.



అమెరికాలో ఉన్న అక్రమ వలసదారులను 500 ప్రత్యేక సైనిక విమానాల్లో వారి స్వదేశాలకు పంపేందుకు ట్రంప్ సర్కారు చర్యలు చేపట్టింది. ఇప్పటికే పలువురిని పంపించి వేసింది. ఈ చర్యలపై ప్రపంచ వ్యాప్తంగా నిరసన వ్యక్తం అవుతోంది. ముఖ్యంగా తమ దేశానికి చెందిన వారిపై కఠిన చర్యలు తీసుకుంటూ ప్రత్యేక విమానాల ద్వారా పంపకుండా.. పౌర విమానాల ద్వారా మాత్రమే వారిని తమ దేశానికి పంపించాలంటూ కొలంబియా తెలిపింది. అప్పటి వరకు అమెరికా విమానాలపై నిషేధం విధిస్తున్నట్లు వెల్లడించింది.

గౌరవంగా పంపించేలా నిబంధనలు రూపొందిస్తేనే విమానాలను అనుమతిస్తామంటూ ఆ దేశ అధ్యక్షుడు గుస్తావో పెట్రో తెలిపారు. ఇప్పటికే కొన్ని సైనిక విమానాలను వెనక్కి పంపినట్లు వెల్లడించారు. ఈ విషయం తెలుసుకున్న అమెరికా అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. కొలంబియా సర్కారు విమానాలను వెనక్కి పంపడంపై జీర్ణించుకోలేకపోయారు. దీంతో కొలంబియా ఉత్పత్తులపై సుంకాలు 50 శాతానికి పెంచుతున్నట్లు ప్రకటించారు. అంతేకాకుండా కొలంబియన్ సర్కారు అధికారుల వీసాలను కూడా వెంటనే రద్దు చేస్తామంటూ వెల్లడించారు. ఇవి కేవలం ప్రారంభ చర్యలు మాత్రమేనంటూ హెచ్చరికలు జారీ చేశారు. దీంతో కొలంబియా అధ్యక్షుడు గుస్తావో పెట్రో వెనక్కి తగ్గారు. అగ్రరాజ్యం అమెరికా పెట్టిన ఆంక్షలు, నిబంధనలకు ఓకే చెప్పారు. అమెరికా సైనిక విమానాలను తమ దేశంలోకి రానిస్తామని.. పౌరులను తమ దేశానికి ఆహ్వానిస్తామని ప్రకటించారు. దీనిపై తాజాగా యూఎస్ స్పందించింది. కొలంబియా వెనక్కి తగ్గడంతో.. ఆ దేశంపై విధించిన సుంకాలు, పలు ఆంక్షలను నిలివి వేస్తున్నట్లు ప్రకటించింది. కేవలం కొలంబియా మాత్రమే కాదు ఏ దేశం తమ పౌరులను వెనక్కి తీసుకోకపోయినా.. ఇలాంటి చర్యలే తీసుకుంటామంటూ వెల్లడించింది. ఈ విషయం అర్థం చేసుకుని అన్ని దేశాలు తమకు సహకరించాలని.. అక్రమ వలసదారులను స్వదేశాలకు రప్పించుకోవాలని వివరించింది.

# వయసు పైబడిన వరుణ్ని చూసి.. స్పృహ తప్పిన వధువు..

వయసు పైబడిన వ్యక్తిని ఓ యువతికి ఇచ్చి పెళ్లి చేయబోగా.. తన పక్కన కూర్చున్న వ్యక్తిని చూడగానే ఆ యువతి కేక వేసి పడిపోయిన వీడియో సోషల్ మీడియాలో వైరల్ అవుతోంది. అయితే ఈ వీడియో నిజంగా జరిగింది కాదు. హ్యూమర్ కోసం తీసిన స్క్రిప్టెడ్ వీడియో.

వివాహం అనేది చాలా పెద్ద ప్రక్రియ. ఫొటోలు చూడటంతో మొదలుపెట్టి.. పెళ్లి చూపులు, ఎంగేజ్‌మెంట్, పెళ్లి, రిసెప్షన్.. ఇలా రోజుల తరబడి ఈ ప్రక్రియ సాగుతుంది. అయితే పాత రోజుల్లో ఈ సుదీర్ఘ ప్రక్రియ ఉండేది కాదు. పెద్దవాళ్లు వెళ్లి పిల్లను లేదా పిల్లాణ్ని చూసుకొని వచ్చి నేరుగా పెళ్లి చేసేవారు. పెళ్లయ్యేంత వరకు తన భర్త ఎలా ఉంటాడో భార్యకు తెలిసేది కాదు. ఇప్పటికీ ముస్లిం సమాజంలో అక్కడక్కడ ఇలాంటి కట్టుబాట్లు కనిపిస్తుంటాయి. ఇలాంటి కట్టుబాట్ల ఆధారంగా తీసిన ఓ వీడియో ఇప్పుడు వైరల్‌గా మారింది.

“బంగ్లాదేశ్‌లో పెద్దలు కుదిర్చిన పెళ్లిలో.. తాను వివాహం చేసుకున్న వ్యక్తిని చూడగానే యువతి స్పృహతప్పి పడిపోయింది.” అనే క్యాప్షన్‌తో ఉన్న ఓ వీడియోను ఇన్‌స్టాగ్రామ్ పేజీలో 2025 జనవరి 25న పోస్టు చేశారు. చాలా మంది అమ్మాయిల విషయంలో ఇది నిజం అని వీడియోపై రాసుకొచ్చారు.

ఈ వీడియో నిజమేనా అని తేల్చడం కోసం సజగ్ టీమ్ వీడియో స్క్రీన్ షాట్ సాయంతో గూగుల్ రివర్స్ ఇమేజ్ సెర్చ్ ద్వారా వెతికింది. జనవరి 18న హెదయత్ ఇస్లాం వ్లాగర్ అనే యూట్యూబ్ ఛానెల్‌లో పోస్టు చేసిన వీడియో కనిపించింది. దానికి వైరల్ వీడియో, ఫన్నీ వీడియో అనే హ్యాష్ ట్యాగ్‌లు జతపరిచారు. వీడియో చివర్లో.. బాగా ఫేమస్ అయిన ఆఫ్రికా బుడ్డోడు నవ్వుతున్న పార్ట్ కనిపించింది. అయితే ఇన్‌స్టాలో కనిపించిన వీడియోలో ఈ పార్ట్ లేదు.

ఎక్స్‌లో సెర్చ్ చేయగా.. ఇంతియాజ్ మహమూద్ అనే యూజర్ పోస్టు చేసిన వీడియో కనిపించింది. ఇన్‌స్టాగ్రామ్‌లో వాడిన క్యాప్షన్‌నే ఈ వీడియోకు సైతం వాడారు. జనవరి 25న పోస్టు చేసిన ఈ వీడియో 3.7 మిలియన్ల యూజర్లను రీచ్ కాగా.. 18 వేలకుపైగా లైకులొచ్చాయి. దీంతో మరికొందరు యూజర్లు పోస్టు చేసిన వీడియోలను సైతం సజగ్ టీమ్ గుర్తించింది.

అయితే ఈ వీడియోల కింద తప్పుడు సమాచారం అని రీడర్స్ జత చేసిన కంటెక్స్ట్ కనిపించింది. ఓ ఫేస్‌బుక్ లింక్‌ను సైతం జతపరిచారు. అది క్లిక్ చేయగా.. ఫేస్ బుక్ పేజీలో ‘భార్య పరిస్థితి ఏంటో అల్లుణ్ని అడగండి’ అని బెంగాలీ భాషలో రాసిన క్యాప్షన్‌తో పోస్టు చేసిన వీడియో కనిపించింది. 2024 జులై 26న పోస్టు చేసిన ఈ వీడియో డ్యురేషన్ 3 నిమిషాల 4 సెకన్లు ఉంది. ఫేస్ బుక్ పేజీకి సంబంధించిన సమాచారం చూడగా.. ఇంట్రోలో ‘హలో ఫ్రెండ్స్, నేను డెల్వార్.. సౌదీ అరేబియాలో నివసిస్తున్నాను. మేం ఎవరినీ కించపర్చేందుకు వీడియోలు చేయము. కేవలం మన జ్ఞాపకాలను సజీవంగా ఉంచడానికే చేస్తాం.

మేం ఎలాంటి పెళ్లి కార్యక్రమం చేయము. మీకున్న ఫిర్యాదులను మాకు తెలియజేయండి’ అంటూ ఈ-మెయిల్ ఐడీ, వాట్సాప్ నంబర్ ఇచ్చారు.

ఇంట్రోలో పేర్కొనట్టుగానే ఈ ఫేస్‌బుక్ పేజీలో పెళ్లికి సంబంధించి రకరకాల స్క్రిప్టెడ్ వీడియోలను పోస్టు చేశారు. దీన్ని బట్టి వైరల్ అవుతోన్న వీడియో స్క్రిప్టెడ్ అని సజగ్ టీమ్ నిర్ధారణకు వచ్చింది.

ఉత్తేజిత దినపత్రిక





## రణబీర్, జాన్వీ బెస్ట్ ఛాయిస్..


సినీ తారలు వ్యాపార ప్రకటనల్లోనూ నటిస్తూ రెండు చేతులా సంపాదిస్తుంటారు. అయితే కొందరు హీరో హీరోయిన్లు మాత్రం బ్రాండ్ ఎండార్స్మెంట్స్ చేయడానికి కొన్ని షరతులు పెట్టుకుంటారు. డబ్బుల కోసం ఏది పడితే అది ప్రమోట్ చేయడానికి ఇష్టపడరు. మద్యం, పొగాకు ఉత్పత్తులకు ప్రచారం చేయరు. అలానే మరికొందరు సెలబ్రిటీలు కండోమ్స్ ప్రకటనల్లో నటించడానికి వెనకడుగు వేస్తుంటారు. కాకపోతే సేఫ్టీ గురించి జనాలకు తెలియజేయడంలో తప్పు లేదని భావించే స్టార్స్ కూడా ఉన్నారు. అయితే రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ కండోమ్ యాడ్‌కు బెస్ట్ ఛాయిస్ అని ఓ ప్రముఖ వ్యాపారవేత్త అంటున్నారు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో అనేకమంది హీరో హీరోయిన్లు ఓవైపు సినిమాలు చేస్తూనే, మరోవైపు బ్రాండ్ ఎండార్స్మెంట్స్ ద్వారా సంపాదిస్తుంటారు. తమ క్రేజ్, స్టార్ డమ్ ను క్యాష్ చేసుకుంటూ వివిధ బ్రాండ్స్ కు అంబాసిడర్లుగా వ్యవహరిస్తుంటారు. ఇందుకుగాను భారీగానే రెమ్యునరేషన్ తీసుకుంటారు. ఈ క్రమంలో కొందరు సెలబ్రిటీలు కండోమ్ కంపెనీలకు కూడా ప్రచారకర్తలుగా ఉన్నారు. కార్తీక్ ఆర్యన్ దగ్గర నుంచి సన్నీ లియోన్ వరకూ పలువురు సినీ తారలు కండోమ్ బ్రాండ్లను ప్రమోట్ చేస్తున్నారు. అయితే కండోమ్‌లను ప్రమోట్ చేయడానికి బాలీవుడ్ స్టార్స్ రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ బెస్ట్ ఛాయిస్ అంటూ ఓ ప్రముఖ వ్యాపారవేత్త చేసిన కామెంట్స్ ఇప్పుడు సోషల్ మీడియాలో చర్చనీయాంశంగా మారాయి.



మ్యాన్‌కైండ్ ఫార్మా మేనేజింగ్ డైరెక్టర్ రాజీవ్ జునేజా రీసెంట్ గా ఓ పాడ్ కాస్ట్ లో.. ఒక బ్రాండ్ కు సరైన ప్రచారకర్తను ఎంపిక చేయడం ఎంత అవసరం అనే దానిపై మాట్లాడారు. ఈ సందర్భంగా మ్యాన్‌ఫోర్స్ కండోమ్స్ కు ప్రచారం చేయడానికి మేల్ యాక్టర్స్ లో రణబీర్ కపూర్, ఫీమేల్ యాక్టర్స్ లో జాన్వీ కపూర్ బెస్ట్ ఛాయిస్ అని ఆయన అభిప్రాయపడ్డారు. తమ కంపెనీ ఉత్పత్తులు ఆరోగ్యకరమైన శృంగారం గురించి అవగాహన కల్పించాలని కోరుకుంటున్నాయని.. రణబీర్, జాన్వీ, కార్తీక్ ఆర్యన్ లాంటి పాపులర్ సెలబ్రిటీలైతే పాజిటివ్ గా జనాలతో కనెక్ట్ అవడానికి అవకాశం కలుగుతుందని రాజీవ్ తెలిపారు.

మ్యాన్‌ఫోర్స్ కోసం ఇప్పటికే రణబీర్ కపూర్, జాన్వీ కపూర్ లను కూడా సంప్రదించామని, కానీ కండోమ్స్ ను ప్రమోట్ చేయడానికి వారిద్దరూ అంగీకరించలేదనే విషయాన్ని జునేజా వెల్లడించారు. గతంలో మ్యాన్‌ఫోర్స్ కండోమ్స్ కు శృంగార తార సన్నీ లియోన్ బ్రాండ్ అంబాసిడర్ గా వ్యవహరించారు. 'బిగ్ బాస్'తో సన్నీకి ఫుల్ పాపులారిటీ రావడంతో తమ ప్రోడక్ట్స్ ని ప్రమోట్ చేయడానికి అగ్రిమెంట్ చేసుకున్నారు. అయితే 2023 నుంచి ఆమె స్థానంలోకి కార్తీక్ ఆర్యన్ ను తీసుకొచ్చారు. కండోమ్ లకు ప్రచారకర్తగా వ్యవహరించడంపై కార్తీక్ ఆర్యన్ ఓ ఇంటర్వ్యూలో మాట్లాడుతూ.. సేఫ్టీ, పాన్ మసాలాలలో ఏది ఎన్నుకోవాలనే ప్రశ్న వచ్చినప్పుడు సేఫ్టీ ముఖ్యం కాబట్టి నేను దాన్నే ఎంపిక చేసుకున్నానని తెలిపారు.

## ఆ హీరోల సరసన చేరుతాడా?



టాలీవుడ్ హీరోలంతా ఇప్పుడు పాన్ ఇండియా ఇమేజ్ కోసం ట్రై చేస్తున్నారు. స్టార్ హీరోల దగ్గర నుంచి యువ కథానాయకుల వరకూ అందరూ బాలీవుడ్ లో సత్తా చాటాలని భావిస్తున్నారు. ఇప్పటికే ప్రభాస్, అల్లు అర్జున్, జూనియర్ ఎన్టీఆర్, రామ్ చరణ్ లాంటి తెలుగు స్టార్స్ హిందీలో తమకంటూ సొంతంగా మార్కెట్ క్రియేట్ చేసుకున్నారు. విజయ్ దేవరకొండ, నాని, రామ్ పోతినేని, నిఖిల్ సిద్దార్థ్, వరుణ్ తేజ్, సాయి ధరమ్ తేజ్ లాంటి టైర్-2 హీరోలు కూడా ఇప్పుడు తమ సినిమాలను ఇతర భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలో ఇప్పుడు అక్కినేని నాగచైతన్య కూడా 'తండేల్' మూవీతో పాన్ ఇండియా మీద దృష్టి సారిస్తున్నారు.

నాగచైతన్య హీరోగా చందూ మొండేటి దర్శకత్వంలో తెరకెక్కిన లేటెస్ట్ మూవీ 'తండేల్'. గీతా ఆర్ట్స్ బ్యానర్ లో అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకొని ఫిబ్రవరి 7వ తేదీన ప్రేక్షకుల ముందుకు రావడానికి సిద్ధమైంది. ఈ చిత్రాన్ని తెలుగుతో పాటుగా తమిళ, హిందీ భాషల్లోనూ విడుదల చేస్తున్నారు. దీనికి తగ్గట్టుగానే చెన్నై, ముంబై నగరాల్లోనూ ప్రమోషనల్ ఈవెంట్స్ నిర్వహిస్తున్నారు. నార్త్ ప్రమోషన్స్ లో భాగంగా శుక్రవారం చిత్ర బృందం ముంబయిలో హిందీ ట్రైలర్ రిలీజ్ ఈవెంట్ ను నిర్వహించింది. బాలీవుడ్ స్టార్ హీరో ఆమిర్ ఖాన్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. దీంతో ఇప్పుడు బాలీవుడ్ సర్కిల్స్ లోనూ చైతూ సినిమా గురించి చర్చలు జరుగుతున్నాయి.

నిజానికి రెండున్నరేళ్ల క్రితమే హిందీ చిత్ర పరిశ్రమలో అడుగుపెట్టారు నాగ చైతన్య. అమీర్ ఖాన్ హీరోగా నటించిన 'లాల్ సింగ్ చద్దా' సినిమాలో కీలక పాత్రలో నటించారు. ఆమీర్ స్నేహితుడిగా ఆయన పోషించిన బాలరాజు పాత్రకు మంచి రెస్పాన్స్ వచ్చింది. కానీ మూవీ ఫ్లాప్ అవ్వడంతో చైతూ గురించి బాలీవుడ్ లో పెద్దగా డిస్కషన్ జరగలేదు. అయితే అమెజాన్ ప్రైమ్ వేదికగా వచ్చిన 'దూత' వెబ్ సిరీస్ అతనికి మంచి పేరు తెచ్చిపెట్టింది. ఈ నేపథ్యంలో ఇప్పుడు 'తండేల్' చిత్రంతో తన అదృష్టాన్ని పరీక్షించుకోడానికి రెడీ అయ్యారు. హిందీ డెబ్యూ నిరాశ పరిచినా, ఈసారి తప్పకుండా సక్సెస్ దక్కుతుందని నమ్మకంగా ఉన్నారు.

'తండేల్' మూవీలో నాగచైతన్యకు జోడీగా సాయి పల్లవి నటిస్తోంది. 'లవ్ స్టోరీ' తర్వాత వీరిద్దరి కాంబినేషన్ లో రూపొందిన చిత్రమిది. ఇటీవల 'అమరన్'తో హిట్టు కొట్టిన సాయి పల్లవి.. ప్రస్తుతం హిందీలో రామాయణం సినిమా చేస్తోంది. 'ఏక్ దిన్' అనే మరో చిత్రంలో హీరోయిన్ గా నటిస్తోంది. ఇప్పుడు చైతూ సినిమాకి ఆమె క్రేజ్ ప్లస్ అవుతుంది. మరోవైపు డైరెక్టర్ చందూ మొండేటికి బాలీవుడ్ లో గుర్తింపు ఉంది. ఆయన చివరి సినిమా 'కార్తికేయ 2' హిందీ ఆడియన్స్ ని విపరీతంగా ఆకట్టుకుంది. కొందరు బిగ్ స్టార్స్ కూడా అతనితో వర్క్ చేయడానికి ఇంట్రెస్ట్ చూపిస్తున్నారు. సో ఆ అంశాలన్నీ ఇప్పుడు తండేల్ సినిమాకి కలిసొచ్చే అవకాశం ఉంది. ఇప్పటికైతే ప్రమోషనల్ కంటెంట్ మంచి బజ్ క్రియేట్ చేసింది. మరి ఈ చిత్రం చైతన్యకు ఎలాంటి పాన్ ఇండియా విజయాన్ని అందిస్తుందో చూడాలి.

## పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ వింత కోరిక..





పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ తాజాగా హరీష్ శంకర్‌కు ఓ రిక్వెస్ట్‌ను పంపారు. ఎప్పుడూ ఈ పొలిటికల్ క్యాస్టూమ్‌లో చూసి బోర్ కొడుతోందని, కాస్త కలర్ ఫుడ్ క్యాస్టూమ్‌లో చూపించి అంటూ హరీష్ శంకర్‌కు ట్యాగ్ చేశారు. గబ్బర్ సింగ్ స్టైల్లో చాలా కొత్తగా కలర్ ఫుల్‌గా చూపించు అని అడిగేశారు. ఇక దీనికి హరీష్ శంకర్ సైతం స్పందించాడు. హహహ అంటూ నవ్వుతూ సరే అని అనేశాడు.

పవన్ కళ్యాణ్ ప్రస్తుతం రాజకీయాలతోనే బిజీగా ఉన్నారు. డిప్యూటీ సీఎంగా పవన్ కళ్యాణ్ తన పనుల్లో తల మునకలై ఉంటున్నారు. ఇలాంటి బిజీ టైంలోనూ పవన్ కళ్యాణ్ కాస్త వీలు చూసుకుని డేట్లు ఇస్తున్నాడు. అసలు తాను ఇచ్చిన డేట్లను మేకర్లు సరిగ్గా వాడుకోలేకపోవడం వల్లే ఈ పరిస్థితి వచ్చిందని పవన్ కళ్యాణ్ చెప్పిన సంగతి తెలిసిందే. మరీ ముఖ్యంగా ఉస్తాద్ భగత్ సింగ్ సినిమా విషయంలో అయితే పలు మార్లు మార్పులు చేర్పులు జరిగాయన్న విషయాన్ని పవన్ కళ్యాణ్ కూడా చెప్పేశాడు.

హరీష్ శంకర్ సొంతంగా ఓ కథను రాసుకున్నాడు. ఆ కథతోనే పవన్ కళ్యాణ్ మూవీని మైత్రీ సంస్థ నిర్మించాల్సి ఉంది. ఆ తరువాత కథ సరిగ్గా రెడీ అవ్వకపోవడంతో వెంటనే ఉన్న డేట్లను వేస్ట్ చేయొద్దని తేరి రీమేక్‌ను స్టార్ట్ చేశారు. అయితే ఇవన్నీ స్టార్ట్ అయ్యే లోపు ఎన్నికలు, ప్రచారం, గెలవడం, డిప్యూటీ సీఎంగా ఎదగడం అన్నీ జరిగిపోయాయి. దీంతో సినిమాలన్నీ పక్కకు వెళ్లిపోయాయి. ఇప్పుడు పవన్ కళ్యాణ్ డేట్లు దొరకడం గగనంగా మారిపోయింది.

ఈ క్రమంలో రీసెంట్‌గానే హరి హర వీరమల్లు సినిమాకు డేట్లు ఇచ్చాడు. మార్చిలో ఈ చిత్రం రిలీజ్‌కు రెడీగా ఉంది. అందుకే ముందుగా ఈ మూవీకి డేట్లు ఇచ్చాడు. ఆ తరువాత ఓజీ చిత్రానికి డేట్లు సమకూర్చేలా ఉన్నాడు. ఉస్తాద్ భగత్ సింగ్ మూవీ మీద అందరికీ చాలా అనుమానాలున్నాయి. అసలు ఈ మూవీ ఉంటుందా? ఉంటే తేరీ రీమేక్ కథనే తీస్తారా? కథను మార్చుకుంటారా? అసలే రీమేక్‌లు బెడిసి కొడుతున్న ఈ తరుణంలో మళ్లీ అలాంటి రీమేక్‌ను ఆదరిస్తారా? అన్నది చూడాలి. ఇక తాజాగా పవన్ కళ్యాణ్ ఫ్యాన్స్ హరీష్ శంకర్‌కు వింత రిక్వెస్ట్ పంపారు. పవన్ కళ్యాణ్‌ను ఎప్పుడూ ఆ జుబ్బాలో ఒకే క్యాస్టూమ్‌లో చూసి బోర్ కొడుతోంది.. నువ్వు అయినా చాలా స్టైలిష్‌గా, కొత్తగా చూపించు అన్నా అంటూ హరీష్ శంకర్‌కు ఓ ఫ్యాన్ రిక్వెస్ట్ పెట్టాడు. దానికి హరీష్ శంకర్ రిప్లై ఇస్తూ నవ్వేస్తాడు. సరే గుర్తు పెట్టుకుంటా అంటూ హహహ అనే నవ్వేశాడు.

## ఇలా బర్త్‌డే విషెస్ చెప్తారా

కమెడియన్లు ఎంతోమంది వస్తుంటారు.. పోతుంటారు. కానీ చాలా కొద్ది మంది మాత్రమే ప్రేక్షకుల హృదయాల్లో చిరస్థాయిగా చిరంజీవిగా నిలిచిపోతారు. అలాంటి గొప్ప కమెడియన్లలో బ్రహ్మానందం ఒకరు. గత 40 ఏళ్లుగా ఆయన తన హాస్యంతో ఎంతోమందిని నవ్వించారు.. తన నటనతో కొన్నిసార్లు ఏడిపించారు.. ఇప్పటికీ దిగ్విజయంగా సినిమాలు చేస్తూ కొనసాగుతున్నారు. అలాంటి బ్రహ్మానందం ఈరోజు పుట్టినరోజు జరుపుకుంటున్నారు. 69వ పడిలోకి అడుగుపెట్టిన బ్రహ్మీకి బర్త్‌డే విషెస్ వెల్లువగా వస్తున్నాయి. సెలబ్రెటీల విషయం పక్కన పెడితే సోషల్ మీడియాలో బ్రహ్మానందానికి వస్తున్న విషెస్ మామూలుగా లేవు. ముఖ్యంగా ప్రతి రోజూ బ్రహ్మానందం ఫొటో లేకుండా మీమ్స్ క్రియేట్ చేయడం దాదాపు అసాధ్యమే. ఎందుకంటే ఆయన ఎక్స్‌ప్రెషన్స్, సినిమాల్లో చేసిన కామెడీ నుంచే మీమ్స్ క్రియేట్ చేసి ట్రోలర్స్ వీడియోలు చేస్తుంటారు. అందుకే తమ 'గాడ్ ఆఫ్ మీమ్స్' అంటూ బ్రహ్మీకి స్పెషల్ విషెస్ తెలియజేస్తున్నారు.

తాజాగా ఓ మీమర్ క్రియేట్ చేసిన వీడియో సోషల్ మీడియాలో తెగ వైరల్ అవుతోంది. ఆర్ఆర్ఆర్ సినిమాలో రామ్ చరణ్ ఎంట్రీ సీన్‌ని తీసుకొని దాంట్లో బ్రహ్మానందాన్ని యాడ్ చేసి ఈ వీడియో ఎడిట్ చేశారు. బాద్‌షా సినిమాలో బ్రహ్మానందం కనిపించిన పోలీస్ పాత్రలో సీన్స్ ఇందులో యాడ్ చేసి నవ్వులు పూయించారు. ఈ వీడియో చూసి నెటిజన్లు బ్రహ్మీకి బర్త్‌డే విషెస్ చెబుతున్నారు.



అలానే బ్రహ్మానందం గురించి చిరంజీవి గతంలో మాట్లాడిన మాటలతో కూడా వీడియోలు వైరల్ అవుతున్నాయి. జన్మ జన్మలకి దోమగా పుడితే 10 దోమలని, కుక్కగా పుడితే పది కుక్కలని, ఇంకొక జంతువుగా పుడితే 10 జంతువులని నవ్వించే శక్తి భగవంతుడు నాకు ప్రసాదించాలని ఎప్పుడూ కోరుకుంటా అంటూ బ్రహ్మానందం గతంలో మాట్లాడిన వీడియోలు కూడా మీమ్స్ పేజీల్లో దర్శనమిస్తున్నాయి.

ఇన్నేళ్ల తన కెరీర్‌లో బ్రహ్మానందం ఎన్నో అద్భుతమైన పాత్రలతో ప్రేక్షకుల్ని మెప్పించారు. అయితే ఇటీవలి కాలంలో రెగ్యులర్ కమెడియన్ పాత్రలను బ్రహ్మీ తిరస్కరిస్తున్నారు. నటనకి స్కోప్ ఉన్న సీరియల్ పాత్రల వైపు మళ్లారు. అందులో భాగంగా చేసిన రంగమార్తాండ చిత్రంలో బ్రహ్మానందం నటన చూసి ఎంతోమంది ఆశ్చర్యపోయారు. ఎప్పుడూ నవ్వించే బ్రహ్మీ ఈ సినిమాలో తన నటనతో అందరినీ ఏడిపించేశారు. తాజాగా 'బ్రహ్మా ఆనందం' అనే చిత్రం ద్వారా ఆడియన్స్‌ని పలకరించబోతున్నారు. ఇందులో తన కుమారుడు రాజా గౌతమ్‌కి తాతయ్యగా నటించారు బ్రహ్మీ.

## మూడో పెళ్లికి సిద్ధమైన హీరో..?



బాలీవుడ్ స్టార్ నటుడు ఆమీర్ ఖాన్ గురించి ప్రత్యేక పరిచయం అక్కర్లేదు. ఇండియన్ ఫిలిం ఇండస్ట్రీలో ఉన్న లీడింగ్ యాక్టర్లలో టాప్‌లో ఉంటారు. ఆయన్ని ముద్దుగా మిస్టర్ పర్ఫెక్షనిస్ట్ అని కూడా పిలుస్తుంటారు. లగాన్, గజినీ, పీకే, దంగల్‌తోపాటు ఎన్నో బ్లాక్‌బస్టర్ హిట్స్ అందించి సక్సెస్ రేంజ్‌లో ఉన్న ఈ స్టార్ పర్సనల్ లైఫ్‌లో మాత్రం అంత హ్యాపీగా లేడనే చెప్పాలి. ఇప్పటికే ఇద్దరు భార్యలకు విడాకులు ఇచ్చేసిన విషయం తెలిసిందే. ప్రస్తుతం ఆమీర్ వయసు 59 ఏళ్లు. ఈ క్రమంలోనే ఆమీర్ ముచ్చటగా మూడో పెళ్లికి సిద్ధమైనట్లు తెలిసింది. బెంగళూరుకు చెందిన ఓ మహిళతో ఆమీర్ ఖాన్ గత కొంతకాలంగా డేటింగ్‌లో ఉన్నట్లు సోషల్ మీడియాలో తెగ ప్రచారం జరుగుతోంది. ఆమెను ఇటీవలే తన కుటుంబ సభ్యులకు కూడా పరిచయం చేసినట్లు టాక్. వీరి పెళ్లికి కుటుంబ సభ్యులు గ్రీన్ సిగ్నల్ ఇచ్చినట్లు ప్రచారం జరుగుతోంది. అన్నీ కుదిరితే అతి త్వరలోనే ఆమీర్ మూడోసారి పెళ్లి పీటలు ఎక్కనున్నట్లు నటుడి దగ్గరి వ్యక్తి ఒకరు చెప్పినట్లు జాతీయ మీడియాలో కూడా వరుస కథనాలు వస్తున్నాయి. 'ఆమీర్ బెంగళూరుకు చెందిన ఓ మహిళతో డేటింగ్‌లో ఉన్నారు. వారి గోప్యతను గౌరవించి వ్యక్తిగత వివరాలు వెల్లడించలేను. ఆమెను ఆమీర్ తన కుటుంబ సభ్యులందరికీ పరిచయం చేశాడు. ఆ మీటింగ్ చాలా బాగా జరిగింది' అంటూ సరదు వ్యక్తి చెప్పినట్లు మీడియా పేర్కొంది.

## అది గిట్టనివాళ్ల పనే..

అల్లు అర్జున్ సంధ్య థియేటర్ ఘటనపై లేటుగా రియాక్ట్ అయిన అనసూయ లేటెస్ట్ కామెంట్స్‌తో హాట్ టాపిక్ అవుతున్నారు. అల్లు అర్జున్ నటించిన పుష్ప పార్ట్ 1, పార్ట్ 2 చిత్రాల్లో నటించిన అనసూయ.. ఆ సినిమాలో తన రోల్‌కి పెద్దగా ప్రాధాన్యత లేకపోవడంపై కూడా స్పందించారు. తాజా ఇంటర్వ్యూలో అనసూయ మాట్లాడుతూ.. 'పుష్ప పార్ట్ 1 రిలీజ్ అయినప్పుడు కూడా ఇదే మాట్లాడారు. నా రోల్ తక్కువ ఉంది.. ఇంకా ఎక్కువ ఉంటే బాగుండని. కానీ ఇప్పుడు పార్ట్ 2 వచ్చినప్పుడే దీనికంటే నీ రోల్ అందులోనే బాగుందని అంటున్నారు. దీని గురించి నేను ట్వీట్ కూడా చేశాను. పుష్ప అనేది కంటిన్యూ స్టోరీ. మూడు పార్ట్‌లు ఉంటుంది. నా రోల్ తక్కువగా ఉందని అంటున్నారంటే.. దాన్ని నేను కాంప్లిమెంట్‌లాగే తీసుకుంటాను.

ఎందుకంటే.. నన్ను ఎక్కువగా చూడాలని అనుకున్నారు కాబట్టి.. ఎంత చూసినా చూసినట్లు అనిపించడం లేదేమో అనుకుని హ్యాపీగానే ఫీల్ అయ్యా. కానీ ఒక సినిమా అనేది డైరెక్టర్ డ్రీమ్. పాపం పుష్ప సార్.. నన్ను ఆడిషన్స్‌కి పిలిచినప్పుడు నువ్వు ఎక్కువ ఎక్స్‌పెక్ట్ చేయకు.. రంగమ్మత్తలా ఉండదని ముందే చెప్పారు. మంగళం శీను అనే సునీల్ గారి వైఫ్ పాత్రకి ఒక క్యారెక్టర్ కావాలి. దానికి ఎవర్ని పడితే వాళ్లని పెట్టలేం కాబట్టి.. వెయిట్ ఉన్న నీలాంటి పర్సన్ కావాలి అని అన్నారు.



నాకు సుక్కూ సార్ అంటే గురు. ఆయన పట్ల నాకు ఎప్పుడూ కృతజ్ఞత ఉంటుంది. ఆయన పిలిచారంటే వెళ్లిపోతానంతే గుడ్డిగా. నా డ్రీమ్ ఏంటంటే.. అనసూయ ఏ పాత్ర అయినా బాగా చేయగలదు అని ప్రతి డైరెక్టర్ అనుకోవాలి. స్క్రీన్ స్పేస్ తగ్గిందంటే అది నా చేతుల్లో లేదు. అందరికీ ఇదొక గుణపాఠం. బన్నీ గారు దీని నుంచి చాలా నేర్చుకున్నారు. నెక్స్ట్ టైం ఎలా ఉండాలో తెలిసింది. ఆయన కావాలని అయితే చేయలేదు. అలాగని వాళ్లు కూడా కావాలని పడిపోయింది లేదు. రద్దీగా ఉండే ప్రదేశాలలోకి పిల్లలతో వెళ్లకూడదని చాలామందికి తెలిసింది. మన జాగ్రత్తలో మనం ఉండాలి. ఇది అందరికీ పెద్ద గుణపాఠం.

Printed, Edited by , Published and Owned by .M Chandrasekhar Address Plot No 12. Journalist. Colony .Near. B.T.R.Nagar. vaartha Office Back Side .KG Road. Kurnool. Andhra Pradesh .Pincode 518 001
Printed at Uttejitha printer's, KURNOOL. AP. Cell No. 9440140418, RNI APTEL/2008/24570 ,